

అమ్మ
రూ॥ 350/-
పేజీలు: 400
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★



యువతపాలిట శాపంగా నిరుద్యోగభూతం

నేడు ఆస్ట్రేలియా ఎన్నికలు

ఇరాన్ చమురు కొనవద్దు

లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 153 | శనివారం | 03-05-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## ముమ్మాటికీ పాక్ పనే

లష్కరే తోయిబాకు ఐఎస్ఐ సహకారం

ఎన్ఐఏ నివేదిక వెల్లడి

**న్యూఢిల్లీ:** పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా సాగిన ఉగ్రదాడి ఘటన వెనుక పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతోపాటు ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ఉన్నాయని తమ ప్రాథమిక దర్యాప్తులో స్పష్టమైందని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) వెల్లడించింది. ఐఎస్ఐ ఆదేశాల మేరకే ఈ దాడిని లష్కరే తోయిబా అమలు చేసిందని తెలిపింది. ఈ దాడికి సంబంధించిన తరువాయి 2లో



### చేనేత ఇక్కత్ పరిశ్రమను అభివృద్ధి చేస్తాం




### డిగ్రీ ప్రవేశాలకు నేటి నుంచి దరఖాస్తులు


### ఎర్లీబర్డ్‌లో జిహెచ్ఎంసికి రూ.900 కోట్ల ఆస్తిపన్ను వసూలు 03





## మానవ సంహారాన్ని

# తక్షణం నిలిపివేయాలి

- మావోయిస్టులతో బేషరతుగా చర్చలు జరపాలి
- శాంతిచర్చల ప్రతిపాదన తరువాత ఒక్కదాడీ జరగలేదు
- కర్రెగుట్టలను అష్టదిగ్బంధనం చేసి ఆదివాసీల హననానికి వ్యూహరచన చేయడం దుర్మార్గం
- వామపక్ష నాయకులు తీవ్ర ఆగ్రహం

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆపరేషన్ కగార్ పేరుతో రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మానవ సంహారాన్ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో బేషరతుగా చర్చలు జరపాలని వామపక్ష పార్టీ నాయకులు, మేధావులు డిమాండ్ చేశారు. మావోయిస్టులు శాంతి చర్చలు ప్రతిపాదించడం, ఆ తర్వాత వారు ఒక్క దాడికి పాల్పడిన ఘటన కూడా లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం తక్షణమే వారిని శాంతి చర్చలకు పిలవాల్సిందిపోయి అందుకు పూర్తి విరుద్ధంగా 25 వేల మంది కేంద్ర సాయుధ బలగాలతో కర్రెగుట్టలను అష్ట దిగ్బందనం చేసి ఆదివాసీల హననానికి వ్యూహ రచనలు చేయడం దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. "కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలి, ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి" అని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సదస్సు వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో జస్టిస్ బి.చంద్రకుమార్, సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, వామపక్షాల నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య (సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ), తరువాయి 2లో

### పలు తీర్మానాలు ఆమోదం

కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో వామపక్ష పార్టీలు తమ గళం వినిపించాలని కోరుతూ వామపక్షాల రాష్ట్ర సదస్సు తీర్మానాన్ని ఆమోదించింది. కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో తక్షణమే చర్చలు జరపాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి, కేంద్ర బొగ్గు గనుల శా ఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వినతిప్రతాలను అందజేయాలని సదస్సు నిర్ణయించింది. కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈనెల 5వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు సభలు, సమావేశాలు, సదస్సులు, మానవహారాలు తదితర కార్యక్రమాలను నిర్వహించాలని సదస్సు అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.




## తెలంగాణ నమూనాను కేంద్రం అనుసరించాలి

- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం
- కులగణనలోని ప్రతి దశకు స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని డిమాండ్
- ఉగ్రవాదాన్ని ఎగుమతి చేస్తున్న పాకిస్తాన్‌ను శిక్షించడానికి దృఢంగా వ్యవహరించాలని మరో తీర్మానం

**న్యూఢిల్లీ :** కులగణనలో తెలంగాణ అనుసరించిన నమూనా సమర్థవంతమైన, సమగ్రమైన చట్రాన్ని అందించిందని, దానిని భారత ప్రభుత్వం అనుసరించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) అభిప్రాయపడింది. తెలంగాణలో పౌర సమాజం, సామాజిక శాస్త్రవేత్తలు, సంఘ నాయకుల క్రియాశీల భాగస్వామ్యంతో సంప్రదింపులు, పారదర్శక ప్రక్రియ ద్వారా కుల గణన రూపకల్పన చేయబడిందని అది పేర్కొంది. తెలంగాణ నమూనా అధికార యంత్రాంగం కసరత్తుగా కాకుండా, ప్రజల అభిప్రాయాలు బహిరంగ పరిశీలనకు ఉందని, జాతీయ కుల గణన కోసం ఇదే విధమైన విధానాన్ని అవలంబించాలని సిడబ్ల్యుసి కేంద్రాన్ని బలంగా కోరింది. కుల గణనలోని ప్రతి దశకు ప్రభుత్వం 'స్పష్టమైన కాలపరిమితి'ని ప్రభుత్వం ప్రకటించాలని, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం 'ఏకపక్ష పరిమితి'ని తొలగించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) డిమాండ్ చేసింది. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన సిడబ్ల్యుసి సమావేశం ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శులు జైరామ్ రమేశ్, కెసి వేణుగోపాల్‌చ ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు హాజరయ్యారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి వీలు కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(5)ని వెంటనే అమలు చేయాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేసింది. జనగణన, కులగణన ఆలస్యం కాకూడదని, అన్ని రాజకీయ పార్టీలను పూర్తిగా తరువాయి 2లో


### బిజెపి ప్రచారాన్ని తిప్పికొట్టాలి

మిత్రపక్షాలతో కలిసి జాతీయ లేదా రాష్ట్ర స్థాయిలో బహిరంగ సభలు నిర్వహించాలి

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సూచన 05


### గ్రూప్-1పై విచారణ జూన్ 11కు వాయిదా

**హైదరాబాద్:** టిజిపిఎస్‌సి గ్రూప్–1 వ్యవహారంపై హైకోర్టులో విచారణ జూన్ 11కి వాయిదా పడింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు జూన్ 11 వరకు పొడిగిస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. గ్రూప్–1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై గత కొన్ని రోజులుగా విచారణ కొనసాగుతోంది. శుక్రవారం పిటిషనర్ల తరఫున న్యాయవాది రచనారెడ్డి, టీజీపీఎస్సీ తరఫున న్యాయవాది రాజశేఖర్ తమ వాదనలు వినిపించారు. రీకౌంటింగ్‌లో ఓ అభ్యర్థికి 60 మార్కులు తగ్గాయని రచనారెడ్డి కోర్టుకు తెలపడంతో ఆ అభ్యర్థి జవాబు పత్రాలు కోర్టుకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి విచారణలో సమర్పిస్తామని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ కోర్టుకు తెలిపారు. వెకేషన్‌లోగా స్టేపై నిర్ణయం తీసుకోవాలని డివిజన్ బెంచ్ చెప్పిందని టిజిపిఎస్‌సి కోర్టుకు తెలిపింది. కాగా.. విచారణను వేగంగా ముగించలేమని జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావు పేర్కొన్నారు. వేలాది మందికి సంబంధించిన విషయం గనక తొందరపడవద్దని, వెంటనే తీర్పు కావాలని ఒత్తిడి చేయొద్దని టీజీపీఎస్సీకి సూచించారు. అనంతరం విచారణను జూన్ 11కు వాయిదా వేశారు.

## రాష్ట్రంలో కులగణనను శాస్త్రీయంగా నిర్వహించాం

స్వతంత్ర భారతావనిలో కులగణన నిర్వహించిన మొదటి రాష్ట్రం మనదే

కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాం

టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

గవర్నర్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేసిన కాంగ్రెస్ బిసి నేతలు



ప్రజాపక్షం/హైదరాబాద్

వెనుకబడిన తరగతుల (బిసి) లకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభ, శాసనమండలి ఉభయ సభలు ఆమోదించిన బిల్లుకు ఆమోదం తెలిపి రాష్ట్రపతికి పంపిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ కాంగ్రెస్ బిసి నేతలు ధన్యవాదాలు తెలిపారు. రాజ్‌భవన్‌లో శుక్రవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపిలు వి.హనుమంతరావు, డాక్టర్ కె.కేశవరావు, మధుయాష్కీ గౌడ్, ఎం.అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, పలువురు ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు కార్పొరేషన్ చైర్మన్‌లు, కాంగ్రెస్ ముఖ్య నేతలు కలిసి దుశ్శాలువా, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తరువాయి 2లో

## సింగరేణి ఉద్యోగాల గని



- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం
- ఇతర రంగాల్లోకి సింగరేణి విస్తరణ
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి
- కారుణ్య ఉద్యోగ నియామకాల్లో వయో పరిమితి పెంపు లబ్ధిదారులకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత

ప్రజాపక్షం/హైదరాబాద్

దాదాపు 13 దశాబ్దాల చరిత్ర ఉన్న సింగరేణి కాలరీస్ ఇక ముందు కూడా అభివృద్ధి పథంలో ముందుకు పోతూ కేవలం బొగ్గు గనిగానే కాకుండా వేలాది మందికి ఉపాధి చూపే ఉద్యోగాల గనిగా రూపుదిద్దుకోవాలని, ఆ దిశగా కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. గత తరాల వారు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలమైన సింగరేణి సంస్థను మనకు అందించారని, మనం కూడా మన వారసులకు ఉజ్వల సింగరేణిని అందించకపోతే భావి తరాలకు తీరని నష్టం చేసినవారమవుతామని హెచ్చరించారు. సింగరేణి అభివృద్ధిలో కింది ఉద్యోగి నుంచి సిఎండి వరకు అందరికీ సమాన బాధ్యత ఉంటుందని, సంస్థ ప్రయోజనాల దృష్ట్యా కఠినమైన నిబంధనలు అమలు చేస్తూ ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. ఉద్యోగులకు కష్టంగా ఉంటుందని ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల రాబోయే రోజుల్లో ఇబ్బందుల పాలవుతామని, నిబంధనలతో, శ్రమతో కూడిన అడుగులు వేయాలన్నారు. హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావ్ పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం ఆయన సింగరేణి కారుణ్య నియామకాల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం తరువాయి 2లో

## ఎసిబి అదుపులో మొయినుద్దీన్

గొర్రెల పంపిణీ కుంభకోణంలో కీలక నిందితుడు

దుబాయ్‌కి పారిపోయి నేడు హైదరాబాద్‌లో ప్రత్యక్షం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దుబాయ్‌కి పారిపోయిన ఏ1 నిందితుడిగా మొయినుద్దీన్ శుక్రవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో దిగినట్లు సమాచారం. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎసిబి అధికారులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ గొర్రెల పంపిణీ పథకంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని తేలడంతో కాంగ్రెస్ తరువాయి 2లో

## ఐటి, ఎఐ రంగాలకు అమరావతి గమ్యం

- హరిత శక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్యం కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది
- మౌలిక వసతుల కల్పనకు కేంద్రం పూర్తిగా సహకరిస్తుంది
- ప్రధాని నరేంద్ర మోదీ హామీ




**అమరావతి :** అమరావతి అంటే ఒక నగరం కాదు.. ఒక శక్తి అని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఎపి రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతంగా ప్రధాని పేర్కొన్నారు. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉందన్నారు. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుందన్నారు. అలాగే హరితశక్తి, తరువాయి 2లో

## ఉగ్రవాదుల ఏరివేతలో భారత్‌కు పాక్ సహకరించాలి

ప్రాంతీయ యుద్ధం రానివ్వొద్దు : వాన్స్



**వాషింగ్టన్:** పాకిస్థాన్‌భారత్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ చర్యలతో ప్రాంతీయ యుద్ధం రాకుండా చూడాలని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సూచించారు. పహల్గాం ఘటనతో ఉగ్రవాదులను వేటాడేందుకు భారత్ చేపట్టిన చర్యలకు పాకిస్థాన్ మద్దతివ్వాలని, ప్రాదేశిక ఘర్షణ రానివ్వద్దని రెండు దేశాలకు హితవు పలికారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ పర్యటన, పహల్గాం ఉగ్రదాడిపై తరువాయి 2లో

## ధాన్యం పరిస్థితి... దయనీయం

- నత్తనడకన కొనుగోళ్లు
- మిల్లులకు తరలింపులో తీవ్ర జాప్యం
- అధికారుల తీరుపై మండిపడుతున్న అన్నదాతలు

ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి



వరి ధాన్యం పండించిన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. రైతు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించినా అది ప్రకటనలకే పరిమితమైంది. సంబంధిత అధికారుల అలసత్వంతో నత్తనడకన కొనుగోళ్లు సాగుతున్నాయి. దీనికి తోడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంతో పాటు అక్కడ దిగుమతి చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో అధికారుల తీరుపై రైతులు మండిపడుతున్నారు. తమ ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ప్రతి రోజూ ఏదో ఒక చోట రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న పరిస్థితి. రబీ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలుకు అధికారులు జిల్లా వ్యాప్తంగా 336 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం 4.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని జిల్లా అధికారులు మొదటగా తరువాయి 12లో

## పట్టణ ప్రాంతంలో 500 ఇళ్లు

- ప్రతి నియోజకవర్గంలో కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశం
- అనర్హులుగా తేలితే ఇంటి నిర్మాణ పనులు రద్దుచేస్తామని హెచ్చరిక



ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500ల ఇండ్లను కేటాయించి, లబ్ధిదారులను ఎంపిక చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## దురాక్రమణకు యత్నిస్తే ప్రతిఘటిస్తాం

**ఇస్లామాబాద్:** దురాక్రమణకు యత్నిస్తే ప్రతిఘటిస్తామని భారత్‌తో ఉద్రిక్తతల నడుమ పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ స్పష్టంచేశారు. పహల్గాంలో ఉగ్ర దాడి తర్వాత పరిణామాల క్రమంలో వీరిద్దరు మొదటిసారి భేటీ అయ్యారు. తాజా పరిణామాలు, భద్రతా పరిస్థితులపై చర్చించారు. ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వంపై రాజీ పడబోమని తేల్చిచెప్పారు. తమ దేశం జోలికి వస్తే దీటైన బదులివ్వాలని సంకల్పించారు.


## ఆర్.ఎస్.నగర్ అగ్ని బాధితుల సహాయనిధి

విజ్ఞప్తి

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని రావినారాయణ రెడ్డి కాలనీ, ఫేస్–3లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు 400 గుడిసెలు తగలబడటం జరిగింది. ఈ గుడిసెలలో బడుగు బలహీనవర్గాల ప్రజలు గుడిసెలు వేసుకొని బ్రతుకుతున్నారు. ఈ అగ్ని ప్రమాదం వలన వారి నిత్యావసర వస్తువులు, దాచుకున్న డబ్బులు, బట్టలు, పిల్లల విద్యా సర్టిఫికేట్స్ అన్ని కాలీ బూడదైనాయి. వారందరూ దిక్కుతోచని స్థితిలో నిరాశ్రయులై వున్నారు. వీరికి మానవతాదృక్పథంతో వస్తురూపంలోనైన, డబ్బు రూపంలోనైన సహకారం అందించాలని విజ్ఞప్తి. దాతల వివరాలు ఎప్పటికప్పుడు ప్రచురించబడును.

**02-05-2025 న సహాయం అందించిన దాతల వివరాలు...**

| | |
|---|---|
| 1. ఏటుకూరి ప్రసాద్ | రూ.5,000 |
| 2. బండ యాదమ్మ (మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి) | రూ.5,000 |
| 3. సి.విజయశ్రీ (వసంత) | రూ.1,000 |
| 4. జాన్సీ + 1 సెక్షన్ | రూ.2,000 |
| 5. మందారపు సరస్వతి | రూ.1000 |

ఫోన్‌పే: 9866996737, (రవీంద్రాచారి, భాగ్యమ్మ)

– ఆందోజు రవీంద్రాచారి,
సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు


## నిష్పాక్షిక దర్యాప్తుకు మద్దతు : చైనా



**ఇస్లామాబాద్ :** ఇస్లామాబాద్‌లో పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్‌తో చైనా రాయబారి జియాంగ్ జెయిడాంగ్ గురువారం భేటీ అయ్యారు. పహల్గామ్ ఉగ్రదాడుల నేపథ్యంలో భారత్–పాక్‌ల నడుమ తాజా పరిస్థితిపై వారిరువురు అభిప్రాయాలను పంచుకున్నట్లు పాకిస్తాన్‌లో చైనా రాయబార కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. పాకిస్తాన్‌కు సంబంధించిన న్యాయమైన భద్రతా ఆందోళనలను చైనా అర్థం చేసుకుంటుందని, దేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడుకునే చర్యలకు మద్దతును ఇస్తుందని జియాంగ్ తెలిపారు. ఘటనపై సత్వర, నిష్పాక్షిక దర్యాప్తుకు చైనా మద్దతు ఇస్తుందని, భారత్, చైనాలు సంయమనం పాటించాలని, ఉభయులు మధ్యలో కలుసుకొని విభేదాలను సరి చేసుకోవాలని, ఉమ్మడిగా ప్రాంతీయ శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ దక్షిణాసియాలో శాంతి, స్థిరత్వం కోసం చైనా నిర్మాణాత్మక కృషిని ప్రశంసిస్తూ, ఉద్రిక్తత పరిస్థితులను తగ్గించేందుకు సహకరించాలని చైనా రాయబారిని అభ్యర్థించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## 'ఎఎఫ్‌డి'పార్టీ మితవాద తీవ్రవాద సంస్థ

### జర్మనీ ఇంటెలిజెన్స్ సంస్థ

**బెర్లిన్ :** జర్మనీ ఎన్నికల్లో రెండవ స్థానంలో నిలిచిన ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ పార్టీని ''మితవాద తీవ్రవాద (రైట్ వింగ్ ఎక్స్‌ట్రీమిస్ట్)'' సంస్థగా స్థానిక ఇంటెలిజెన్స్ సర్వీస్ శుక్రవారం ప్రకటించింది. ఆ పార్టీ కార్యకలాపాలపై విస్తృత నిఘా తరువాతే ఈ నిర్ణయానికి వచ్చింది. ఎఎఫ్‌డి దేశ ప్రజాస్వామిక వ్యవస్థకు ముప్పు అని, అది మానవ గౌరవాన్ని భంగం కలిగిస్తుందని, ప్రత్యేకించి వలసదారులు, శరణార్థులకు సంబంధించి కొనసాగుతున్న ఉద్యమం విషయంలో అది స్పష్టమవుతుందని ఫెడరల్ ఆఫీస్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ ద కాన్‌స్టిట్యూషన్ పేర్కొంది. ఎఫ్‌డిని మితవాద తీవ్రవాద సంస్థగా క్లాసిఫై చేయాలనే జర్మనీ చర్య ద్వారా, దేశవ్యాప్తంగా ఆ పార్టీ కార్యకలాపాలను అధికారులు ఇన్‌ఫార్మర్లు, ఆడియో, వీడియో రికార్డింగ్‌ల ద్వారా పరిశీలించవచ్చు. ఎఎఫ్‌డికి ఎన్నికల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు ఎలాన్ మస్క్ మద్దతిచ్చారు. ఆ పార్టీ నాయకులు ఎలైస్ వైడెల్, టినో క్రుపల్లాలుఈచర్యను జర్మనీ ప్రజాస్వామ్యానికి గట్టి దెబ్బ అని ఖండించారు. ఇది రాజకీయ ప్రేరేపిత చర్య అని ఆరోపించారు. తాము న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. 2013లో ఆవిర్భవించిన ఎఎఫ్‌డి క్రమంగా మితవాదం దిశగా పయనించింది. జర్మనీ అస్థిత్వాన్ని జాతి ఆదారంగా ఎఎఫ్‌డి అవగాహన చేసుకోవడం స్వేచ్ఛాయుత ప్రజాస్వామిక వ్యవస్థకు సరిపడదని ఇంటెలిజెన్స్ సర్వీస్ తన రూలింగ్‌లో తెలిపింది.

# నేడు ఆస్ట్రేలియా ఎన్నికలు




ఆస్ట్రేలియాలో శనివారం సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాన మంత్రి ఆంథోని అల్బనీస్ నేతృత్వంలోని అధికార సెంటర్–లెఫ్ట్ లేబర్ పార్టీకి పీటర్ డుట్టన్ నేతృత్వంలోని లిబరల్ –నేషనల్ కోవాలేషన్‌పై స్వల్ప ఆధికత్య ఉన్నట్లు పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో పెరిగిన ఇంటి ధరలు, అద్దెలు, ద్రవ్యోల్బనం ప్రధానాంశాలుగా మారాయి. పార్లమెంటులో ఎగువ సభ(సెనేట్), దిగువ సభ(హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్)కు ఎన్నికలు జరుగుతున్నాయి. దిగువ సభ చేసే చట్టాలను, ఎగువ సభ సమీక్షిస్తుంది. దిగువ సభలో ప్రస్తుతం 151 మంది ఎంపిలు ఉండగా, ఈ సారి ఎలక్టోరల్ డిస్ట్రిక్ట్‌ల పునర్విభజనతో ఆ సంఖ్య 150కి తగ్గింది. ఎంపిల పదవీ కాలం మూడేళ్ళు. ఎగువ సభలో ప్రస్తుతం 76 మంది సెనేటర్లు ఉన్నారు. వారి పదవీ కాలం ఆరేళ్ళు. ఈ ఏడాది 40 సెనేటర్ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. దిగువ సభ హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో 76 స్థానాలు గెలుచుకునే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఒకవేళ ఏ పార్టీకి మెజారిటీ రానట్లయితే, అతి పెద్ద పార్టీ ఇతర చిన్న పార్టీతో కలిసి మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. లేబర్, లిబరల్–నేషనల్ కోవలేషన్‌తో పాటు అనేక స్వతంత్ర, చిన్న పార్టీలు ఎన్నికల బరిలో ఉన్నాయి. శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 7 వేలకు పైగా పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ జరుగుతుంది. అక్కడ 18 ఏళ్ళు నిండిన పౌరులకు ఓటు హక్కు ఉంటుంది. ఆస్ట్రేలియా తప్పనిసరి ఓటు విధానాన్ని అవలంభిస్తుంది. సరైన కారణం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోని వారికి 20 ఆస్ట్రేలియన్ డాలర్‌ల వరకు జరిమానా విధిస్తారు. మొత్తం 1.80 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయాల్సి ఉంటుంది.

## ఎల్లుండి బంగ్లాదేశ్‌కు ఖలీదా జియా



బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) చైర్‌పర్సన్ బేగం ఖలీదా జియా సోమవారం నాడు లండన్ నుంచి బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్ళనుంది. ఆమె లండన్‌కు వైద్య చికిత్స నిమిత్తం వెళ్ళారు. ఆరోగ్యం మెరుగుపడడంతో తిరిగి స్వదేశానికి వెళ్ళనున్నారు. 2018లో అవినీతి కేసులలో ఆమె అరెస్టై, జైలు జీవితం గడిపారు. బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఖలీదా జియాను గత ఏడాది ఆగస్టు 5న విడుదల చేశారు. ఆమెపై రెండు అవినీతి కేసులను కోర్టు కొట్టేసింది. కాలేయం,మూత్రపిండాలు, గుండె, మధుమేహం, ఆర్థరైటిస్ తదితర సమస్యలతో ఆమె దీర్ఘకాలికంగా బాధపడుతుండడంతో, ఈ ఏడాది జనవరి 8న చికిత్స నిమిత్తం లండన్‌కు వెళ్ళారు.

## గతంలో ఉగ్ర సంబంధాలు నిజమే : బిలావల్ భుట్టో

**ఇస్లామాబాద్:** తీవ్రవాదంతో పాక్ సంబంధాలు ముగిసిన అధ్యాయమని పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు బిలావల్ భుట్టో అన్నారు. 'పాకిస్థాన్‌కు ఒక గతం ఉంది. అది రహస్యమేమీ కాదు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు ఉండటం వాస్తవమే. దాని వల్ల దేశం తీవ్రంగా నష్టపోయింది. ఆపై సంస్కరణలు చేపట్టింది' అని స్కై న్యూస్‌తో మాట్లాడిన సందర్భంగా బిలావల్ అన్నారు. జమ్మూకశ్మీర్, పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంతో భారత్‌పాకిస్థాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. సరిహద్దుల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో, ఎటువైపు నుంచి దాడి జరుగుతుందో అన్నట్లుగా పరిణామాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో నిన్న రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్... నేడు విదేశాంగ శాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఉగ్రవాద సంస్థలతో తమ దేశానికి సంబంధాలను అంగీకరించడం చర్చనీయాంశంగా మారింది. రక్షణ మంత్రి చెప్పిన దాంతో బిలావల్ ఏకీభవించారు.

## ఇరాన్ చమురు కొనవద్దు

### ప్రపంచ దేశాలకు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలను శాసించే ప్రయత్నం చేస్తున్నారు. తాను చెప్పిందే వేదమన్నట్లు ఇటీవల దిగుమతులపై భారీ సుంకాలతో విరుచుకుపడ్డారు. చాలా దేశాలపై ఇప్పటికే ఆంక్షలు, నిషేధాజ్ఞలు అమల్లో చేస్తున్నారు. ఇప్పుడు ఇరాన్‌ను ఇబ్బంది పెడుతున్నారు. ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తే ఆంక్షలు తప్పబోవంటూప్రపంచదేశాలనుహెచ్చరించారు. ఇరాన్ పెట్రో ఉత్పత్తులు కొనుగోలు చేసే దేశాలకు... ఏ రూపంలోనూ అమెరికాతో వాణిజ్యానికి అవకాశం ఉండదని 'ట్రూట్'లో స్పష్టంచేశారు. ఇరాన్ నుంచి చమురు/ పెట్రో కెమికల్స్ ఉత్పత్తుల కొనుగోళ్లు ఆపేయండి. వాటిని కొనుగోలు చేస్తే అమెరికాతో వాణిజ్య సంబంధాలుతెగిపోతాయి.ఏ రూపంలోనూ వ్యాపారం చేసే అవకాశం ఉండదు.' అని ట్రంప్ హెచ్చరికలు చేశారు.

## పాక్ పనే

(మొదటి పేజీ తరువాయి)

పథక రచన అంతా పాకిస్థాన్‌లోనే జరిగిందని పేర్కొంది. ఈ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల్లో హష్మీ మూసా అలియాస్ సులేమన్, అలీభాయ్ పాకిస్థాన్ జాతీయులని ఎన్‌ఐఏ తేల్చి చెప్పింది. ఉగ్రదాడిపై తాము చాలామందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని వెల్లడించింది. పహల్గాం ఘటన జరిగిన సమయంలో ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులతో నిరంతర సంభాషణలు కొనసాగించారని తెలిపింది. ఉగ్రదాడి ఎక్కడ చేయాలి... ఏ సమయంలో చేయాలి తదితర అంశాలన్నీ పాక్‌లోని ఉగ్రవాదుల ఆదేశాలకు అనుగుణంగానే సాగిందని ఎన్‌ఐఏ వివరించింది. దాడి జరగడానికి వారం రోజుల ముందు ఉగ్రవాదులు భారత్‌లోకి ప్రవేశించారని స్పష్టం చేసింది. వారికి ఆశ్రయం కల్పించడంతోపాటు ఆయుధాలు సరఫరా చేయడం తదితర విషయాల్లో స్థానికులు సహాయ సహకారాలు అందించారని జాతీయ దర్యాప్తు సంస్థ సోదాహరణగా వివరించింది. దర్యాప్తుపై ఎన్‌ఐఏ... ఫోరెన్సిక్, ఎలక్ట్రానిక్ డేటా ద్వారా అనేక విషయాలు సేకరించింది. ఉగ్రవాదులు దాడికి పాల్పడిన ప్రదేశం నుంచి దాదాపు 40 కాట్రిడ్జ్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని బాలిస్టిక్, కెమికల్ అనాలసిస్‌కు పంపారు. దాడి జరిగిన ప్రదేశంలో 3డీ మ్యాపింగ్‌ను సైతం ఎన్‌ఐఏ అధికారులు నిర్వహించారు. అందులోభాగంగా వ్యాలీ మొబైల్ డేటా నుంచి కీలక అంశాలు రాబట్టారు. బైసరన్ ప్రాంతంలో మూడు శాటిలైట్ ఫోన్లు పని చేశాయని, అందులో రెండు ఫోన్ల సిగ్నల్స్ ట్రేస్ చేసినట్లు ఎన్‌ఐఏ తన నివేదికలో వివరించింది.

## మొయినుద్దీన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఈ కేసు విచారణను ఎసిబి అధికారులకు అప్పగించింది. ఈ కేసులో ఇప్పటి వరకు 17 మందిని అరెస్ట్ చేయగా.. తాజాగా ఎ1 నిందితుడు అయిన మొయినుద్దీన్ కూడా ఎసిబి అధికారులకు దొరికినట్లు తెలిసింది. అయితే ఎసిబి డిజి విజయ్‌కుమార్ మాత్రం మోయినుద్దీన్‌ను అరెస్టు చేయలేదని స్పష్టం చేశారు. గతంలో మొయినుద్దిన్‌పై పోలీసులు లుక్ ఔట్ నోటీసు జారీ చేశారు. కాగా ఈ కేసు నమోదైన వెంటనే మొయినుద్దీన్ తన కుమారునితో కలిసి దుబాయ్ పారిపోయాడు. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు రాగానే మొయినుద్దీన్ను ఏసీబీ అధికారులు విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మోయినుద్దీన్ ఈ కుంభకోణంలో గొర్రెల కొనుగోలు కంట్రాక్టరుగా వ్యవహరించినట్లు ఎసిబి అధికారులు గతంలోనే గుర్తించారు. ఈ క్రమంలోనే అతనికి సంబంధించిన నివాసాల్లో సోదాలు నిర్వహించి కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తుంది. అలాగే ఇదే కేసులో ఇప్పటికే అరెస్టు చేసిన వారి నుంచి కీలక సమాచారం సేకరించారు. ఈ స్కాంలో రాంచందర్, కళ్యాణ్ ల పాత్ర స్పష్టమైంది. వీరిద్దరు కలిసి బ్రోకర్లు, ప్రైవేటు వ్యక్తుల సహకారంతో.. వివిధ ప్రాంతాల్లో గొర్రెలను కొనాలని రాష్ట్రవ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులకు, ఇతర అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎసిబి అధికారుల విచారణలో తేలింది. దీంతో వారిని గతంలోనే అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

## అమరావతి గమ్యం

(మొదటి పేజీ తరువాయి)

స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక్కడ మౌలికవసతుల కల్పనకు కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. వెలగపూడి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో వేదికపైనుంచి ప్రధాని మోదీ... అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే నిర్మించిన రహదారులకు ప్రారంభోత్సవాలు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు వర్చువల్‌గా చేశారు. ఈసందర్భంగా ప్రధాని ''దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది'' అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత కూడా ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ సభికులను ఆకట్టుకున్నారు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశానని గుర్తు చేశారు. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచి, అభివద్ధికి అన్ని రకాలుగా సహకరించిందన్నారు. ఇప్పుడూ అమరావతి అభివద్ధికి కేంద్ర సహకారం కొనసాగుతుందని, ఇక్కడ అన్ని రకాల నిర్మాణాలకు, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం తోడ్పాటు అందిస్తుందని హామీ ఇచ్చారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు చెప్పారని, కాని వాస్తవానికి తాను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివద్ధి చేశారో అధికారుల్ని పంపించి తెల్సుకున్నానన్నారు. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా, త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యమని, ఈవిషయంలో ఆయనను మించిన నేత దేశంలో లేరని ప్రధాని కొనియాడారు. ఎన్టీఆర్ వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌జీ అంటూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి..అని తెలుగులో మాట్లాడి సభికుల్ని ఉత్తేజపరిచారు.

**రాజధాని చట్టబద్దత, ప్రత్యేక ఆర్థిక సహాయంపై లభించని హామీ**

అమరావతి రాజధాని చట్టబద్దతపై ప్రధాని నరేంద్ర మోదీ ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తారని అందరూ ఆశించారు. కాని సభలో ప్రధాని కంటే ముందు మాట్లాడిన సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గాని దీని విషయం ప్రస్తావించలేదు. ప్రధాని కూడా తన ప్రసంగంలో ఆ ఊసే ఎత్తలేదు. 2015 అక్టోబరు 22వ తేదీ విజయదశమి రోజు అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, 10 సంవత్సరాల తర్వాత మరలా అదే రాజధాని నిర్మాణపనులను పున: ప్రారంభించారు. ఇటువంటి పరిస్థితి బహుశా దేశంలో ఎక్కడా లేదు. అయినప్పటికీ ప్రధాని ఇవేమీ పట్టనట్లు తన ప్రసంగాన్ని మాటల గారడీతో కొనసాగించారు.





## తక్షణం నిలిపివేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కె.జి.రాంచందర్ (సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్), గాదగోని రవి (ఎంసిపిఐ(యు), ప్రసాదన్న (సిపిఐ(ఎంఎల్), ఎ.జానకిరాములు (ఆర్‌ఎస్‌పి), రాజా రమేష్ (సిపిఐ(ఎంఎల్) లిబరేషన్), సిహెచ్.మురహరి(ఎస్‌యుసిఐ(సి), ప్రసాద్ (ఫార్వర్డ్ బ్లాక్), విశ్వనాథ్ (సిపిఐ న్యూడెమోక్రసీ), విమలక్క (అరుణోదయ సంస్థ) ప్రసంగించారు.

**మనుషులను చంపే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎవరిచ్చారు : కూనంనేని సాంబశివరావు**

ఇతర దేశాలతో యుద్ధం జరిగే క్రమంలో కూడా యుద్ధనీతి అనేది ఒకటి ఉంటుందని, కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దేశ పౌరులైన మావోయిస్టులపై యుద్ధం ప్రకటించి, తేదీ, సమయం నిర్ధేశించి మరీ వారినిఅత్యంతదారుణంగావేటాడి వెంటాడి సంహరిస్తామని ప్రకటించే హక్కు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఎవరిచ్చారని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రజలు ఎవరైనా తప్పు చేస్తే వారిని రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన చట్టాల ప్రకారం శిక్షించాలే తప్ప కాల్చి చంపే అధికారం ఏ ఒక్కరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగబద్దంగాఎన్నికైన కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యల ద్వారా ప్రజలకు ఏమి చెప్పాలకుంటున్నదని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం అత్యంత దుర్మార్గంగా మావోయిస్టులను చంపుతోందని, అసలు వారి ఎజెండా ప్రశ్నించే వారిని చంపడమేనా సమాధానం చెప్పాలన్నారు. ఈ ఘటనలను న్యాయస్థానాలు సుమోటాగా స్వీకరించి న్యాయ విచారణ చేపట్టాలని కోరారు. ఈ దేశ ప్రజల హితం కోరే కమ్యూనిస్టుల ప్రతి ప్రకటన కోట్లాది మంది ప్రజలను కదిలిస్తుందని, ఆలోచింపజేస్తుందని, అందుకేఈ భావాజాలమంటే పాలకులకు భయమని ఆయన పేర్కొన్నారు. బిజెపి పాలకులు తామే శాశ్వతమని అనుకుంటున్నారని, ఆయితే ప్రజాస్వామ్యంలో ప్రజలు, చట్టాలు మాత్రమే శాశ్వతమని, అవే శక్తివంతమనిఈ ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు.

**ఇది రాక్షస మనస్తత్వం కలిగిన ప్రభుత్వం : జస్టిస్ చంద్రకుమార్**

మేధావులందరూ కలిసి చర్చించుకుని ఓ శాంతి కమిటీని ఏర్పాటు చేసుకుని, తాము ఓ విజ్ఞప్తి చేశామని, తమ విజ్ఞప్తికి స్పందిస్తూ మావోస్టులు తాము శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని, ఆయుధాలు ఉపయోగించబోమని ప్రకటించడమే కాకుండా అప్పటి నుంచి ఎక్కడా ఏలాంటి దాడి చేయలేదని జస్టిస్ చంద్రకుమార్ చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కర్రెగుట్టలను వేలాది మంది సాయుధ బలగాలతో చుట్టుముట్టాల్సిన అవసరం ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు ఒక వైపు నుంచి శాంతి చర్చల ప్రతిపాదన వచ్చిన తర్వాత రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రభుత్వ పరంగా స్పందన ఇలాగే ఉంటుందా ప్రశ్నించారు. అసలు అధికారంలో ఉన్న వారికి కనీస మానవత్వం కూడా లేదా, యుద్ధంలో ఒకరు ఆయుధాన్ని కిందపడేసి శాంతిని కోరుకుంటున్నామంటే అతనిని చంపుతారా, అది ధర్మామా చెప్పాలన్నారు. ఇలాంటి చర్యలవల్లదేశం ఎప్పటికీ శాంతి నెలకొనకపోగా చర్యకు ప్రతి చర్య ఉంటుందన్నారు.

**నిరంకుశ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విశాల వేదిక : ఎంఎల్‌సి సత్యం**

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వామపక్షాలు ఏకతాటిపైకి రావడం చారిత్రాత్మక ఘట్టమని ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. ఎన్‌కౌంటర్ల పేరుతో ఒక్కసారిగాపదుల సంఖ్య లో మావోయిస్టులను చంపేయడం, వారి చుట్టూ పోలీసులు నృత్యాలు చేయడం చూస్తుంటే ఇది ప్రజాస్వామిక దేశామేనా అనే ఆవేదన కలుగుతోందన్నారు. ఇలాంటిఘటనలను ఖండిస్తూ మ పక్షాలే కాకుండా కలిసివచ్చే అన్ని శక్తులతో విశాల వేదిక ఏర్పాటు చేసుకుని కేంద్ర ప్రభుత్వ విధానాలపై అవిశ్రాంత ఉద్యమం కొనసాగించాలన్నారు. దేశంలో అనేక సందర్భాలలో శాంతి చర్చలు జరిగాయని, ఇతర దేశాలలో వేర్పాటు ఉద్యమం సమయంలోనూ చర్చలు జరిగాయని, కానీ దేశంలో మావోయిస్టులనే కాకుండా ప్రజాస్వామికవాదులను, నక్సలైట్ల పేరుతో ఆదివాసీలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంకుశ బిజెపి ప్రభుత్వం పెద్దఎత్తున దమనకాండను కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కర్రెగుట్టలు పరాయి దేశంలో ఉన్నాయా? : జాన్ వెస్లీ**

జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్ర బలగాలు కర్రెగుట్టల వద్ద జాతీయ జెండాను ఎగురవేయడం ఏమిటని, అసలు కర్రెగుట్టలు భారతదేశంలో లేవా, ఆ ప్రాంతాన్ని ఏ దేశం ఆక్రమిస్తే కేంద్ర సాయుధ బలగాలు యుద్ధం చేసి విముక్తి చేశాయా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కగార్ ఆపరేషన్ పేరుతో కేంద్ర బలగాలు అమాయకులైన ఆదివాసీలను పట్టుకుని చిత్రహింసలకు గురిచేయడమే కాకుండా అక్కడి మహిళలపై మానభంగాలకు ప్పాలడుతున్నారని విమర్శించారు. వేముల వెంకట్రామయ్య మాట్లాడుతూ మావోయిస్టులే స్వయంగా చర్చలను ప్రతిపాదించినా కేంద్రం స్పందించక పోవడం దుర్మార్గమన్నారు. విమలక్క మాట్లాడుతూ జీవించే హక్కును కాలరాస్తూ ఆ ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును న్యాయస్థానాలు సుమోటో తీసుకోవాలన్నారు.జానకిరాములు మాట్లాడుతూ కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీ ఎంపిలతో పార్లమెంట్‌లో గళం వినిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకువస్తామన్నారు.

## తెలంగాణ నమూనా

(మొదటి పేజీ తరువాయి)

విశ్వాసంలోకి తీసుకోవాలని, పార్లమెంటు వెంటనే ఈ విషయంపై చర్చించాలని, ప్రభుత్వం వెంటనే అవసరమైన నిధులను కేటాయించాలని సిడబ్ల్యుసి డిమాండ్ చేసింది. ప్రశ్నాపత్రం తయారీ నుండి అసలు లెక్కింపు, వర్గీకరణ, చివరికి డేటా ప్రచురణ వరకు జనాభా లెక్కల్క ప్రతి దశకు స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలి' అని అది పేర్కొంది.

**పాకిస్తాన్‌ను ఒంటరి చేసి శిక్షించాలి**

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదాన్ని నిరంతరం ఎగుమతి చేస్తున్న పాకిస్తాన్‌ను శిక్షించడానికి దృఢంగా వ్యవహరించాలని కాంగ్రెస్ శుక్రవారం కేంద్రాన్ని కోరింది.పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పడానికి , ఉగ్రవాదాన్ని నిర్ణయాత్మకంగా అరికట్టడానికి 'ఒక దేశంగా మన సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించే' సమయం ఇదేనని కాంగ్రెస్ స్పష్టం చేసింది. దేశంలోని అత్యంత పటిష్టమైన భద్రత కలిగిన ప్రాంతాలలో భద్రత, నిఘాలో ఉన్న 'తీవ్రమైన లోపాల'పై నిర్దిష్ట కాల పరిమితిలో జవాబుదారీతనం ఉండాలని పేర్కొంది.ఈ మేరకు సిడబ్ల్యుసి సమావేశం తీర్మానం చేసింది. ''దేశం మొత్తం జవాబుదారీతనం, సమాధానాలు, న్యాయం కోసం ఎదురు చూస్తోంది. క్షమించరాని ఈ రెచ్చగొట్టే చర్య నేపథ్యంలో, ఇది రాజకీయాలకు సమయం కాదని, ఐక్యత, బలం , జాతీయ సంకల్పానికి పిలుపునిచ్చే క్షణమని కాంగ్రెస్ విశ్వసిస్తోంది' అని తీర్మానంలో పేర్కొంది. 'ఈ పిరికిపంద దాడికి సూత్రధారులు, పాల్పడిన వారు వారి చర్యలకు పూర్తి పరిణామాలు ఎదుర్కోవాలి. మన భూభాగంలోకి ఉగ్రవాదాన్ని నిరంతరం ఎగుమతి చేస్తున్నందుకు పాకిస్తాన్‌ను ఒంటరిగా చేసి శిక్షించడానికి దృఢత్వం, వ్యూహాత్మక స్పష్టత ,అంతర్జాతీయ సమన్వయంతో వ్యవహరించాలని భారత ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కోరుతున్నట్లు' తీర్మానంలో వివరించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన 26 మందికి చెందిన కుటుంబాలకు సిడబ్ల్యుసి సంఘీభావాన్ని ప్రకటించింది.

## పాక్ సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. భారత్ చర్యలు విస్తృత ప్రాదేశిక ఘర్షణకు దారి తీయవని భావిస్తున్నట్లు చెప్పారు. రెండు అణు శక్తుల మధ్య యుద్ధ పరిస్థితులు ఆందోళనకరమన్నారు. తాజా పరిణామాల క్రమంలో భారత్, పాకిస్థాన్‌లోని తమ మిత్రులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వాన్స్ వెల్లడించారు. ఉగ్రవాదుల ఏరివేతకు పాకిస్థాన్ బాధ్యత తీసుకుంటుందని, భారత్‌కు సహకరిస్తుందని ఆకాంక్షిస్తున్నామని వాన్స్ చెప్పారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొన్నదని, ఈ పరిణామాలు ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయో వేచి చూడాల్సిందేనని వాన్స్ వెల్లడించారు.

## శాస్త్రీయంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వతంత్ర భారతావనిలో కుల గణన నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. దేశ జనాభా గణనలో కుల గణనన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కృషి ఫలితమేనన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగునంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించామన్నారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన నిర్ణయం రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వ విజయమన్నారు. తెలంగాణ మోడల్‌ను కేంద్రంలోని బిజెపి అనుసరిస్తోందన్నారు. కుల గణనపై కేంద్రం నిర్ణయంతో రాహుల్ ఆశయం నెరవేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా బిసిలకు రాజకీయ, విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల చట్టం చేసిందన్నారు. తెలంగాణలో తీసుకున్న కుల గణన రోల్ మోడల్‌ను దేశ వ్యాప్తంగా బలహీన వర్గాల సంక్షేమానికి కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గతంలో వ్యతిరేకించిన వారు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వ ఆలోచనను కేంద్రం మార్గదర్శకత్వంగా తీసుకుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారన్నారు. కుల గణనను చేసి కేంద్ర ప్రభుత్వం బిసిల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

## సింగరేణి ఉద్యోగాల గని

(మొదటి పేజీ తరువాయి)

వల్ల లబ్ధి పొందిన వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సడలించిన వయోపరిమితి ద్వారా కారుణ్య నియామకం పొందిన 21 మందికి ఉద్యోగ నియామక పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ కారుణ్య ఉద్యోగాలలో గరిష్ట వయోపరిమితిని 35 నుంచి 40 ఏళ్లకు పెంచాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరిన మేరకు తక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి అంగీకరించామని, దీనివల్ల 35 ఏళ్ల వయో పరిమితి దాటిన అనేక వందల మందికి ఉద్యోగాలు లభించే అవకాశం దక్కిందన్నారు. నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. సింగరేణి సంస్థ నేడు పోటీ మార్కెట్లో ఇతరులతో పోటీపడి నిలవాల్సిన పరిస్థితి ఉందని, సింగరేణి కార్మికులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుంటూ పూర్తి పనిగంటలు పనిచేస్తూ కంపెనీని కాపాడుకోవాలని భవిష్యత్తు తరాలకు దీనిని ఒక వారసత్వంగా అందించాలన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి, ఇతర రాష్ట్రాల్లోకి కూడా విస్తరిస్తున్నామని, ఈ ప్రణాళికలు విజయవంతం కావాలంటే ప్రతీ ఒక్కరూ శ్రమ శక్తిని చాటాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన సింగరేణి వారసులు తేలికపాటి ఉద్యోగం కోసం విఫల ప్రయత్నాలు చేయకుండా, ఇచ్చిన పనిని సమర్థంగా నిర్వహిస్తూ కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ వయో పరిమితిని 35 నుంచి 40 ఏళ్లకు పెంచడం ఒక సంచలనాత్మక నిర్ణయమని, ఇందుకు దీనిపై తాము రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉద్యోగంలో చేరిన యువత కష్టపడి పనిచేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గైర్హాజరీలకు పాల్పడవద్దని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సిఎండి ఎన్.బలరామ్, రాష్ట్ర కనీస వేతనాల సలహా సంఘం ఛైర్మన్ బి.జనక్‌ప్రసాద్, సంస్థ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ పతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## జూన్ 26 నుంచి గోల్కొండ బోనాలు

షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నగరంలో నిర్వహించే బోనాల సంబరాల షెడ్యూల్‌ను దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం విడుదల చేశారు. చారిత్రక గోల్కొండ బోనాలతో పాటు పాతబస్తీ లాల్‌దర్వాజా బోనాలు, సికింద్రాబాద్ బోనాల తేదీలను కూడా ప్రకటించారు. మరో రెండు నెలల్లో ఈ బోనాల సంబరాలు మొదలు కానున్నాయి. తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పండుగల్లో బోనాలు ఒకటి.రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ తేదీలు ఇలా ఉన్నాయి. చారిత్రక గోల్కొండ కోట శ్రీజగదాంబిక అమ్మ వారి బోనాలు జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయి. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు జూలై 13న, లాల్దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలు జూలై 20న జరగనున్నాయి. గతేడాది గోల్కొండ బోనాలలో 25 లక్షల మంది భక్తులు పాల్గొనగా, ఈ సారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసమే...
# సిపిఐ నిరంతర పోరాటం

- వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ
- పహల్గామ్ ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యం
- మోడీ, అమిత్‌షాలదే నైతిక బాధ్యత
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసమే భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్‌లో సిపిఐ మండల 19వ మహాసభ అందె చిన్న స్వామి, గోలి బాపురెడ్డి, కయ్యం సుజాత అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను మాజీ మండల కార్యదర్శి, సీనియర్ నాయకుడు తేరాల సత్యనారాయణ ఎగురవేశారు. మహాసభలో మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు నడుస్తున్నా పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నరేంద్ర మోడీ పరిపాలనలో కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు మేలు కలిగించే విధానాలకు పాల్పడుతున్నారన్నారు. పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి జరగడం దురదృష్టకరమన్నారు. బిజెపి పరిపాలన వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడిందని, అందుకు నైతిక బాధ్యత నరేంద్ర మోడీ అమిత్‌షాలు వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు పరచాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డి సర్కారుపై ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో అర్హులైన పేదలకు ఇండ్లు , ఇళ్ల స్థలాలు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని, పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేసి భూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి హితవు పలికారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ మండలంలో సిపిఐకి ఎంతో బలముందని, ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి అనేక త్యాగాలు చేసిన పార్టీగా మంచి గుర్తింపు ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు సర్పంచులుగా, ఎంపిటిసిలుగా గెలిచి ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. మహాసభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మాజీ జెడ్‌పిటిసి అందె స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి , జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, బూడిద సదాశివ, ముద్రకోల రాజయ్యలతో పాటు కార్యదర్శిలు, ప్రతినిధులు హాజరయ్యారు.

# చేనేత ఇక్కత్ పరిశ్రమను అభివృద్ధి చేస్తాం

- వ్యాపారాలను ఆదుకుంటాం
- ఐఐహెచ్‌టి పోచంపల్లిలోనే స్థాపించేలా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో నివేదిక సమర్పిస్తాం
- అవసరాల మేరకు చేనేత రంగానికి ఒక్క సంవత్సరంలోనే రూ.1000 కోట్ల నిధులు
- ఇక్కత్ పరిశ్రమ చేనేత అవగాహన సదస్సులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి:** పోచంపల్లి కేంద్రంగా చేనేత ఇక్కత్ పరిశ్రమను, ఉత్పత్తులను వ్యాపారాలను అభివృద్ధి చేసి ప్రపంచ మార్కెట్లో ప్రత్యేక బ్రాండ్‌తో ప్రమోట్ చేసి చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారందరి ఆకాంక్షలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసాయ సహకార జౌళి చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి స్పష్టం చేశారు. పట్టణ కేంద్రంలోని పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవం ఇక్కత్ పరిశ్రమ చేనేత అవగాహన సదస్సు సందర్భంగా ఆయన శుక్రవారం పోచంపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా పోచంపల్లి పద్మశాలి సభా వేదిక వద్ద భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయనతో పాటు ఎంపి చామల కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగాని కంటే కూడా అధిక ప్రాధాన్యం ఇచ్చి చేనేత రంగ అభివృద్ధికి సంక్షేమానికి కూడా ప్రభుత్వం వందల కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తూ ఉపాధి మార్గం చూపిస్తూ ప్రభుత్వం భరోసానిస్తున్నదని పునరుద్ఘాటించారు. మహాత్మా గాంధీ శిష్యులు ఆచార్య వినోబా భావే భూధానోద్యమానికి నాంది పలికిన గ్రామమే కాక యునెస్కో హెరిటేజ్ విలేజ్‌గా గుర్తింపు పొందిన ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన పట్టు చీరల నిలయంగా, రామానంద తీర్థ గ్రామీణ శిక్షణ సంస్థతో విశేష సృజనాత్మకత చేనేత కళలతో విరాజిల్లుతున్న విశేష ప్రాంతమని అన్నారు. ఇలాంటి పుణ్యభూమిలో నివసిస్తున్న చేనేత కార్మికులను కలిసి వారి విజ్ఞప్తులను వినాలని నేతన్నల సమస్యలను తెలుసుకోవాలని వాటి పరిష్కార మార్గాల కోసం తనవంతుగా సహాయం అందించాలంటే, కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి సజావుగా చేరాలన్న నేతన్నలు సుఖశాంతులతో బతకాలి అన్న సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కూడా ఉంటే బాగుంటుందని శైలజ రామయ్యర్ ప్రత్యేక చొరవతో నియమించుకున్నట్లు తెలిపారు. చేనేత ముఖ్య కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారాలు కావలసిన అవసరాలు కేటాయించవలసిన నిధుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించిన వాటిలో వాటన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన చేనేత శాఖకు రూ.250 కోట్లు వాస్తవానికి కేటాయించాలి కానీ అవసరాలు రుణాలు త్రిఫ్ట్ పథకం ఎన్నో సమస్యలతో ఎంపి, ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో ఏకరువు పెడితే ప్రిన్సిపల్ సెక్రెటరీ సహాయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే రూ.1000కోట్ల నిధులను కేటాయించిన ఘనత తమదని వెల్లడించారు. ఒక్క సంవత్సరంలోనే రైతన్నల ఖాతాలో రూ.35 వేల కోట్లను జమ చేసినట్లు వివరాలు వెల్లడించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చేనేత కార్మికుల రుణమాఫీ కోసం రూ.33 కోట్లను విడుదల చేసినట్లు త్వరితగతిన వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారు. చేనేత రంగాలను ప్రోత్సహించేందుకు రూ.250 కోట్లు పొదుపు పథకం ద్వారా విడుదల చేయడం జరిగిందని రూ.75 వేల నుంచి రూ.1.5 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. విజయశాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా యూనిఫారమ్స్ మెటీరియల్స్ కొనుగోలు చేస్తామన్నారు. ఎంపి, ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు తడక వెంకటేశ్వర్లు వివిధ సంఘాల నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సంప్రదించి ఐహెచ్‌టి ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని వివరించి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సెంటర్‌ను పోచంపల్లి పట్టణంలో స్థాపించాలని తమ అభిమతం కూడా అదేనని కొండా లక్ష్మణ్ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. చేనేత కార్మికుల కోరిన ప్రతి డిమాండ్లను నెరవేర్చిందని ఇంకా కూడా ప్రత్యేక నిధులు కేటాయించి నేతన్నల పక్షాన నిలుస్తుందన్నారు. చేనేత సంఘాలన్నీ కలిసి ఐక్యతతో నిలబడడం అభివృద్ధికి చిహ్నమని కొండ లక్ష్మణ్ బాపూజీ పేరిట నెలకొల్పిన అవార్డ్స్ కొనసాగిస్తామని ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరుస్తామని ఎంపి, ఎమ్మెల్యే అన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి 18,000 అనుబంధ కార్మికుడికి 6000 జమ చేసే పద్ధతి వచ్చే నెల నుంచి అమలులోకి వస్తుందని చేనేత వస్త్రాలు మార్కెటింగ్ చేసేందుకు ప్రోత్సాహకరంగా షోరూమ్‌లను ఏర్పాటు చేసి విక్రయానికి చర్యలు తీసుకుంటామన్నారు. వయసు సంబంధం లేకుండా వృద్ధులైన వారికి ఐదు లక్షల భీమాను కల్పిస్తున్నట్లు జోలి హ్యాండ్లూమ్ సెక్రెటరీ శైలజ రామయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మురళి, మదన గోపాల స్వామి, బోనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు భారత లవ కుమార్, మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, స్థానిక ముఖ్య ప్రజా ప్రతినిధులు, వివిధ యువజన సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వడగాలులపైన 'హీట్ వేవ్' యాక్షన్ ప్లాన్



రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల నేపథ్యంలో చలివేంద్రాలలో తాగునీటితో పాటు ఒఆర్‌ఎస్, మజ్జిగ ప్యాకెట్లను సరఫరా చేయాలని, వీటిని సిఎస్‌ఆర్ కింద వివిధ కంపెనీలు సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, దీనికి సంబంధించిన శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 612 మండలాల్లో 588 మండలాలను వడగాలుల ప్రభావిత ప్రాంతాలుగా వర్గీకరించామన్నారు. 'ఈ ఏడాది 2025'లో ఎండలు, వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉన్నదని, జూన్ వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవల్సిన చర్యలపై రాష్ట్రంలోని 12 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్, సచివాలయంలో శుక్రవారం సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రోలాజికల్ శాఖ రూపొందించిన 'సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్' (హెచ్‌ఎపి)2025'ను మంత్రి పొంగులేటి విడుదల చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. వడదెబ్బ మరణాలకు ఎక్స్ గ్రేషియోను రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంచినట్టు పునరుద్ఘాటించారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కొత్తగూడెం, మెదక్, కరీంనగర్ తదితర పట్టణ ప్రాంతాల్లో ప్రధానంగా దృష్టిసారించాలని, వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఒఆర్‌ఎస్ ప్యాకట్లను అందుబాటులో పెట్టాలని, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖను మంత్రి ఆదేశించారు.బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, తాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్‌ఇడి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పార్కుల వద్ద పక్షులు, వీధి జంతువుల కోసం నీటి సరఫరాను సమకూర్చాలని తెలిపారు.

### కార్మికులకు రెండు గంటలు విశ్రాంతి ఇవ్వండి

వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతిని అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలని పరిశ్రమలు, వాణిజ్య శాఖకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణా కార్మికులకు అవసరమైన విశ్రాంతి, తాగునీరు, ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు, నీడ సదుపాయం వంటి వైద్య సౌకర్యాల అందుబాటు పెట్టాలని, కార్మిక సంక్షేమ శాఖకు సూచించారు.

రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి. పంచాయితీరాజ్ శాఖల తరపున ప్రజలకు క్లోరినేట్ చేసిన తా గునీటిని సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణాశాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి సందీపు కుమార్ సుల్తానియా,అగ్నిమాపక డిజి నాగిరెడ్డి, ఐపిఆర్ కమిషనర్ వినయ్‌కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్ర శాంత్ జీవన్ పాటిల్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ ,గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ ,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి శ్రీదేవి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సృజన,తెలంగాణ ఐఎండి విభాగాధిపతి డాక్ట ర్ నాగరత్న, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలపై
# సిఎం జాప్యం సరికాదు

ఫీజు బకాయిల విడుదల చేయకపోవడంతో విద్యార్థుల ఇబ్బందులు

ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**ప్రజాపక్షం / హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ కళాశాల యాజమాన్యాలు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించడం లేదని, ఫలితంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న సిఎం రేవంత్‌రెడ్డి వెంటనే డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు బకాయిలు విడుదల చేసి పరీక్షల నిర్వహణ జరిగే విధంగా చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాకతీయ, పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలోని ఫీజు బకాయిల విడుదల లేక, కళాశాలల నిర్వహణ జరగడంలేదని, అప్పులు తెచ్చి మరి కళాశాలలు నిర్వహిస్తున్నామని ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించబోమని ప్రకటించాయని, ఇప్పటికే అనేక యూనివర్సిటీలలో పరీక్షలు వాయిదా పడినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వారు ఒక ప్రకటనలో విమర్శించారు. ఫీజు బకాయిల విడుదలపై ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా డిగ్రీ మూడో సంవత్సరం ఆరవ సెమిస్టర్ పరీక్ష రాసే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఆ సెమిస్టర్ విద్యార్థులకు పరీక్షలు రాసి పాసై పోటీ పరీక్షలు రాయడానికి పీజీ సెట్ రాయడానికి వీలు ఉంటుందని, కానీ పరీక్షలు సరైన సమయంలో జరగకపోతే ఆ విద్యార్థులు ఇబ్బందులు పడతారన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఫీజు బకాయిలను ఒక సారి సెటిల్‌మెంట్‌గా విడుదల చేస్తామని, మరొక సారి ప్రతి నెల కొంత మొత్తం విడుదల చేస్తామని, ప్రకటనలకే పరిమితం అవుతున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలపై ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలుగుతున్నాయన్నారు.

## ఎర్లీబర్డ్‌లో జిహెచ్‌ఎంసికి..
# రూ.900.93 కోట్ల ఆస్తిపన్ను వసూలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎర్లీబర్డ్ పథకంలో భాగంగా జిహెచ్‌ఎంసికి రికార్డు స్థాయిలో రూ. 900.93 కోట్ల ఆస్తిపన్ను వసూలు అయ్యింది. గత సంవత్సరం రూ. 831.23 కోట్లు వసూలు కాగా, గత సంవత్సరానికి మించి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 900.93కోట్లను జిహెచ్‌ఎంసి సేకరించింది. 202526 ఆర్థిక సంవత్సర ఆస్తిపన్నును ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లిస్తే పన్ను మొత్తంపై 5శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ సంవత్సరం పెద్ద మొత్తంలో ఆస్తిపన్ను చెల్లించే సంస్థలు, కార్యాలయాలు, వ్యక్తులు ఎర్లీబర్డ్ పథకాన్ని పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎర్లీబర్డ్ పథకాన్ని 7,93,552 మంది వినియోగించుకున్నారు. ఎర్లీబర్డ్ పథకంపై డిప్యూటి కమిషనర్లపై నిరంతర సమీక్ష, టెలీకాన్ఫరెన్స్‌లు, వివిధ ప్రచార సాధనాల్లో విస్తృత ప్రచారం నిర్వహించడం వల్లే గత సంవత్సరం కన్నా అధిక మొత్తంలో పన్నులు వసూలయ్యాయి. జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులు, జోనల్, డిప్యూటి కమిషనర్లు అన్ని విభాగాల క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లే గత సంవత్సరాన్ని మించి ఆస్తి పన్ను వసూలైందన్నారు.

పెరిగిన ఎర్లీబర్డ్ వసూళ్లు..

2023–24 : రూ. 785.94 కోట్లు
2024–25 : రూ. 831.23 కోట్లు
2025–26 : రూ. 900.93 కోట్లు.



## 'చంద్రభాగ' పుస్తక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జ్ఞానపీఠ పురస్కార గ్రహీతల కథల అనువాద సంకలనం 'చంద్రభాగ' కథల పుస్తకాన్ని సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రవీంద్ర భారతి ప్రాంగణంలో శుక్రవారం ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ కవి, అనువాద రచయిత, డాక్టర్ రూప్ కుమార్ డబ్బికార్ అనువదించిన ఈ కథలు భారతీయ కథా సాహిత్యానికి దర్పణం పడుతుందని, ఇలాంటి గ్రంథాలను ముద్రించి వెలుగులోకి తెస్తూ విశేషమైన సాహిత్య కృషి చేస్తున్న తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారిని, అలాగే గ్రంథ రచయిత డాక్టర్ రూప్ కుమార్ డబ్బికార్‌ను జూపల్లి అభినందించారు. అలాగే తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించిన 'తెలంగాణ సాహిత్య గ్రంథ సూచి'' పుస్తకాన్ని మంత్రికి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయితలు సోమశిల తిరుపాల్, తంగిరాల చక్రవర్తి, అనంతరాజు మోహన్ కృష్ణ, తదితర సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు నేటి నుంచి దరఖాస్తులు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో సెమిస్టర్ 1 తరగతులు జూన్ 30 నుంచి ప్రారంభం కానున్నాయి. డిగ్రీ ప్రవేశాలకు శనివారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. ఈ మేరకు డిగ్రీలో ప్రవేశాల కోసం దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) నోటిఫికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర విద్యా మండలి చైర్మన్ బాల కిష్టారెడ్డి శుక్రవారం విడుదల చేశారు. రాష్టంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, జెఎన్‌టియుహెచ్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీల్లో బిఎ, బికాం,బిఎస్‌సి , బిబిఎ తదితర సంప్రదాయ డిగ్రీ కోర్సులల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం మూడు విడతల్లో ప్రవేశాలను నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. మొదటి విడతలో మే 21 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 10 నుంచి మే 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం, 29న మొదటి దశ సీట్లను కేటాయిస్తారు. ఆ తర్వాత విడతలోభాగంగా మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 30 నుంచి జూన్ 9వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 13న రెండో దశ సీట్లన కేటాయిస్తారు. మూడవ విడతలో భాగంగా జూన్ 13 నుంచి 19వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. జూన్ 13 నుంచి జూన్ 19 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించి, జూన్ 23న మూడవ దశ సీట్లను కూడా కేటాయిస్తారు. విద్యార్థులు 'దోస్త్' వెబ్‌సైట్, మొబైల్ యాప్, మీసేవ యాప్, మీసేవ కేంద్రాలకు వెళ్లి కళాశాల్లో ప్రవేశాలకు ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

> ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనే నాధుడు లేక రైతన్న తీవ్ర అవస్థలు పడుతున్నాడు. పండించటం కంటే ధాన్యాన్ని విక్రయించటం రైతుకు తలకు మించిన భారంగా మారింది. నెల రోజులుగా కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనేనాధుడు లేక అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. తిరగగా తిరగగా కాంటాలు వేయటం జరుగుతోంది. కాంటాలు వేసిన తర్వాత మిల్లుల వద్దకు వెళితే క్వింటాకు ఐదు నుంచి 15 కేజీల వరకు కోత పెడుతున్నారు. ఇది చాలదన్నట్లు ప్రతి రోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం. ధాన్యం పండించిన రైతు పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ వ్యథ తీరేదెన్నడో...

# రైతు వ్యథ తీరేదెన్నడో...?

- నెల రోజులుగా ధాన్యం రాసుల మధ్యే
- ధాన్యం కొనరు ... కొంటే కోతలు
- శాపంగా మారిన అధికారుల ఉదాసీనత



**ప్రజాపక్షం/ఖమ్మం ప్రతినిధి :** ధాన్యం పండించిన రైతు పరిస్థితి దయనీయంగా మారింది. పండించేటప్పటి కంటే అమ్ముకునేటప్పుడు ఎక్కువ అవస్థలు పడుతున్నాడు. యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొనుగోలు కేంద్రాలు తెరిచామని చెబుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ ఏడాది దిగుబడి బాగా వచ్చిందన్న ఆనందం ఆవిరై ఇప్పుడు అకాల వర్షంతో పాటు రైతాంగం కండ్లు వర్షిస్తున్నాయి. కల్లాల్లోకి చేరి నెల రోజులు గడిచినప్పటికీ ధాన్యం కాంటాలు తరలించేందుకు సరైన ఏర్పాట్లు లేవు. కాటాలు వేయడానికి గోనె సంచులు అందుబాటులో ఉండడం లేదు. తీరా కాంటాలు వేస్తే లారీలు లేక మిల్లులకు తరలించే ప్రక్రియ ఆలస్యమవుతుంది. కాటాల దగ్గర నుంచి మిల్లు తరలింపు వరకు రైతు బాధ వర్ణాతీతం.

**మిల్లుకు వెళితే కోతలు :** రైసుమిల్లులకు ధాన్యం తరలించిన మిల్లర్లు కాటాల్లో కోతలు విధిస్తున్నారు. కల్లాల్లో తేమ శాతం చూసి ఆ తర్వాతనే కాటాలు వేస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ల ప్రకారం ధాన్యం ఉన్నప్పుడే కాటాలు వేసిన తర్వాతే కోత లు ఎందుకన్న రైతుల ప్రశ్నకు సమాధానం చెప్పేవారు కరువయ్యారు. అధికారుల ఉదాసీనత రైతుల పాలిట శాపంగా మారింది. మిల్లర్లు తాము నోటికి వచ్చిందే అన్నట్లుగా కోత విధిస్తున్నారు. క్వింటాకు ఐదు నుంచి 15 కేజీల వరకు కోత విధిస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించ వ చ్చు. మిల్లర్లు విధిస్తున్న కోతల గురించి ఏ అధికారి నోరు మెదపడం లేదు. అధికారులు స్పందించక పోవడంతో రైతు మి ల్లర్ల డిమాండ్‌కు తల వంచక తప్పనిస్థితి ఏర్పడింది.

**అకాల వర్షాలు :** గడిచిన 10 రోజులుగా ప్రతి రోజు ఏదో ఒక చోట ఏదో ఒక సమయంలో వర్షం పడుతూనే ఉంది. ధాన్యం తడవకుండా చేసేందుకు రైతులు నానా ఇబ్బందులుపడుతున్నారు ఈదురు గాలులు, వర్షంతో ప్రతి రోజు రైతు కు తిప్పలు తప్పటం లేదు. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కొనుగోళ్లు వే గవంతం చేయండి అన్న ప్రకటనలకు పరిమితం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. పండించటమే శాపంగా మారిందన్న రైతు ఆవేదనకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉంది.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.9, చార్మినార్ జోన్.
GHMC
NIT No.05/EE,Div.NO.9/GHMC/24-25 షార్ట్ టెండర్ నోటీసు తేది: 01.05.2025
**పని వివరణ:** నిర్వహణ పనులు (02) నెం.లు, **అంచనా విలువ:** రూ.72.20లక్షలు, **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం: ప్రారంభ తేది:** 01.05.2025న సా.05.00గం.ల నుండి, **స్వీకరణకు ఆఖరి తేది & సమయం:** 02.05.2025న సా.05.00గం.ల వరకు. **అధికారి పేరు & చిరునామా:** శ్రీ జి.హరి కిషోర్, సెల్: 9849906768.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-9, సిఆర్‌జెడ్, జిహెచ్‌ఎంసి.
DIPR R.O. No. : 1201-PP/CL/ADVT/1/2025-26, Date: 02-05-2025

**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
టెండర్ నోటీస్ నెం.01/2025-26 (పత్రిక ప్రకటన)
టిజిఎస్‌పిడిసిఎల్ టెండర్లను ఆహ్వానిస్తున్నది మరియు హబ్సిగూడ సర్కిల్‌లో వివిధ ఎలక్ట్రికల్ పనుల కొరకు (Tender Spec.No. 06/2024-25, OKSR-01/2025-26 & 01/2025-26) అనుభవం కలిగిన వివిధ కాంట్రాక్టర్ల నుండి ఆహ్వానించడమైనది. మరిన్ని వివరాలకు దయచేసి www.tgsouthernpower.comలో చూడవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, హబ్సిగూడ సర్కిల్.
DIPR R.O. No. : 1256-PP/CL/ADVT/1/2025-26, Date: 02-05-2025

ప్రజాపక్షం
శనివారం, మే 03

# కొత్త సిఎస్‌కు సవాళ్ళు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన సుమారు 15 మాసాల తరువాత పాలనా యంత్రాంగంలో కొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆయన బాధ్యతలు స్వీకరించేనాటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్న శాంతి కుమారిని మార్చలేదు. కీలక స్థానాలలో సైతం పాత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారులే కొనసాగుతున్నారు. గత నెలాఖరులో పదవీ విరమణ పొందిన శాంతికుమారి స్థానంలో ప్రభుత్వ కొత్త ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆయన ఏప్రిల్ 30న రాష్ట్రానికి ఏడవ సిఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు. రామకృష్ణారావుకు బాధ్యతలు అప్పగించే సమయంలోనే పలువురు సీనియర్ ఐఎఎస్ అధికారుల స్థాన చలనం, ముఖ్యమంత్రి కార్యాలయంలోనూ పలు మార్పులు చోటు చేసుకున్నాయి. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వం నూతన సిఎస్‌కు వెసులుబాటు కల్పించడంతో పాటు, ముఖ్యమంత్రి తనదైన ముద్ర వేయడంలో భాగంగా తీసుకున్నవే.

రామకృష్ణారావు 1991వ బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఎఎస్ అధికారి. వివిధ హోదాల్లో కీలక ప్రభుత్వ శాఖల బాధ్యతలు నిర్వహించి సమర్థునిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి దశాబ్దానికిపైగా ఆర్థిక శాఖాధిపతిగా క్లిష్టపరిస్థితుల నడుమ దీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల ఆనుపానులుపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో రెండు ఓటాన్ అకౌంట్‌లు సహా, 14 బడ్జెట్‌ల రూపకల్పన వెనుక ఉన్న అపార అనుభవం ఆయన సొంతం. తెలంగాణ ఏర్పడిన వెంటనే శైశవ దశ నుంచి దేశంలోనే ఉత్తమ ఆర్థికాభివృద్ధి సాధించిన రాష్ట్రాలలో తొలి స్థానాలలో నిలవడం, అనేక పరామితులలో ముందుండడం వెనుక రామకృష్ణారావు కృషి విస్మరించరానిది. చిరుమందహాసంతో అందరితో కలగలుపుగా ఉండే మృదుస్వభావి. ఆయన పుస్తకప్రియుడు, స్నేహశీలి. అన్నిటికి మించి రాష్ట్ర పరిపాలన రథసారథుల మనసెరిగి బడ్జెట్‌లు తయారుచేయటంలో దిట్ట. వారి ప్రాధమ్యాలు, ఆలోచనలు, హామీలకు అనుగుణంగా వనరులను సమకూర్చడం, నిధులను కేటాయించటంలో అందెవేసిన చేయి. అదే సమయంలో నిర్ణయాలు ఎవరివైనప్పటికీ ఆయన హయాంలోనే రుణ భారం భారీ మొత్తానికి చేరుకుంది.

వారసత్వంగా వచ్చిన సుమారు రూ.లక్షల కోట్ల బడ్జెట్, బడ్జెటేతర, అప్పులతో బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం కత్తుల వంతెనపై సవారి చేసే పరిస్థితి దాపురించింది. ఇప్పటికే గత ప్రభుత్వం 20–30 ఏళ్ళ కాలంపాటు చెల్లింపులకు, సరిపడ చేసిన అప్పుల భవిష్యత్తు చెల్లింపులు వెంటాడుతుండగా, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు నిధుల కొరత వేధిస్తున్నది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షం నిధుల సమీకరణ అవకాశాలకు మొకాలడ్డుతోంది. ఇంతటి సంక్లిష్ట పరిస్థితుల మధ్య ఇప్పటి వరకు ఆర్థిక విభాగానికి ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన రామకృష్ణారావుకు మొత్తం పరిపాలన యంత్రాంగానికి నేతృత్వం వహించే అవకాశం దక్కింది. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్ళతో పాటు, కరోనా సంకటకాలంలో ఎదురైన ఊహకు అందని ఆర్థిక సవాళ్ళను ఒడుపుగా అధిగమించిన అనుభవం ఆయనకు ఉంది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమన ఛాయలు గాఢమవుతున్నాయి. రాష్ట్ర స్వంత ఆర్థిక వనరులలో ప్రధానంగా ఆధారపడిన వాటిలో ఒకటైన భూముల వేలంపై రియల్ ఎస్టేట్ స్తబ్దత ముంగటి కాళ్ళకు బంధం వేస్తున్నది. ఇలాంటి వేళలో రామకృష్ణారావు అనుభవంపై విశ్వాసం ఉంచి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడంతో పాటు, రుణభారాన్ని సమన్వయం చేసుకుంటూ వనరులను సమీకరించడం, ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించడంతో పాటు పాలనా యంత్రాంగంపై గత ప్రభుత్వ ముద్రను తొలగించడం ఆయన ముందున్న ముఖ్యమైన సవాళ్ళు.

# యువత పాలిట శాపంగా నిరుద్యోగభూతం



కల్లూరు ధర్మేంద్ర
ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి
9705309583

నేడు దేశవ్యాప్తంగా యువత అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ ఉన్నారు. ప్రధానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో ఉపాధి రంగానికి కేటాయించాల్సిన నిధుల మంజూరులో అలసత్వం వహించింది. యువజన రంగానికి దేశ స్థూల ఉత్పత్తిలో కొద్ది పాటి నిధులను మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారు.మే 3వ తేదీన అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనే లక్ష్యంగా దేశంలోని కోట్లాది మంది యువత పక్షాన నిలబడి పోరాటాలకు సన్నద్ధం అవుతున్నది. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం కారణంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలను ఈ వ్యాసంలో ప్రస్తావించడం జరిగింది.

శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవించిన విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా యువతను, విజ్ఞానవంతులను చేసి సమాజాభివృద్ధిలో భాగస్వాములను చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయి. పర్యవసానంగా నిరుద్యోగ భూతం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నది. పోటీలో నిలవాలి, నిలదొక్కుకోవాలి, విజయం సాధించాలి. మార్కెట్ ఎకానమీ‘, సరళీకృత ఆర్థిక విధానాల వంటి తియ్యటి మాటలు వినడానికి బాగానే వున్నాయి. ఆచరణలో దోపిడీదారులకు ఇబ్బడిముబ్బడిగా సంపదను పోగేసి పెడుతున్నాయి. నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అంతరాలు, నిరాశ, నిస్పృహలు పెరిగిపోతున్నాయి. అవినీతి, అక్రమ సంపాదనకు అడ్డుకట్ట వేయడంలో రాజ్యాంగ చట్టం విఫలమయింది.

భారతదేశంలో నివసిస్తున్న ప్రతి పౌరుడికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుంది. విద్యార్హతలకు తగ్గ ఉపాధి అవకాశాలు లేక మన దేశంలో రోజు రోజుకు నిరుద్యోగం పెరిగింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి సంస్థ ఇటీవల ప్రకటించిన ఆర్థిక గణాంకాల ప్రకారం దేశంలో నిరుద్యోగ శాతం గతంలో 4.8% ఉండగా, నేడు 23.7% శాతానికి పెరిగింది. దీని మూలంగా భారతదేశంలో ఉపాధి లేని యువత నిరుద్యోగ సైన్యంగా మారుతున్నారు. 2016–2025 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా నిరుద్యోగ రేటు క్షీణించింది. కరోనా మహమ్మారితో విలవిల్లాడి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న మన దేశంలో నిరుద్యోగం పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యలో నాణ్యత ప్రమాణాలు తగ్గడం, యువతలో నైపుణ్యాలు కరువు, పని చేసే ప్రాంతాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అత్యధికంగా వినియోగించడం వంటివన్నీ నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్నాయి. మరి కొంత మంది యువత చిన్నా చితక ఉద్యోగాలు చేయలేక వదులుకొని వెళ్ళిపోవడం కూడా నిరుద్యోగం పెరిగిపోవడానికి కారణంగా మారింది. కేంద్ర ప్రభుత్వాలు సమగ్ర యువజన విధానం ద్వారా నిర్దిష్టమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువతకు కల్పించాలి.

11 ఏండ్ల క్రితం 2014 మే 28న కేంద్రంలో మోడీ సర్కారు గద్దెనెక్కిన తర్వాత 42 శాతం నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. 18 నుంచి 25 ఏండ్ల యువత 50 శాతం ఉన్నారు. కోవిడ్ కు ముందు 25 కోట్ల మంది నిరుద్యోగులు ఉండగా కోవిడ్ తర్వాత ఆ సంఖ్య 45 కోట్లకు చేరింది. ఒక వైపు మోడి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన దాఖలాలు లేవు. ఉద్యోగాలు ఇవ్వరు ఉపాధి చూపించరని యువత ప్రశ్నిస్తున్నారు. కేంద్రంలోని 245 ప్రభుత్వరంగ సంస్థల్లో 15 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీకి మాత్రం శ్రీకారం చుట్టలేదు. 72 కేంద్ర మంత్రిత్వ శాఖల్లో 8 లక్షల 72 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రక్షణ రంగంలో 2.27 లక్షలు, పోస్టల్ శాఖల్లో 90 వేలు, హెూంశాఖల్లో 1.28 వేలు, రెవిన్యూ శాఖల్లో 76 వేల 327, సైన్సు & టెక్నాలజీలో 8,227, గనుల శాఖలో 6,925, జలవనరుల శాఖలో 4,557, కుటుంబం ఆరోగ్య శాఖలో 21,003, పోస్టులు, 1,672 ఐ.ఎ.ఎస్. పోస్టులు, 1,452 ఐ.పి.యస్. పోస్టులు, మరో 3వేలు సివిల్ సర్వీసెస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సాయుధ బలాల్లో 1,22,555, గ్రామీణ డాక్ సేవల్లో 73,452, ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 41,177, ప్రభుత్వరంగ సంస్థలు కార్పొరేషన్లలో 1,86,



000 వేలు, కేంద్ర విశ్వవిద్యాలయాల్లో 10368, ఐఐటిల్లో 3,876, జె.ఎన్.యుల్లో 3,978, దిగువ కోర్టుల్లో 5,133, హైకోర్టు జడ్జి పోస్టులు 404, ఆరోగ్య శాఖల్లో 60 వేలు, విశ్వవిద్యాలయాల అసిస్టెంట్ ప్రొఫెసర్ 6,535. ఖాళీ పోస్టులు భర్తీకి నోచుకోనడంలేదు. ఉపాధి, ఉద్యోగం కోసం యువత పిడికిలి బిగించి పోరాటం సాగించాల్సి ఉంది.

### ప్రభుత్వం ఏం చేస్తోంది ?

నిరుద్యోగం కట్టడికి కేంద్ర ప్రభుత్వం 2023 చివరి నాటికి ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. రక్షణరంగంలో నాలుగేళ్ల పాటు కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేయడానికి ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకం నిరుద్యోగాన్ని కట్టడి చేయడానికేనని ప్రభుత్వం చెబుతోంది. నాలుగేళ్ల తర్వాత ప్రైవేటురంగంలో పని చేయడానికి నిపుణులైన కార్మికులు లభిస్తారన్నది కేంద్రం వాదనగా ఉంది. రవాణా రంగంలో ఊబర్, ఓలా, ఆతిథ్య రంగంలో ఇంటికి ఫుడ్ డెలివరీ చేసే స్విగ్గి, జోమాటో సర్వీసులతో లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినప్పటికీ తయారీ రంగం, మౌలికసదుపాయాల కల్పన ద్వారా ఉపాధి అవకాశాల్ని పెంచాల్సిన అవసరం ఉంది.

అవినీతిని రూపుమాపుతాననీ, నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తాననీ, నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన మోడీ.. బడా వ్యాపారవేత్తలు, కార్పొరేట్లకు దాసోహమయ్యారు. వారికి అనుకూలంగా చట్టాలు తేవటం, సవరణలు చేయటం, పాలసీలు ప్రవేశపెట్టటం చేస్తున్నారు. భారత్‌లో ఆదాయం, సంపదల్లో అసమానతలు ప్రపంచంలోనే అత్యధికం. ఇది బ్రెజిల్, దక్షిణాఫ్రికా, యూఎస్ కంటే అధ్వాన్నంగా ఉన్నదని ప్రపంచ అసమానత ల్యాబ్ (డబ్ల్యూఐఎల్)కొత్త అధ్యయనం వెల్లడించింది. ఇటీవల ప్రచురితమైన ‘ది రైజ్ ఆఫ్ ది బిలియనీర్ రాజ్’లోని పరిశోధన దేశంలో ఆదాయ అసమానత వాస్తవానికి బ్రిటిష్ వలస పాలనలో ఉన్నదానికంటే దారుణంగా ఉన్నదని బహిర్గతం అయింది. భారత్‌లో పెరుగుతున్న సంపద అంతరం రాజకీయంగా చర్చకు దారి తీసింది. 1930లలో చాలావరకు బ్రిటిష్ వారు భారతదేశాన్ని పాలించినప్పుడు ధనవంతులైన 1 శాతం మంది... జాతీయ ఆదాయంలో కేవలం 20 శాతం కంటే ఎక్కువ మాత్రమే కలిగి ఉన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఆ వాటా పడిపోయింది. 1940లలో అది సుమారుగా 10 శాతానికి చేరుకున్నది.1947లో భారత్ స్వాతంత్ర్యం పొందినప్పుడు అది దాదాపు 12.5 శాతానికి చేరుకున్నది. ఇది 1960ల చివరి వరకు అలాగే కొనసాగింది. అప్పటి ప్రభుత్వాలు భారత్‌లో కొంతమేర సామాజిక న్యాయం ఎత్తుగడలను అమలు చేయటంతో ఆర్థిక పరిస్థితులు కుదుటపడ్డాయి. జాతీయ ఆదాయంలో టాప్ 1 శాతం మంది ధనికుల వాటా 1982 నాటికి దాదాపు ఆరు శాతానికి పడిపోయింది.

1991లో భారత్ తన ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయటంతో పరిస్థితులు మారడం ప్రారంభించాయి. 2000 ఏడాది చివరికి టాప్ 1 శాతం మంది.. భారతదేశ ఆదాయంలో 8 శాతానికి పైగా కలిగి ఉన్నారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చేసరికి 20 శాతం దాటటం గమనార్హం. 2025 నాటికి, ఇది అధికంగా 32 శాతానికి చేరుకున్నది. ఈ గణాంకాలు.. మోదీ సర్కారు సంపన్నుల కోసం ఎంత కష్టపడుతున్నదోనన్న దృగ్విషయాన్ని వెల్లడిస్తున్నది. పేదలు, మధ్య తరగతి పట్ల ప్రభుత్వానికి ఉన్న ఉదాసీన వైఖరిని స్పష్టం చేస్తున్నది. దీంతో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు అగమ్య గోచరంగా మారాయి. నయా ఉదారవాద విధానంలో నిరుద్యోగాన్ని పరిష్కరించే మార్గాలు అంటూ ఏవీ లేవు. పెట్టుబడిదారులు నిరుద్యోగాన్ని పరిష్కరించే బాధ్యత తమది అని ఎప్పటికీ అనుకోరు. ప్రభుత్వం పూనుకుని ఆ బాధ్యతను తీసుకోవాలి. అలా జరగాలంటే ముందు ఈ నయా ఉదారవాద విధానాలనుండి విడగొట్టుకోవాలి. అప్పుడే శ్రామిక ప్రజలకు ఏ ప్రభుత్వమైనా తోడుగా నిలవగలుగుతుంది.


# మామిడి మాయాజాలం - ఆరోగ్యానికి ముప్పు

వేసవికాలం రాగానే పండ్ల మార్కెట్లు రంగురంగుల మామిడి పండ్లతో కళకళలాడుతుంటాయి. ‘పండ్లలో రారాజు’ అని ముద్దుగా పిలుచుకునే ఈ పండుకోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, ఈ మధ్యకాలంలో ‘అంతా మాయాబజార్’అన్న చందంగా, సహజ సిద్ధంగా కాకుం డా కృత్రిమ పద్ధతుల్లో మామిడి పండ్లను త్వరగా పండించేస్తున్నారు. ఇలాంటి ‘పైపూత లు’ పూసిన పండ్ల వల్ల ప్రజల ఆరోగ్యం ‘ఆగం’ అవుతోందని ఆరోగ్య నిపుణులు గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో, మామిడి పండ్ల ను కృత్రిమంగా ఎలా పండిస్తున్నారు, వాటివల్ల కలిగే నష్టాలేమిటి, వాటిని ఎలా గుర్తించాలి, ఈ విషయంలో చట్టాలు ఏం చెబుతున్నాయి, అధికారు లు తీసుకుంటున్న చర్యలు ఏమిటో విశ్లేషిద్దాం.

**అధికోత్పత్తి రాష్ట్రాలివే!**

భారతదేశంలో మామిడి పండ్ల ఉత్పత్తి ‘ఏటికేడాది గాలివాటం’ లా ఉంటుంది కానీ సగటున చూస్తే మాత్రం రెండుకోట్ల టన్నుల పైనే ‘పంట పండుతుంది’. ఇక రాష్ట్రాల విషయానికొస్తే, ఉత్తరప్రదేశ్ ‘తలమానికంగా’ మొదటిస్థానంలో నిలుస్తుంది. దేశంలో పండే ప్రతి నాలుగు మామిళ్లలో ఒకటి అక్కడ ‘పచ్చగా కళకళలాడుతూ’ ఉంటుంది. మాలిహాబాద్, లక్నో, సహరాన్‌పూర్ ప్రాంతాల మామిడికైతే ‘నోరూరని వారుండరు’..ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ‘రెండవ స్థానంలో తనదైన ముద్ర’ వేస్తుంది. కోస్తా జిల్లాల్లో మామిడి సాగు ‘పువ్వుల్లో తేనె’ లా విస్తరించి ఉంటుంది. బంగానపల్లి, నీలం, తోతాపురి వంటి రకాలు ఇక్కడ ‘పలుకుబడి’ కలిగినవి. కర్ణాటక కూడా ‘ఏమీ తక్కువ తినలేదు’ అంటోంది. కోలార్, బెంగళూరు ప్రాంతాల్లో అల్ఫోన్సో వంటి రకాలు ‘పండగ చేసుకుంటాయి’. బీహార్ కూడా ‘తానూ ఉన్నానంటూ’ తన ఉనికిని చాటుకుంటుంది. గంగా మైదానంలో రకరకాల మామిళ్లు ‘గుబాళిస్తాయి’. తెలంగాణ కూడా మామిడి ఉత్పత్తిలో ‘పోటీ పడుతోంది’. నల్లగొండ, ఖమ్మం ప్రాంతాల్లో మామిడి తోటలు ‘కనుచూపు మేర’ కనిపిస్తా యి. తమిళనాడులో నీలం, ఇతర రకాలు ‘స్థానికంగా పేరు’ తెచ్చుకున్నాయి. ఇక గుజరాత్ కేసర్ మామిడికి ‘చిరునామా’ లాంటిది. భావ్‌నగర్, సూరత్ ప్రాంతాల్లో దీని ‘హవా’ నడుస్తుంది. మహారాష్ట్రలో రత్నగిరి అల్ఫోన్సో ‘ఒక బ్రాండ్ అయినప్పటికీ, ఉత్పత్తిలో మాత్రం మిగతావారికంటే కాస్త ‘వెనుకడుగు’ వేస్తుంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు కూడా ‘తమ వంతు’ మామిడిని పండిస్తాయి. ఇలా ఈ రాష్ట్రాలన్నీ కలిసి భారతదేశ మామిడి ఉత్పత్తిని ‘తారాస్థాయికి’ చేరుస్తాయి. అయితే, వాతావరణం ‘ఒక్కోసారి ఒక్కోలా’ ఉండటం వల్ల ఈ స్థానాల్లో కాస్త ‘మార్పులు చేర్పులు’ జరుగుతుంటాయి.






**‘నిగనిగల’ నిజాలివే !**

మామిడి కాయలను ‘నిమిషాల్లో నిప్పులు కక్కేలా’ పండించడానికి వ్యాపారులు ఎక్కువగా వాడుతున్న రసాయనం కార్బయిడ్. దీనినే కాల్షియం కార్బయిడ్ అని కూడా అంటారు. ఇది చూడటానికి తెల్లగా లేదా బూడిద రంగులో ఉంటుంది. ఈ కార్బయిడ్‌ను మామిడికాయల మధ్యలో పెట్టి నీళ్లు చల్లితే చాలు, ‘అగ్గి రాజుకున్నట్టు’ ఎసిటిలీన్ అనే వాయువు విడుదలవుతుంది. ఇది సహజంగా పండ్లు పండడానికి కారణమయ్యే ఇథిలీన్ వాయువును పోలి ఉన్నప్పటికీ, ‘అసలు సిసలైనది కాదండోయ్ బాబూ’. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు ‘దారి చూపిస్తుంది’.

కొంతమంది వ్యాపారులు ‘తక్కువ ఖర్చు ఎక్కువ లాభం’ అనే సూత్రంతో నిషేధిత రసాయనమైన ఇథిఫోన్‌ను కూడా అధిక మోతాదులో వాడుతున్నారు. ఈ రసాయనాన్ని మామిడి పండ్లు మగ్గేందుకు ప్రత్యక్షంగా ఉపయోగించడానికి అనుమతి లేదు. ఇది కూడా ఇథిలీన్‌ను విడుదల చేస్తుంది, కానీ దీని అధిక వినియోగం పండ్ల నాణ్యతను ‘మట్టి కొట్టే లా’ చేస్తుంది. ఆరోగ్యానికి ‘చేటు చేస్తుంది’. భారతదేశంలో పండ్లను సహజంగా పండించడానికి అనుమతించిన ఏకైక ‘అస్త్రం’ ఇథిలీన్ గ్యాస్. కాల్షియం కార్బయిడ్ వంటి ప్రమాదకర రసాయనాల వాడకాన్ని నివారించడానికి ఇథిలీన్ ఆధారిత పద్ధతులను అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ఇది సహజమైన హార్మోన్, ఆరోగ్యానికి ‘ఏమీ కాదు’. కానీ కార్బయిడ్ ఇథిఫోన్ వంటి వాటి వాడకం ‘ఖచ్చితంగా నేరం’. ఇథిలీన్ గ్యాస్‌ను మాత్రమే సురక్షితమైన పద్ధతిగా అనుమతించారు.

**‘కపట నాటకం’ గుర్తించేదెలా ?**

‘చూపుడు వేలితో గుచ్చితే కానీ నిజం తెలియదు’ అన్నట్లు కొన్ని గుర్తులు ఉన్నాయి. సహజంగా పండిన పండ్లు ‘ఒక్కలాంటి రంగు కాదు’ అక్కడక్కడ కొద్దిగా ఆకుపచ్చగా ఉంటాయి. కృత్రిమంగా పండించినవి మాత్రం ‘మెరుగు పెట్టినట్టు’ ఒకే రంగులో మెరిసిపోతుంటాయి. సహజ పండ్లకు ‘నోరూరించే’ తీయటి వాసన ఉంటుంది, కానీ కృత్రిమ పండ్లకు ఉన్నంత వాస న ఉండదు లేదా రసాయనాల ‘ముక్కు చీదుకునే’ వాసన వస్తుంది. సహజ పండ్లు మెత్తగా ఉంటే, కృత్రిమ పండ్లు పైకి మెత్తగా ఉన్నా లోపల ‘రాయిలా’ గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటి పై నల్లటి మచ్చలు కూడా కనిపిస్తాయి. రుచిలో కూడా తేడా ఉంటుంది, సహజ పండ్లు పూర్తిగా తియ్యగా ఉంటే, వీటికి రుచి అంతగా ఉండదు లేదా పుల్లగా అనిపించవచ్చు.

అధికారులు మార్కెట్లలో తనిఖీలు చేస్తూ, అనుమానాస్పద నమూనాలను ల్యాబ్‌లకు పంపి నిజం నిగ్గు తేలుస్తుంటారు. ఉల్లంఘించిన వ్యాపారులపై జరిమానాలు, లైసెన్సులు రద్దు వంటి చర్యలు తీసుకుంటూ ఉంటారు.

**రసాయనాలు తొలగింపు సాధ్యమా!**

ఒకవేళ మీరు పొరపాటున ఇలాంటి పండ్లను కొంటే, ‘చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం’ అన్నట్లు కాకుండా, వాటిపై ఉండే రసాయనాలను కొంతవరకు తగ్గించడానికి కొన్ని ‘చిట్కాలు’ ఉన్నాయి. నీటితో బాగా కడగడం, ఉప్పు నీటిలో వెనిగర్ లేదా బేకింగ్ సోడా ద్రావణంలో నానబెట్టడం వల్ల ఉపరితలంపై ఉండే రసాయనాలు కొంత వరకు ‘పారిపోతా యి’. కానీ పూర్తిగా తొలగించలేమని గుర్తుంచుకోండి. అనుమానం ఉంటే ‘దూరంగా ఉంటేమంచిది’.

చివరగా చెప్పేది ఒక్కటే. కృత్రిమంగా పండించిన పండ్లు ఆరోగ్యానికి ‘పెను భూతం’. సహజంగా పండిన వాటిని ఎంచుకోవడం లేదా విశ్వసనీయమైన చోటకొనడం ‘శ్రేయస్కరం’. అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో సరైన అవగాహన పెరగాలి. అనుమానం ఉంటే కొనకండి, తింటే తగిన జాగ్రత్తలు తీసుకోండి. ‘ఆరోగ్యమే మహాభాగ్యం’ కదా!

జనక మోహన రావు దుంగ
8247045230

# కార్పొరేట్ దిగ్గజాల కొమ్ములు వంచిన ఈయూ

ప్రపంచంలో కొన్ని సంవత్సరాలుగా ఓ అవాంఛనీ య పరిస్థితులు తలెత్తాయి. కొన్ని కార్పొరేట్ దిగ్గజ సంస్థలు, ఆయా దేశాల్లో ప్రభుత్వాల నుండి అనేక రాయితీలు పొందుతున్నాయి. కొద్ది కాలంలోనే అవి లక్షల కోట్ల డాలర్లకు పడగలెత్తాయి. అయితే ఈ కార్పొరేట్ సంస్థలు ఆ ప్రభుత్వ చట్టాలకు లోబడాల్సి ఉంటుంది. నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఈ కార్పొరేట్ శక్తులు ఆర్థికంగా, రాజకీయంగా బలపడి చివరికు ఆ ప్రభుత్వాలనే శాసించే స్థితికి చేరుకున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో అమెరికా టెక్ దిగ్గజాలైన యాపిల్, మెటా (ఫేస్‌బుక్)లపై డిజిటల్ మార్కెటింగ్ చట్టం (డిఎంఎ) ఉల్లంఘన కారణంగా యూరోపియన్ యూనియన్ (ఈయూ) భారీగా జరిమానాలు విధించింది. కొంత ధైర్యాన్ని చూపినట్టు చెప్పాలి. యాపిల్‌పై 570 మిలియన్ డాలర్లు (రూ.4,868 కోట్లకు పైగా) జరిమానా విధించగా, మెటాపై దాదాపు 230 మిలియన్ డాలర్లు (రూ.1,965 కోట్లు) జరిమానా విధించింది. వచ్చే జూన్ చివరి నాటికి యాపిల్ తన యాప్ స్టోర్ నిబంధనలను ఈయూ చట్టాలకు అనుగుణంగా వెంటనే మార్చకపోతే ప్రతి రోజు వారీగా జరిమానాలు పడతాయని ఈయూ హెచ్చరించింది. గత సంవత్సరం నోటీసులు అందిన తర్వాత మెటా యాప్ స్టోర్‌లో మార్పులు చేసినందు న, పాత తప్పులకు మాత్రమే ఇది జరిమానా విధించింది. అయితే, ఈయూ తమపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని యాపిల్, మెటా ఆరోపించాయి. వాస్తవానికి, ఈ జరిమానాలు కూడా తక్కువగానే ఉన్నాయని యూరప్ ప్రజల్లో భావన ఉంది.

గత సంవత్సరం, మ్యూజిక్ స్ట్రీమింగ్ రంగంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు యాపిల్‌పై 2.05 బిలియన్ డాలర్లు (రూ.17,500 కోట్లకు పైగా), మెటాపై 900 మిలియన్ డాలర్లు (రూ. 7,685 కోట్లు) జరిమానాలు విధించనున్నట్లు ఈయూ ప్రకటించింది. సంస్థల వివరణలు పరిశీలించిన తరువాతే తుది తీర్పు వెలువరించింది. అయినప్పటికీ, ఈ తీర్పును అన్యాయంగా అభివర్ణిస్తూ కంపెనీలు భూమి ఆకాశం కంపించేలా గగ్గోలు పెడుతున్నాయి.

ప్రస్తుత గ్లోబల్ పరిస్థితుల్లో ఈ స్థాయి జరిమానాలు విధించడానికి కొంత ధైర్యం కావాల్సి ఉంది. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అమెరికాతోపాటు ప్రపంచం మొత్తంగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికన్ కంపెనీలకు అడ్డు వచ్చేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరిస్తున్నాడు. ఫిబ్రవరిలో ప్యారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఈయూపై బహిరంగ విమర్శలు చేశారు. డిఎంఎ, డిజిటల్ సర్వీసెస్ చట్టం (డిఎస్ఎ) వంటి చట్టాలు భారీ సంస్థల అభివృద్ధికి అడ్డుగా మారుతున్నాయని, యూరప్ ఎక్కువ నియంత్రణలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నదని వాన్స్ ఆరోపించారు. జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జిడిపిఆర్) పైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ యూరపియన్ నియంత్రణలు వ్యాపార విస్తరణకు, లాభదాయకతకు అడ్డుగా ఉన్నాయని అమెరికన్ కంపెనీలు గవర్నమెంట్‌కు ఫిర్యాదులు చేస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో ఈయూ తాజా నిర్ణయం యొక్క నేపథ్యం స్పష్టంగా కనిపిస్తుంది.

అమెరికా తన భారీ కార్పొరేట్ సంస్థలను ప్రేమించుకోవచ్చు. కానీ ఇతర దేశాలలో ఆ కంపెనీలు ప్రజలను దోచుకుంటున్నా, ప్రజాధనం పీల్చి పిప్పి చేస్తున్నా ఎవరూ ప్రశ్నించకూడదని అనడం భావ్యం కాదు. యాపిల్ యాప్ స్టోర్‌లో మ్యూజిక్ యాప్స్ తదితర అంశాలకు అధిక ధరలు వసూలు చేస్తున్నట్టు భావించిన వినియోగదారులు ప్రత్యక్షం గా కొనుగోలు చేయగల మార్గాన్ని బహిర్గతం చేయకుండా అభివృద్ధికి దారులను నిరోధిస్తోంది. మరోవైపు, మెటా తన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ యాప్స్ ఉపయోగించాలంటే వ్యక్తిగత డేటాను ఉపయోగించేందుకు అనుమతి ఇవ్వాలని వినియోగదారులపై ఒత్తిడి తెస్తోంది. అంగీకరించని వారికి యాప్‌లో కమర్షియల్ ప్రకటనలు చూపించడం, లేదంటే... నెలవారీ చందా డిమాండ్ చేస్తూంది. ఆధునిక సాంకేతిక యుగంలో, భారీ సంస్థలు ప్రజలను తమ మీద ఆధారపడేలా చేసి, డబ్బు చెల్లించాలా లేక చనిపోవాలా అన్నట్టుగా ప్రవర్తిస్తున్నాయి.

ఇలాంటి సమయంలో డిజిటల్ మార్కెటింగ్ చట్టం గట్టి హెచ్చరికలు ఇచ్చింది. సంస్థలు నిబంధన లు ఉల్లంఘిస్తే వారి గ్లోబల్ టర్నోవర్‌లో 10 శాతం జరిమానాగా, పునరావృతం అయితే 20 శాతం జరిమానాగా విధించాలని ఈ చట్టం స్పష్టం చేస్తోంది. ట్రంప్ కోపాన్ని ఎదిరించి, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను గౌరవించడం మధ్య సమతుల్యత సాధించేందుకు యూరోపియన్ యూనియన్ ప్రయత్నిస్తోంది. ప్రజలకూ చర్యలు తీసుకుంటున్నట్లు చూపించాలనుకుంటోంది. అయినా, ఈయూ మనకంటే మెరుగ్గానే ఉంది.

భారత్‌లో కార్పొరేట్ అరాచకాలను నియంత్రించాల్సిన పోటీ సంఘం (సీసీఐ) పెద్దగా గట్టి చర్యలు తీసుకోలేకపోతోంది. గూగుల్ మీద కొన్ని చర్యలు తీసుకున్నా, అది సరిపోదు. ప్రభుత్వా లు వినియోగదారుల హక్కులను, స్థానిక పరిశ్రమలను కాపాడే విధంగా కఠినమైన చట్టాలు తీసుకురావాలి. అస్వస్థ వ్యాపార ధోరణులపై గట్టి చర్యలు తీసుకోవాలి. కంపెనీలు భారీ లాభాలను కొల్లగొట్టి ప్రభుత్వాలను కూడా ప్రభావితం చేసే స్థాయికి చేరడం ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. అందుకే, యూరోపియన్ యూనియన్ చర్యలకు అంతా స్వాగతం పలకాలి.

డా. కోలాహలం రామ్ కిశోర్
49849328496

# కాప్రా మల్కాజిగిరి కవుల వేదిక కార్మిక దినోత్సవం

01.05.2025వ తేదీ గురువారం కాప్రా మల్కాజగిరి కవుల వేదిక నిర్వహించిన కార్మిక దినోత్సవం, కవిసమ్మేళనం మరియు రాధా కుసుమగారికి బిరుదు ప్రదానం ఆద్యంతం ఆసక్తికరంగా జరిగింది. ముఖ్య అతిథి, మాజీ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ త్రిమూర్తుల గౌరీశంకర్ అమెరికాలో ముందు ప్రారంభమయిన మేడే ఉద్యమాల గురించి వివరించారు. విశిష్ట అతిథి శ్రీ నాళేశ్వరం శంకరం మేడే పుట్టుపూర్వోత్తర విషయాలను వివరించారు. మాజీ పోలీసు అధికారి పెద్దూరి వెంకట దాస్ కార్మిక దినోత్సవ విషయాలను అనుభూతులను తెలియజేశారు. మేడే కార్యక్రమానికి శ్రీ తులసీ వెంకట రమణాచార్య మొదట స్వాగత వచనాలను పలికి అతిథులను వేదిక మీదకు స్వాగతించారు.


సభాధ్యక్షులు శ్రీ మౌనశ్రీ మల్లిక్ అతిథులను, కవులను స్వాగతించి, కార్మిక దినోత్సవ విశేషాలను వివరించి కార్మికులకు, కర్షకులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అష్ట శతాధిక కవిసమ్మేళనాలను నిర్వహించిన తొలి దళితకవి కుసుమ ధర్మన్న మనుమరాలు డాక్టర్ రాధా కుసుమ గారికి కవిసమ్మేళన ప్రవీణ బిరుదును ప్రదానం చేసి, శాలువాలతో సత్కరించి, సన్మానపత్ర పటము సమర్పించి, చదివి వినిపించి అందరినీ సంతసపరిచారు. సమన్వయకర్త దీపక్ న్యాతి రాధా కుసుమ గారిని దుశ్శాలువతో కప్పి సత్కరించారు. పాల్గొన్న కవులందరూ తమ సొంత ఇంటి ఆడపడచుగా భావించి, పూల దండలు వేసి, పుష్పాలు చల్లి విన్నూతనంగా సన్మానించారు. విశిష్టమయిన బిరుదునిచ్చి గౌరవించినందుకుపాల్గొన్న వారందరూ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

కార్మిక కర్షకుల అంశంపై జరిగిన కవిసమ్మేళనమును డాక్టర్ రాధా కుసుమ గారు నిర్వహించారు. మౌనశ్రీ మల్లిక్, రాధా కుసుమ, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, తులసి వెంకట రమణాచార్యులు, పొన్నాల ధనమ్మ, మంత్రిప్రగడ మార్కండేయులు, కోకిల సుజాత, బుక్కపట్నం రమాదేవి, సురేష్, నిమ్మగడ్డ క్రిష్ణ, దుబ్బా భాస్కర రావు, కట్టా శ్యామలాదేవి, నాగరాజు, తైతల అంజయ్య, అవుసలి ఆంజనేయులు, ఆనం ఆశితారెడ్డి, కవిరత్న భారతి, వడ్డేపల్లి నరసింగరావు, అమీనా కలందర్, మేడిసెట్టి వెంకటేశ్వర్లు, డాక్టర్ పులిమి పద్మావతి, కె. విజయకుమార్, మధు, వడ్డేపల్లి విజయలక్ష్మి, గిరిప్రసాద్, లలితా చండి, విజయశ్రీ, దేవి గాయత్రి, చీదెళ్ళ సీతాలక్ష్మి, పరిమి వెంకట సత్యమూర్తి, హరిప్రసాద్, లింగాల శ్రీనివాస్, గొర్రెపాటి శ్రీను, మల్లేశం యాదవ్, మనోహర్, ధనుంజయ్, రమణమూర్తి (శరత్ కవి), శ్రీధర్, గుర్రం సురేష్ భాబు, గుర్రం నిర్మల మొదలు కవులు కార్మిక కర్షకులపై చక్కని కవితలు వినిపించి అందరినీ ఆహ్లాద పరిచారు.

పొన్నాల ధనమ్మ వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది. మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అతిథులు మరియు కవులు నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్.
సమన్వయకర్త, కాప్రా మల్కాజ్‌గిరి కవుల వేదిక
భాగ్యనగరం



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఇంకా చలామణిలోనే రూ.2 వేల నోట్లు

**ముంబై:** పెద్ద నోట్లు రద్దు తర్వాత తీసుకొచ్చిన రూ.2 వేల నోట్లు ఉపసంహరించుకొని దాదాపు రెండేళ్లవుతున్నా... రూ.6266 కోట్ల విలువైన నోట్లు ఇంకా చలామణీలో ఉన్నాయి. ఇప్పటి వరకు 98.24 శాతం నోట్లు వెనక్కి వచ్చాయని, మిగిలినవి ఇంకా రావాల్సి ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. నోట్లు వెనక్కి తీసుకున్నప్పటికీ... అవి ఇంకా చెల్లుబాటు అవుతాయని తెలిపింది. 2023 మే 19న చలామణీలో ఉన్న రూ.2 వేల నోట్లను ఆర్‌బీఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రకటించే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. నోట్ల ఉపసంహరణ తర్వాత 2023 అక్టోబర్ 7 వరకు బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు పౌరులకు ఆర్‌బీఐ అవకాశం కల్పించింది. ఆపై రిజర్వ్ బ్యాంక్‌కు చెందిన 19 ప్రాంతీయ కార్యాలయాల్లో డిపాజిట్ చేసే వెసులుబాటు కల్పిస్తోంది. ఏప్రిల్ 30 నాటికి రూ.6,266 కోట్ల విలువైన నోట్లు ఇంకా వెనక్కి రాలేదని ఆర్‌బీఐ పేర్కొంది. ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు వెళ్లలేని వారు పోస్టాఫీసు సేవలు వినియోగించుకోవాలని సూచించింది. తమ వద్ద ఉన్న నోట్లను ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపిస్తే... అందుకు సమానమైన మొత్తం బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు.

## నావికుల సంఖ్య విషయంలో ప్రపంచంలోనే 'భారత్ టాప్ త్రీ'



విఝింజమ్ అంతర్జాతీయ ఓడరేవును ప్రారంభించిన ప్రధాని మోదీ

రూ.8,867 కోట్ల అంచనా వ్యయంతో 'అదానీ గ్రూప్' నిర్మాణం

ఇది కేరళ, భారతదేశానికి ఆర్థిక స్థిరత్వాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం



**తిరువనంతపురం (కేరళ) :** అత్యంత ప్రతిష్టాత్మకంగా రూ.8,867 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్ వాటర్ మల్టీపర్పస్ సీపోర్టు కేరళ, భారతదేశానికి మంచి ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకువస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేరళ పర్యటనలో పాల్గొన్నారు. తిరువనంతపురం సమీపంలో ఈ విఝింజమ్ అంతర్జాతీయ ఓడరేవు సౌలభ్యం ఏర్పాటు అయ్యింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ ప్రతిపక్ష ఇండియా కూటమికి ఒక స్తంభంగా నిలిన ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పార్టీ తిరువనంతపురం ఎంపి శశిథరూర్ ఈ వేదికపైనే ఉన్నారని, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఫోటో చూసి చాలామందికి 'నిద్రలేకుండా చేస్తుంది' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపక్షంపై వ్యంగాస్త్రాలు సంధించారు. తన ప్రసంగాన్ని తర్జుమా చేసే వ్యక్తి సరిగ్గా చేయలేదని, అయినప్పటికీ 'సందేశం ఎవరికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయింది' అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి చమత్కరిస్తూ మాట్లాడారు. మోదీ దేశంలో జరిగిన అభివృద్ధి వివరాలను తెలియజేస్తూ...నావికుల సంఖ్య విషయంలో ప్రపంచంలోనే భారతదేశం టాప్ త్రీ దేశాల మధ్యన ఉన్నదని, గత 10ఏళ్ల కాలంలో మన రేవుల సామర్థ్యం రెండింతలు పెరిగిందని చెప్పారు. వారి సామర్థ్యం ఎంతగానో మెరుగుపడిందని, అక్కడ టర్న్ అరౌండ్ సమయం 30శాతం తగ్గిందని వెల్లడించారు. రూ.8,800 కోట్ల వ్యయంతో ఈ ఓడరేవును నిర్మించామని చెబుతూ దాని ట్రాన్‌షిప్‌మెంట్ హబ్ కెపాసిటీ సమీప భవిష్యత్తులో 3 రెట్లు పెరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ విఝింజమ్ అంతర్జాతీయ ఓడరేవు పెద్ద కార్గో ఓడలకు వసతి కల్పించేందుకు డిజైన్ చేయబడింది. ఇప్పటివరకు భారతదేశ ట్రాన్‌షిప్‌మెంట్ కార్యకలాపాలు విదేశీ ఓడరేవుల నుంచే నిర్వహించబడ్డాయి. దీనివల్ల దేశానికి పెద్దమొత్తంలో రెవెన్యూ నష్టాలు సంభవించాయని చెప్పారు. కానీ ఇంతకుముందు విదేశాలకు ఖర్చు చేసిన ఈ నిధులు ఇప్పుడు స్వదేశంలోని అభివృద్ధికి వెచ్చిస్తున్నామని, తద్వారా కేరళ, విఝింజమ్ ప్రజలకు నూతన ఆర్థిక అవకాశాలు సృష్టించబడుతున్నాయని ప్రధానమంత్రి తెలియజేశారు. గుజరాత్ రాష్ట్ర ప్రజలు అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీపై అసంతృప్తి వ్యక్త ంచేస్తున్నారని మోదీ చెప్పారు. పశ్చిమ భారత రాష్ట్రానికి చెందిన ఆయన కేరళలో అతిపెద్ద ఓడరేవును నిర్మించారన్న అసంతృప్తి వారిలో ఉన్నదన్నారు. కమ్యునిష్టు ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న వీఎన్.వాసవన్ అదానీ గ్రూప్‌ను సిఫారసు చేయడం దేశంలో సంభవిస్తున్న మార్పులకు నిదర్శనమని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఈ సందర్భంగా భారతదేశానికి ముందు యుగాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారు. భారతదేశం వేల సంవత్సరాలుగాశ్రేయస్సు దిశగా పురోగమిస్తోందని మోదీ వివరించారు. దీనికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తిరువనంతపురం నగరం నుంచి హెలీక్యాప్టర్‌లో పోర్ట్ ఏరియాకు చేరుకున్నారు. గట్టి టోపీ ధరించిఅక్కడ నుంచి ట్రాన్‌షిప్‌మెంట్ హబ్ ఏరియా చుట్టూ కలియతిరిగారు. అనంతరం ఆయన కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకార్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, గౌతమ్ అదానీ, శశిథరూర్‌తో సమక్షంలో ఈ ఓడరేవు మొదటిదశను అధికారికంగా ప్రారంభించారు. విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును అదానీ గ్రూప్‌లో భాగమైన భారతదేశపు అతిపెద్ద ఓడరేవు డెవలపర్ అయిన అదానీ పోర్ట్స్, స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ (ఎపిఎస్ఇజెడ్) ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం కింద అభివృద్ధి చేసింది.

## కుటుంబాలకు, సమాజానికి మార్గనిర్దేశకులు సీనియర్ సిటీజన్లు

రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఉద్బోధ

పెద్దల గౌరవం, ఆరోగ్యాన్ని మనం తప్పకుండా పరిరక్షించుకోవాలి

'ఏజింగ్ విత్ డిగ్నిటీ' కార్యక్రమంలో ముర్ము సందేశం




**న్యూఢిల్లీ :** దేశంలోని వృద్ధ జనాభా గౌరవం, ఆనందం, శ్రేయస్సును నిర్ధారించడానికి సమష్టి బాధ్యత వహించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. శుక్రవారం ఇక్కడి రాష్ట్రపతి భవన్‌లో 'ఏజింగ్ విత్ డిగ్నిటీ' కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము ప్రసంగిస్తూ జ్ఞానం, సంప్రదాయానికి మూలస్తంభాలుగా సీనియర్ సిటీజెన్ల పాత్ర గొప్పదని ప్రస్తుతించారు. భవిష్యత్తు తరాలకు మార్గనిర్దేశం చేయడంలో, సమాజాన్ని చక్కగా తీర్చిదిద్దడంలో సీనియర్ సిటీజన్ల అమూల్యమైన సహకారం వెలకట్టలేనిదన్నారు. మన గతంతో ముఖ్యమైన అనుబంధం కలిగి, మన భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసేవారు సీనియర్ సిటీజన్లు అని కీర్తించారు. పౌరులందరూ మున్ముందు కూడా వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉండాలని, వారి గత అనుభవాల నుంచి నేర్చుకోవాలని రాష్ట్రపతి కోరారు. 'మన పెద్దమనుషులు జ్ఞానం, వివేకం, సంప్రదాయానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. మనం తప్పకుండా వారి గౌరవాన్ని, ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ వారి విధులను షేర్ చేసుకోవాలని ఉద్బోధించారు. వారి ఉనికి, మార్గదర్శకానికి విలువను ఇస్తూ వారితో స్నేహాన్ని గౌరవించండి' అని పౌరులకు విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ (ఎంఎస్‌జెఇ) వృద్ధుల జీవితాలలో గౌరవాన్ని నిర్ధారించే లక్ష్యంతో అనేక చర్యలను ప్రారంభించినందుకు ప్రశంసించారు. ఒక ప్రత్యేక పోర్టల్ సీనియర్ సిటీజన్ల అవసరాలను తీర్చడానికి వన్‌స్టాప్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌గా అభివర్ణిస్తూ వారి అవసరాలకు మద్దతుగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవం మన సంప్రదాయాలలో ఇమిడి ఉంది. చాలా ఇళ్లల్లో పిల్లలు తమ తాతలు, అమ్మమ్మ, నాయనమ్మలతో సంతోషంగా ఉంటారు. వారు తమ తల్లిదండ్రులు చెప్పేదానిని అంగీకరించకున్నా, వారి తాతలు, అమ్మమ్మ, నాయనమ్మలు చెప్పే విషయాలను సంతోషంగా స్వీకరిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము వృద్ధ కుటుంబసభ్యులు అందించే భావోద్వేగ, మానస్థితిని కూడా అంగీకరించారు. పెద్దలు తమ కుటుంబాలు అభివృద్ధిచెందడంచూసినప్పుడు వారిశారీరక, మానసికశ్రేయస్సుకూడా మెరుగుపడుతుందన్నారు. 'పెద్దలు కుటుంబాల భావోద్వేగాలకు మూలస్తంభాలు' అని రాష్ట్రపతి ఉద్ఘాటించారు. వృద్ధులు అభివృద్ధిచెందుతున్న సవాళ్లను ఎదుర్కోవడం పట్ల రాష్ట్రపతి ఆందోళన వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమానికి ముందు రాష్ట్రపతి ఐదుగురు సీనియర్ సిటీజన్లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు తమ జీవిత అనుభవాలను రాష్ట్రపతి ముర్ముతో పంచుకున్నారు. సీనియర్ సిటీజన్ల జీవిత ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పలు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రారంభించిందని, ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, 70ఏళ్ల వయసు పైబడిన వృద్ధుల కోసం ఏడాదికి రూ.5లక్షలు అందించే కార్యక్రమమని వివరించారు. కుటుంబాలు, సమాజానికి అవసరమైన మార్గనిర్దేశం చేయడంలో పెద్దల ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని, వారి ఆరోగ్య సంరక్షణకు ప్రతీ పౌరుడు తగిన జాగ్రత్త వహించాలని ముర్ము నొక్కి చెప్పారు.

## 2 నెలలకు సరిపడే ఆహారాన్ని నిల్వ చేసుకోండి


: పిఒకె ప్రధానిచౌద్రీ అన్వర్ ఉల్ హఖ్



**న్యూఢిల్లీ :** వాస్తవాధీన రేఖ (ఎల్‌ఒసి) వెంబడి ఉండే పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 13 నియోజకవర్గాలలో రెండు నెలలకు సరిపడే ఆహారాన్ని నిలువ ఉంచుకోవాలని ప్రజలకు పిఒకె ప్రధాని చౌద్రీ అన్వర్ ఉల్ హఖ్ సూచించినట్లు వార్తలు వెలువడ్డాయి. స్థానిక అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఆహారం, ఔషధాలు, ఇతర అన్ని కనీస అవసరాల నిమిత్తం రూ. వంద కోట్లతో అత్యవసర నిధిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా, భద్రత కారణాలతో పిఒకెలోని గిల్గిత్,స్కర్దు, ఇతర ఉత్తరాది ప్రాంతాలకు విమానాలను రద్దు చేస్తున్నట్లు పాకిస్తాన్ విమానయాన సంస్థ బుధవారం ప్రకటించినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

## పాక్ దాడి జరిగితే.. ఈశాన్య భారతాన్ని ఆక్రమించాలి

బంగ్లాదేశ్ మాజీ సైనికాధికారి



**గువహాతి:** పాకిస్తాన్‌పై భారత దేశం దాడి చేస్తే ఈశాన్య రాష్ట్రాలను ఆక్రమించుకోవాలని బంగ్లాదేశీ రిటైర్డ్ ఆర్మీ అధికారి, ఆ దేశ మధ్యంతర ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనుస్ సన్నిహితుడు బంగ్లాదేశ్ రైఫిల్స్ మాజీ మేజర్ జనరల్ ఎ.ఎల్.ఎం.ఫజ్లూర్ రహమాన్ అన్నారు. ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో చైనాతో సంయుక్త సైనిక విధానం కోసం బంగ్లాదేశ్ తక్షణమే చర్చలు ప్రారంభించాలని పోస్ట్ చేశారు. రహమాన్‌ను ఒక స్వంతత్ర్య కమిషన్‌లో సభ్యుడిగా మధ్యంతర ప్రభుత్వం నియమించింది. అయితే, ఆయన వ్యాఖ్యలతో ప్రభుత్వానికి సంబంధం లేదని, అవి వ్యక్తిగత హోదాలో చేసినవి అని బంగ్లాదేశ్ ప్రెస్ సెక్రెటరీ షఫీఖ్ ఉల్ ఆలం స్పష్టం చేశారు.

## గాజాకు సహాయ సామాగ్రి తరలిస్తున్న నౌకపై డ్రోన్‌ల దాడి



ఒకే రోజు 43 మంది హతం

**టెల్ అవీవ్ :** గాజాకు సహాయ సామాగ్రిని తీసుకెళ్తున్న 'కన్సైన్' అనే నౌకపై మల్టాకు 26 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లో డ్రోన్ దాడులు జరిగాయి. నౌకలో చెలరేగిన మంటలను అదుపులోకి వచ్చినట్లు షిప్‌మెంట్ కంపెనీ తెలియజేసింది. నౌకలో 12 మంది సిబ్బంది, నలుగురు పౌరులు ఉన్నట్లు మల్టా ప్రభుత్వం తెలిపింది. అయితే వారు నౌక నుంచి బైటకు వచ్చేందుకు నిరాకరించినట్లు చెప్పింది. వారెవ్వరికీ గాయాలు కాలేదని పేర్కొంది. ఈ దాడి ఇజ్రాయెల్ పనే అని ఫ్రీడం ఫ్లొటిల్లా కోవాలేషన్ ఆరోపించిదంఇ. ఈ మేరకు విడుదల చేసిన విడియోలో పేలుడు శబ్దం, మంటలు చెలరేగిన దృశ్యాలు ఉన్నాయి. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించలేదు. మార్చి మాసం ప్రారంభం నుంచి గాజాకు అనిన వైపుల నుంచి ఆమారం, ఔషధాలను దిగుమతి చేసుకునేందుకు వీలులేకుండా ఇజ్రాయెల్ దిగ్బందించింది. సహాయ సామాగ్రిని పంపిస్తున్న సంస్థ ప్రతినిధి చార్జి ఆండ్రియాస్సన్ మాట్లాడుతూ తాను నౌకలో ఉన్న వారితో మాట్లాడానని, వారు రెండు పేలుళ్ళను చూసామని, వాటితో మంటలు చెలరేగినట్లు చెప్పారని వెల్లడించారు. ఇప్పటికే గాజాలో ఆహారం, ఔషధాలు, ప్రాణాలు కాపాడే పరికరాలు అందుబాటులో లేవని రెడ్ క్రాజ్ అంతర్జాతీయ కమిటీ తెలియజేసింది. సహాయం అందకపోతే గాజా వాసులకు రోజుకు ఒక పూట మాత్రమే ఆహారం అందిస్తున్న 'కామన్ కిచెన్' కొద్ది వారాల్లో మూతపడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసింది. కాగా, గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఒక్క రోజే 43 మంది హతమవ్వగా, అందులో తొమ్మిది మంది ఒకే కుటుంబానికి చెందినవారు.

## ఉగ్రదాడిపై ఎన్ఐఏ దర్యాప్తు వేగవంతం

కాందహార్ హైజాక్ నిందితుడి ఇంట్లో సోదాలు

**శ్రీనగర్:** పహల్గాం దాడి తర్వాత కశ్మీర్‌లో భద్ర తా దళాలు గాలింపు చర్యలను వేగవంతం చేశా యి. తాజాగా ఐసీ 814 విమానాన్ని హైజాక్ చేసి న అల్ ఉమర్ ముజాహిదీన్ చీఫ్ ముస్తాక్ అహ్మద్ జర్గర్‌ను ఉగ్రవాదులు విడిపించిన నేపథ్యంలో అతని ఇంట్లోను భద్రతా దళాలు సోదాలు చేశా యి. ప్రస్తుతం అతడు పాకిస్థాన్‌లో ఉంటున్నాడు. కీలక ఆధారాల కోసం సోదాలు చేపట్టారు. గతవారం 60 ఇళ్లపై ఎన్ఐఏ బందాలు దాడులు నిర్వహించాయి. ఇప్పటివరకు 1900 మందిని ప్రశ్నించాయి. పహల్గాం దాడికి సంబంధించి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసేందుకు ఎన్ఐఏ అత్యాధునిక విధానాలు వినియోగిస్తోంది. శాటిలైట్ ఇమేజ్‌లు, డ్రోన్ దశ్యాలు, బాధితులు, గుర్రపు స్వారీ ఆపరేటర్ల నుంచి సమాచారం సేకరిస్తోంది. ఈ మోడల్ దర్యాప్తును కోర్టులో విచారణకు ఉపయోగించనుంది. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు 40 ఖాళీ తూటాలను దర్యాప్తు బందాలు స్వాధీనం చేసుకొన్నాయి. మొబైల్ టవర్స్ నుంచి పాత డేటాను దర్యాప్తు బందాలు వెలికితీస్తున్నాయి.ఈ మొత్తం దాడికి లష్కరే ఉగ్రవాది హాషీమ్ మూసా, అలీభాయ్ కేంద్రంగా నిలిచినట్లు అంచనా వేసింది. వీరిద్దరూ పాక్ జాతీయులే. ఈ ఉగ్రవాదులకు 2024లో జరిగిన ఉగ్రదాడితో సంబం ధం ఉందని దర్యాప్తు బందాలు బలంగా విశ్వసిస్తున్నాయి. వీరు చీనాబ్ లోయ వైపు నుంచి వచ్చి ఉండనందున, అటువైపు వెళ్లి ఉండకపోవచ్చని భావిస్తున్నాయి. మరోవైపు, వరుసగా 8వ రోజు కూడా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. వీటిని భారత్ బలంగా తిప్పికొట్టింది. దీంతోపాటు సరిహద్దుల వెంట ఉన్న బంకర్లను శుభ్రం చేసి... స్థానికులు ఆశ్రయం పొందేందుకు వీలుగా సిద్ధం చేస్తున్నారు.


## పాక్‌పై భారత్ ఆర్థికదాడులు



**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడితో భారత్‌పాకిస్థాన్ మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. పాక్‌ను కోలుకోలేని దెబ్బతీయడానికి భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్ ఆర్థిక మూలాలు దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా భారత ప్రభుత్వం యోచన చేస్తోంది. ఆ మేరకు రెండు రకాల ఆర్థిక దాడులకు ప్రణాళికలు రచిస్తోంది. వాటిలో భాగంగా ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్(ఎఫ్ఏటీఎఫ్) గ్రేలిస్టులోకి పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా ప్రయత్నిస్తోంది. ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్‌కు అందే ఏడు బిలియన్ డాలర్ల సాయంపై ఆందోళనలు వ్యక్తం చేయనుంది. ఇవే జరిగితే ఇప్పటికే ఆర్థికంగా చతికిలపడిన పాక్‌కు శరాఘాతం తప్పదు. ఎఫ్ఏటీఎఫ్ అంటే అక్రమ మార్గాల్లో వచ్చే నగదు చీకటి కార్యకలాపాలకు, ఉగ్రవాదానికి ఊతం ఇస్తాయి. చాలా వెనకబడిన దేశాలు, అవినీతి పెరిగిపోయిన దేశాల్లో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలు వీటికి ఊతమిచ్చేవిధంగా ఉంటాయి. ఇటువంటి పనులను నిరోధించడానికి ఆర్థిక చర్యల కార్యదళాన్ని ఏర్పాటుచేశారు. ఇది ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం కాదు. పారిస్ కేంద్రంగా జీ7 దేశాలు, ఐరోపా కమిషన్ కలిసి 1989లో దీనిని ప్రారంభించాయి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర కార్యకలాపాలకు నిధులు వెళ్లకుండా ఇవి కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టాయి. జీ7 దేశాలు సంపన్నమైనవి కావడంతో ప్రపంచంలోని మిగిలిన దేశాలు ఈ నిబంధనలు అనుసరించాల్సిన పరిస్థితి నెలకొంది. వీటి అమలు, నిర్వహణ లోపాలకు ఆయా దేశాలు బాధ్యత స్వీకరించేలా చేయడం ఆర్థిక చర్యల కార్యదళం (ఎఫ్ఏటీఎఫ్) విధి. ఇక, ఎఫ్ఏటీఎఫ్ అనుమానాస్పద దేశాల జాబితా (గ్రే లిస్టు)లో ఉండటం ఇస్లామాబాద్‌కు కొత్తేమీ కాదు. నిషేధిత జాబితా (బ్లాక్ లిస్ట్)లో ప్రవేశిస్తే పాకిస్థాన్‌కు విదేశీ పెట్టుబడులు రావడం గగనంగా మారుతుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) సంస్థ నుంచి వచ్చే రుణాలూ కష్టతరం కానున్నాయి. ఆర్థికంగా దివాలా తీసి ఐఎంఎఫ్ రుణం కోసం పాక్ దేబిరిస్తోంది. నిత్యావసరాలతో పాటు అన్ని వస్తువుల ధరలు పెరిగి పాక్ ప్రజలు సతమతమవుతున్నారు. ఆర్థిక అస్థిరతకు తోడు రాజకీయ కల్లోల పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలకు పాకిస్థాన్ నిధులు దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ... అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ప్రకటించిన ఏడు బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీపై భారతదేశం ఆందోళనలు లేవనెత్తుతుందని భావిస్తున్నారు. మూడేళ్ల కాలానికి ప్యాకేజీ కోసం గత ఏడాది జులైలో ఐఎంఎఫ్ పాక్ మధ్య ఒప్పందం ఖరారైంది.

## కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకమని బిజెపి విష ప్రచారం

జాతీయస్థాయిలో బహిరంగ సభలు నిర్వహించాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచన



**న్యూఢిల్లీ :** కులగణనకు తాము వ్యతిరేకమని బిజెపి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు అవసరమైతే మిత్రపక్షాలతో కలిసి జాతీయ లేదా రాష్ట్ర స్థాయిలో బహిరింగసభలు నిర్వహించాలని, లేదా దేశవ్యాప్తంగా పత్రికా సమావేశాలు ఏర్పాటు చేయాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సూచించారు. బిహార్‌లో ప్రతి జిల్లాలో బిజెపి నేతలు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు పెట్టి ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ దీనికి వ్యతిరేకమని చెబుతున్నారని అన్నారు. మిత్రపక్షాలతో కలిసి పహల్గామ్ ఉగ్రదాడి కారణంగా తలెత్తిన పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎలాంటి స్పష్టమైన వ్యూహంతో ముందుకు రాలేదని, అయితే ఈ విషయంలో ప్రతిపక్షమంతా కేంద్రానికి అండగా ఉందని ఖర్గే స్పష్టం చేశారు. కుల గణన కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించిందని, కానీ ప్రకటించిన సమయం 'మాకు ఆశ్చర్యం కలిగించింది' అని వ్యాఖ్యానించారు. కులగణన ఘనతను ప్రధాని, బిజెపి నాయకులకు కట్టబెట్టేందుకు న్యూఢిల్లీలోని 24 అక్బర్ రోడ్డులోని కార్యాలయంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణనపై ప్రభుత్వ ఉద్దేశాలపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు, కుల గణనను తార్కిక ముగింపుకు తీసుకెళ్లడానికి పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కుల గణన నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వం నిరయం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఘనత అని ఖర్గే ప్రశంసించారు. 'ప్రజల సమస్యలను నిజాయితీగా లేవనెత్తితే ప్రభుత్వం తలవంచాల్సి వస్తుందని' లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు మరోసారి నిరూపించారని అన్నారు. గత సిడబ్ల్యుసి సమావేశంలో ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్రానికి సాధ్యమైనంత మద్దతును పార్టీ అందించినట్లు ఖర్గే పేర్కొంటూ, పహల్గామ్ దాడి జరిగి చాలా రోజులైనా ప్రభుత్వం నుండి స్పష్టమైన వ్యూహం రాలేదని అన్నారు. రాహుల్ గాంధీ కాన్పూర్‌లో శుభమ్ ద్వివేది కుటుంబ సభ్యులను కలిసి, మృతులకు అమరవీరుల హోదా , గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత తెలంగాణ , కర్ణాటకలో కుల గణనలు పూర్తయ్యాయని, ప్రభుత్వ పథకాల రూపకల్పనలో ఫలితాలు చేర్చబడుతున్నాయని ఖర్గే అన్నారు. 'గుజరాత్‌లోని ఎఐసిసి సమావేశంలో కూడా, ఏప్రిల్ 9న మేము ఒక తీర్మానాన్ని ఆమోదించాము. మా డిమాండ్ను పునరుద్ఘాటించాము. రిజర్వేషన్‌పై 50 శాతం పరిమితిని తొలగించాలని కూడా మేము డిమాండ్ చేశాము. ఈ పరిమితిని తొలగించే పనిని రాజ్యాంగ సవరణ ద్వారా చేస్తారు' అని ఆయన అన్నారు.'సంవత్సరాల క్రితం తాము చేస్తున్న కుల గణన డిమాండ్‌ను కేంద్రం అంగీకరించింది, కానీ ఎంచుకున్న సమయం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది... అనేక విషయాలు చెప్పబడిన భాష , భావన కారణంగా మా మనస్సులో అనేక అనుమానాలు తలెత్తాయి' అని ఆయన ప్రభుత్వ ప్రకటనను ప్రస్తావిస్తూ అన్నారు. 'నేను 2023 ఏప్రిల్ 16న ప్రధానమంత్రికి లేఖ రాసి దీనిని డిమాండ్ చేసినప్పుడు, ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకించింది. అప్పుడు వారు హఠాత్తుగా మనసు మార్చుకోవడం ఎలా జరిగింది? ప్రభుత్వం ప్రతి వేదికపై మా డిమాండ్‌ను వ్యతిరేకించింది. దీనిని విభజన అని, అర్బన్ నక్సల్ (ఆలోచన) అని పిలిచారు. మోడీ జీ, ఆర్ఎస్ఎస్ నాయకులు రాష్ట్ర ఎన్నికల ప్రచారాలలో దీనిని విమర్శించారు. 'బటెంగే తో కటెంగే' వంటి నినాదాలు వినిపించాయి' అని ఆయన అన్నారు. యుపిఎ జనగణన 2016 వరకు కొనసాగింది యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యుపిఎ) –2 ప్రభుత్వంలో ప్రారంభమైన 2011 కుల గణన ప్రక్రియ 2016 మార్చి 31న ముగిసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చెప్పాలని ఖర్గే కోరారు. '2022లో రాజ్యసభ ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం స్వయంగా దీనిని అంగీకరించింది. అప్పుడు 2014లో అసంపూర్తిగా ఉన్న డేటాను ప్రచురించాలని మమ్మల్ని ఆశించడం మూర్ఖత్వం కాదా?' అని ఆయన ప్రశ్నించారు.

## యుద్ధవిమానాల ల్యాండింగ్, టేకాఫ్ పరీక్ష



**లక్నో:** వాయుసేన యుద్ధవిమానాలు అత్యవసర పరిస్థితుల్లో ఎక్స్‌ప్రెస్‌వేపై , ల్యాండింగ్ సాధన చేస్తున్నాయి. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లోని గంగాఎక్స్‌ప్రెస్‌వేపై ఉన్న దాదాపు 3.5 కిలోమీటర్ల ఎయిర్ స్ట్రిప్‌పై ఈ సాధన జరిగింది. దీనిని యుద్ధవిమానాలు లాండింగ్‌కు అనుకూలంగా నిర్మించారు. ఎక్స్‌ప్రెస్ రహదారి రన్‌వేకు ప్రత్యామ్నాయంగా ఎంత మేరకు ఉపయోగపడుతుందనే అంశాలను పరిశీలించారు. ఇవి రెండు భాగాలుగా జరగనున్నాయి. ఉదయంరాత్రి లాండింగ్‌సాధన చేస్తున్నారు. ఉదయం సాధారణ వేళల్లోనే ఈ పరీక్షలు జరుగుతున్నాయి. కానీ, రాత్రి మాత్రం 7 గంటల నుంచి 10 గంటల మధ్యలో వీటిని నిర్వహించనున్నారు. ఓ పక్క భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ ఈ పరీక్షలు జరగడం గమనార్హం. యుద్ధ విమానాల రాకతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి జాగ్రత్తలు తీసుకొంది. దాదాపు 250 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. గురువారం నుంచే ఈ మార్గం పూర్తిగా వాయుసేన నియంత్రణలోకి వెళ్లింది. ఉత్తరప్రదేశ్‌లో యుద్ధ విమానాలు దిగేలా నిర్మించిన నాలుగో ఎక్స్‌ప్రెస్‌వే ఇది. గతంలో ఆగ్రాలక్నో ఎక్స్‌ప్రెస్‌వే, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే, బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ సౌకర్యాలున్నాయి.

## 453 కేజీల భారీ బాంబు నిర్వీర్యం

**ముంబై:** ఓ భారీ బాంబును ఆర్మీ సిబ్బంది నిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మహారాష్ట్రలోని వర్వాండి గ్రామంలోని తన భూమిలో భారీ పేలుడు పదార్థం ఉన్నట్లు రాజేంద్ర ధాగే అనే రైతు మార్చి 28న స్థానిక రెవెన్యూ అధికారి జ్ఞాన్‌దేవ్ బెల్వేకర్‌కు సమాచారం ఇచ్చాడు. పొలంలో ఆరడుగుల భూమి లోపల ఏర్పాటుచేసుకున్న పైపులు పగిలిపోవడంతో వాటికి మరమ్మతు చేయడానికి భూమిని తవ్వగా... బాంబు పిన్ కనిపించిందని అతడు పేర్కొన్నాడు. అప్రమత్తమైన అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి వచ్చి వివిధ పరీక్షలు జరిపారు. భూమిలో భారీ పేలుడు పదార్థం ఉన్నట్లు గుర్తించారు. అది పేలే అవకాశం ఉన్నందున ప్రజలను ఆ ప్రాంతం నుంచి తరలించారు. దీనిని వెలికితీయడానికి అనుమతి కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన అనంతరం పూనెలోని 10 మంది వైమానిక, ఆర్మీ దళ అధికారులు వర్వాండికి చేరుకున్నారు. నెల రోజుల పాటు శ్రమించి జేసీబీ సహాయంతో బాంబు చుట్టూ ఏడడుగుల గొయ్యి తవ్వి... బాంబు స్క్వాడ్ బృందాల సహాయంతో తొలుత దానిని నిర్వీర్యం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అది నాలుగున్నర అడుగుల పొడవు, నాలుగు అడుగుల వ్యా సం, 453 కిలోల బరువున్నట్లు తెలిపారు. అనంతరం దానిని ఓ ప్రత్యేక వాహనంలో అహల్యానగర్‌లోని కేకే రేంజ్‌కు తరలించారు. భద్రతా కారణాల దష్ట్యా ఈ విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడినట్లు అధికారులు వెల్లడించారు. బాంబు తరలించే సమయంలో ఆ మార్గంలో అరగంట పాటు వా హనాల రాకపోకలు నిలిపివేసినట్లు అధికారులు పేర్కొన్నారు. బాంబు పేలిఉంటే కిలోమీటరు మేర ఉన్న ఇళ్లు పూర్తిగా ధ్వంసమై ఉండేవని, భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించేదని అధికారులు తెలిపారు. భూమిలో ప్రకంపనలు సంభవించేవని, పెద్ద ప్రమాదాన్ని తప్పించినందుకు రైతును అభినందించా రు. బాంబు అక్కడికి ఎలా వచ్చింది అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ అవధూత మధు శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు భువనగిరి పట్టణ, మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.13,600లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి మాటూరి నరసింహా, కోశాధికారి కొత్త నగేష్, పట్టణ గౌరవ సలహాదారులు దిడ్డికాడి రాము, వల్లంశెట్టి సతీష్, సభ్యులు జనిగల ఆనంద్, పెంట బాలరాజు, నాగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కారు ఢీ కొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ శివారులో జరిగింది. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం పెద్దఅడిశర్లపల్లి మండల పరిధిలోని మేడారం గ్రామానికి చెందిన చెన్నమోని సత్యం(55)తన ద్విచక్ర వాహనంపై గ్రామాలకు వెళ్ళి చేపలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో పనినిమిత్తం శుక్రవారం కొండమల్లేపల్లికి తన ద్విచక్ర వాహనంపై వచ్చి తిరిగి స్వంత గ్రామం మేడారంకు వెలుతుండగా చిన్నఅడిశర్లపల్లి గ్రామ శివారులో ఎదురుగా వేగంగా వచ్చిన కారు మోటార్ సైకిల్‌ను ఢీకొనడంతో చెన్నమోని సత్యం కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య అంజమ్మ, కుమారుడు ఉన్నాడు. మృతుడి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.



## ముత్యాలమ్మ కాలనీ వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరాస్వామి

**ప్రజాపక్షం/నల్లగొండ :** పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో గల ముత్యాలమ్మ కాలనీ వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ముత్యాలమ్మ కాలనీలో 11వ వార్డు మహాసభ నిర్వహించారు. టౌన్ కార్యదర్శి గాదెపాక రమేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభలో వీరాస్వామి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రాజీవ్ యవవికాసంకు వేలాది మాది రుణాల కోసం ఆన్ లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగింది అన్నారు. వెంటనే ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం నుండి ఎంతోమంది రేషన్ కార్డులు నోచుకోక ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ప్రభుత్వం వెంటనే దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలన్నారు. పట్టణంలో ఆయా ప్రాంతాలలో తాగునీటి కొరత ఉన్న నేపథ్యంలో మునిసిపాలిటీ ట్యాంకుల ద్వారా నీటిని సరాఫరా చేసి ప్రజలకు నీటి కొరత తీర్చాలన్నారు. ఈనెల 6న స్థానిక మగ్దూమ్ భవన్‌లో జరిగే సిపిఐ పట్టణ 15వ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వార్డు మహాసభలో టౌన్ కార్యదర్శి గాదెపాక రమేష్ పుట్టమేలా సుజాత, ఎం.కౌసల్యా నాయక్, జె.విజయ, హైమావతి, మాదవి విశ్వనాథ్‌ల లెనిన్, బోగరి రాంకోటి, పబిళ్ళ ఇద్దయ్యలు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఈ నెల 4న జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మొత్తం 2087 మంది పరీక్షకు హాజరు కానున్నారని వీరికి జిల్లాలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందులో 4 పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్‌నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, అదేవిధంగా పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడవద్దని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమ వెంట పరీక్షా హాల్‌లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు, వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని కోరారు.

## మధుసూదన్‌రెడ్డి సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/నల్లగొండ :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూనే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పని చేస్తూ తన అధికారిక సహాయకుడిగా తనతో పాటు ప్రజలకు సేవలు అందించిన మధుసూదన్ రెడ్డి సేవలు అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వద్ద అధికారిక సహాయకుడిగా పనిచేస్తూ ఏప్రిల్ 30 న పదవీ విరమణ పొందిన జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మధుసూధన్ రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ సర్వీస్ నుండి పదవి విరమణ పొందిన మధుసూదన్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన సహాయకుడిగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తూనే తన ఉద్యోగ ధర్మానికి కూడా న్యాయం చేకూర్చిన మధుసూదన్ రెడ్డి సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి భార్య జ్యోతి, కూతురు శ్రీనిధి, జిల్లా పరిషత్తు సీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** సీఎం సహాయనిధి పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన గోగుల దానమ్మకు రూ.60వేలు, పగిళ్ల నాగమణి రూ.30వేలు, జానపాటి రేవతి రూ.18వేలు విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ వైద్యం పొందలేని నిరుపేదలకు సీఎం సహాయ నిధి గొప్ప వరం లాంటిదని అన్నారు. ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పేద ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు జరుపుతూ ప్రజా మన్ననలను పొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గార్లపాటి రమేష్‌రెడ్డి, బంటు రామచంద్రు, నక్క నగేష్, సుదర్శన్, యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతగా పనిచేయాలి

### గ్రామాలలో చెత్త సేకరణ మురుగు కాలువల నిర్వహణపై అసంతృప్తి.. అధికారులపై గుస్సా: కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/మునుగోడు:** నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు మనసా వాచా కర్మణా బాధ్యతాయుతంగా పనిచేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలోని ఏడు మండలాల అభివృద్ధి అధికారులకు సూచించారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గంలో గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై నల్లగొండ, యాదాద్రి జిల్లాకు చెందిన డిపిఓలు డిఎల్‌పిఓలు, నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు, మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి మునుగోడులోని అధికారిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి మురుగు కాలువల నిర్వహణ సరిగా ఉండకపోవడం వల్ల దోమలు ఎక్కువై ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని పల్లెలు క్లీన్‌గా ఉంచాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శులపైన ఉందన్నారు. మనిషి ఎక్కువగా అనారోగ్యం పాలు కావడానికి కారణం తాగునీరు సరిగా లేకపోవడం మురుగు కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం అని, మురుగు కాలవల నిర్వహనకు చెత్త సేకరణకు, తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా సరైన త్రాగునీరు అందించే విధంగా గ్రామ పంచాయతీల సమస్యలు పరిష్కరించే విధంగా ఇక్కడి నుండి మార్పు మొదలు కావాలన్నారు. మునుగోడులో బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రతి ఒక్కరం ఏ రకంగా నైతే ఉద్యమం చేసి వాటిని నిర్మూలించమో అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై పని చేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలు, నల్లగొండ, యాదాద్రి జిల్లాల డిపిఓలు, డిఎల్‌పిఓలు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 'పివిఆర్ చేతన' విద్యార్థులకు ఎమ్మెల్యే ఘన సన్మానం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** 2024–25 విద్యాసంవత్సర పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన నార్కట్‌పల్లి పట్టణంలోని పివిఆర్ చేతన పాఠశాల విద్యార్థులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మీ భవిష్యత్ కొరకు నిరంతరం శ్రమించిన తల్లిదండ్రులు, మీ గురువుల వల్ల ఇట్టి అద్భుతమైన విజయాలను సాధించారు. ఇలాగే మున్ముందు గొప్ప విజయాలను సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, చదివిన విద్యాలయానికి గొప్ప పేరు, ప్రతిష్ఠలు సంపాదించాలని అధేవిదంగా మీరు ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి గొప్ప సేవ చేయాలని ఆయన తెలిపారు. పదోతరగతి ఫలితాల్లో పి.వి.ఆర్. చేతన పాఠశాలకు చెందిన ఆకవరం దీరజ్ 574, నాగోజు కీర్తి 559, ప్రతి ముగ్గురిలో ఒక్కరు 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరికి జ్ఞాపికలను అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డా.పుచ్చకాయల వెంకట్‌రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ ప్రాంతంలోనే అత్యధిక మార్కులు సాధించినందులకు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, రాష్ట్ర నాయకులు శంభు లింగారెడ్డి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు కుంభం రఘుపతిరెడ్డి, ఉమారాజ్ జ్యోతి, కాంగ్రెస్ నాయకులు మాదాసు నర్సింహ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి కృష్ణానదిలో బాలుడి మృతి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని నెమలపూరి గ్రామం సమీపంలోని కృష్ణనదిలో ఈతకు వెళ్లి ఓ యువకుడు శుక్రవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పులిచింతలప్రాజెక్టు కాలనీకి చెందిన కొమ్ము లోకేష్ (16) కోదాడ మండలం కాపుగల్లు హాస్టల్‌లో ఉంటూ 8వ తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవుల నేపద్యంలో పది రోజుల క్రితం ఇంటికి తిరిగి వచ్చాడు. ఉదయం స్నేహితులతో కలిసి కృష్ణనదికి వెళ్లిన లోకేష్ ఈత నెర్చుకోవాలని ప్రయత్నించాడు. ఈత రాకపోవడంతో నడుముకు కట్టుకున్న డబ్బాలతో నీటిలోకి దిగాడు. కాగా డబ్బా సరిగ్గా కట్టుకోకపోవడంతో అది తెగి నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న గ్రామస్తులు, మత్స్యకారులు లోకేష్ మృతదేహాన్ని తీసేందుకు గాలింపు చర్యలు చేపట్టి చివరకు నీటి నుండి తీశారు. మృతునికి తల్లిదండ్రులతో పాటు ఓ చెల్లి ఉంది. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి దర్యాప్తు చేపట్టారు.

# భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** భూ భారతి చట్టం నిబంధనల మేరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేక్ష పకీక్ష నిర్వహణ, ఇందిరమ్మ, ఇండ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలోని ఒక మండలాన్ని పైలట్‌గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలకు ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1:30 గంటలకు మూసివేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ అవరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం, అని అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని మంత్రి అధికారులకు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, తహసీల్దార్‌లు, సంబంధిత హౌజింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లాలో 2087 మంది అభ్యర్థులకు 7 పరీక్ష కేంద్రాలు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ప్రజాపక్షం/నల్లగొండ:** రేపు నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్) అండర్ గ్రాడ్యుయేషన్ 2025 ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్షపై శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ నీట్ పరీక్షకు 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 2087 మంది అభ్యర్థులు నీట్ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. 7 పరీక్ష కేంద్రాలు నల్లగొండ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 4 పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్‌జి కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. నీటి పరీక్ష రాసే అభ్యర్థులు ఒకరోజు ముందుగానే చూసుకోవాలని కోరారు. నీట్ 2025 ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని, అభ్యర్థులు ఉదయం 11 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ఉన్నప్పటికీ బయోమెట్రిక్ అటెండెన్స్, తనిఖీని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు ఉదయం 11 కే చేరుకోవాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు కచ్చితంగా పరీక్ష కేంద్రం గేట్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. నీట్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే అభ్యర్థులు టోల్ ఫ్రీ నంబర్ 18004251442కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. ఈ మీడియా సమావేశంలో ఇన్చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజకుమార్, నీట్ పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వాననీటిని ఒడిసి పట్టి భూ గర్భజలాలను పెంచాలి



### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** వాన నీటిని ఒడిసి పట్టి భూగర్భజలాలను పెంచే విధంగా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ మందిరంలో జిల్లా వాచ్ కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భూమిలో ఇంకే విధంగా చూడాలని కోరారు. మున్సిపాలిటిల్లోని బోర్‌వెల్స్ వద్ద వాటర్ రిచార్జీ సెక్టార్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కమిషన్‌లను ఆదేశించారు. నూతన గృహ అనుమతులు ఇచ్చేటప్పుడు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసిన తరువాతనే అనుమతులు ఇవ్వాలన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో వాన నీటిని ఒడిసి పట్టేందుకు స్టోరేజ్ పాండ్స్, రూఫ్ టాప్ రైన్ వాటర్, హార్వెస్టర్ సెక్టార్స్ తప్పక నిర్మాణం చేయించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో రిచార్జీకి అనువైన చోట నీటి రిచార్జీ ఫీడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి అప్పారావు, భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రఘునందన్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ శివ ధర్మతేజ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి కరుణాకర్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి బాలు నాయక్, డిపిఓ యాదయ్యతో పాటు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# కంటిచూపు స్ఫూర్తి ప్రదాత బ్రాహ్మణచారి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తను చనిపోతూ మరో నలుగురికి కంటి చూపును ప్రసాదించి మృతుడు పెందోటి బ్రాహ్మణచారి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. నల్లగొండ పట్టణంకు చెందిన బ్రాహ్మణచారి విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం, బ్రహ్మంగారి గుట్ట చైర్మన్‌గా ఆరు సంవత్సరాలు విశేష సేవలు అందించి శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆయన సతీమణి పిచ్చమ్మ, కుమారులు రాము, నగేష్, భరతాచారి, కుమార్తె విజయలను సంప్రదించగా వీరి మరణానంతర నేత్రదానానికి అంగీకరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు, కౌన్సిలర్ చంద్రశేఖర్ చిరునోముల, టెక్నీషియన్ జానీలతో కలిసి విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెందుట సోములు బంధుమిత్రులు సమక్షంలో నేత్రదానం ద్వారా కార్నియా అను కంటి పొరలను సేకరించారు. ఈ సందర్భంగా మేనేజర్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ ఎంతో మంచి జీవితం గడిపిన వీరి మరణానంతరం, వీరి నేత్రాలను కార్నియా అను కంటి పొరలను దానం చేసి, కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్న ఇద్దరు నుండి నలుగురికి కంటిచూపును ప్రసాదించి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు, తమ ఆధ్వర్యంలో ఇప్పటివరకు మూడు పార్థీవ దేహ దానాలను 112 నేత్ర దానాల ద్వారా 224 కార్నియా పొరలను సేకరించి 224 మంది కార్నియా అంధులకు కంటిచూపును ప్రసాదించగలిగామని తెలిపారు. మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని, పార్థివదేహం ఫ్రీజర్ బాక్స్‌లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలో దానం చేయించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ ప్రనూషా రితీష్, డాక్టర్ నితిషా రోహిత్, ఏచూరి శైలజ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షలు డాక్టర్ దామెర యాదయ్య, కార్యదర్శి డాక్టర్ కొనకంచి విజయకుమార్, కోశాధికారి డాక్టర్ ఎం. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాభారతి నిర్మాణం చేపట్టాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండలో సాహిత్య సాంసకృతిక కార్యక్రమాల నిర్వహణకు కళాభారతి నిర్మాణం వెంటనే చేపట్టాలని నల్లగొండకు చెందిన పలువురు కవులు కళాకారులు సామాజికవేత్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం సాయంత్రం నల్లగొండలోని టీఎన్జీవో భవన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. సాహితీ మేఖల జిల్లా అధ్యక్షులు పున్న అంజయ్య మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా కళాభారతి కోసం పోరాటం జరుగుతూనే ఉందన్నారు. కోమలి కళా సమితి అధ్యక్షులు బక్క పిచ్చయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం కళాభారతి కోసం 90 కోట్ల రూపాయలు కేటాయించిందని, ఈ ప్రభుత్వం వెంటనే నిర్మాణం చేపట్టాలని అన్నారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ కళాస్పృహ సాహిత్య స్పృహ లేని సమాజం నిస్తేజంగా ఉంటుందని, సాహిత్యాన్ని కళలను పోషించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక అధ్యక్షులు బండారు శంకర్, కవితా దోస్తాన్ అధ్యక్షులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ప్రముఖ కథా రచయిత శీలం భద్రయ్య, సామాజికవేత్తలు పన్నాల గోపాల్ రెడ్డి, భీమార్జున్ రెడ్డి సాహిత్య నాట్యమండలి అధ్యక్షులు రంగనాయకులు, జనరంజని కళావాహిని అధ్యక్షులు గజవెల్లి సత్యం కవులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, శీలం భద్రయ్య, కోమటి మధుసూదన్, రావిరాల అంజయ్య, కళాకారులు రఘు, ఏం లక్ష్మీనరసింహారావు, భాస్కర్, రమేష్, గంటెకంపు గణేష్ పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ఎర్రవల్లి :** భూ భారతి చట్టం అమలుకు ఈ నెల 5 నుంచి వరకు ఇటిక్యాల మండలాన్ని పైలట్‌గా ఎంపిక చేసినందున, తహసీల్దార్లు పూర్తిగా సిద్ధంగా ఉండి ప్రజల భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా, జిల్లాలోని ఇటిక్యాల మండలాన్న పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మండలంలోని మే 5న గోపాల్ దిన్నె, 06న వావిలాల, 07న పెద్ద దిన్నె, 08న సత్తర్ల, 09న ఎం.ఆర్ చెరువు 12న షాదాబ్, 13న ఇటిక్యాల, 14న చాగాపురం, 15న మునగాల, 16న ఉదండాపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటిక్యాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసిన నేపథ్యంలో అక్కడ అవసరమైన సిబ్బంది, టీమ్స్ అవసరమైన సిబ్బంది, టీమ్స్, అవసరమైన పత్రాలు, రిజిస్టర్లు మొదలైనవి ముందుగానే సిద్ధం చేయాలని తహసీల్దార్లకు సూచించారు. ప్రతి గ్రామం వారీగా మొత్తం సర్వే వివరాల జాబితాను తయారుచేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. సమస్యల కేటగిరీల ఆధాంగా పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, తహసీల్దార్లు వీర భద్రప్ప, నరేష్, డిప్యూటీ తహసీల్దార్ నందిని పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు: సిపి సునిల్‌దత్



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** కమిషనరేట్ పరిధిలో ఈనెల 4వ తేదీ ఆదివారం నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షా కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 163 బిఎన్ఎస్ఎస్ (భారతీయ నాగరిక్ సు రక్షా సంహిత) సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసు కమిషనర్ సు నిల్‌దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటం కాలు జరగకుండా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధ ంగా పరీక్ష కేంద్రాలైన ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రికళాశాల, యూ నివ ర్శిటి పిజి కళాశాల, ఎన్ఎస్‌పి క్యాంపులోని ప్రభు త్వ ఉన్నతపాఠశాల, శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశా ల,మహిళ డిగ్రికళాశాల,కరుణగిరిసమీపంలోని కేం ద్రియ విద్యాలయం వద్ద పటిష్ట పోలీసు బందోబస్తుతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పటిష్ట నిఘాతో పాటు పెట్రోలింగ్ పార్టీలు గస్తి తిరుగుతాయని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు

## ఎంపిడిఒను అడ్డుకున్న గ్రామస్థులు

**ప్రజాపక్షం/ తల్లాడ :**ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని శుక్రవారం అన్నారుగూడెం గ్రామానికి వచ్చిన ఎంపిడిఒను గ్రామస్థులు అడ్డుకుని కారు ముందు బైఠాయించి తమ నిరసనను తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథ కంలో భాగంగా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో 40ఇండ్లు మంజూరు కాగా అర్హులైన ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఈ కమిటీ నిరుపేదలకు మొండిచెయ్యి చూపిం చిందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా ఉన్నతాధికా రులు స్పందించి ఇ ందిరమ్మ ఇండ్ల ఎంపి కలో జరిగిన అవకత వకలపై విచారణ జరి



పించి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## మధిర మార్కెట్ యార్డ్ ఆదాయం పెంచే విధంగా చర్యలు

**ప్రజాపక్షం/మధిర:**మధిరర మార్కెట్ యాడ్ ఆదాయం పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు సూచించారు. శుక్రవారం మధిర వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యాలయం నందు మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్‌తో కలిసి మార్కెట్ కమిటీ 202425 ఆర్థిక సంవత్సరం ముగిసిన సందర్భంగా సంబంధిత ఆదాయ వ్యయాలు తదితర వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జరిగిపోయిన సంవ త్సరం కన్నా వచ్చే ఆర్థిక సంవత్సరం అధిక ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్‌కు తెలిపారు.

## పేకాటరాయుళ్ళ అరెస్టు



**ప్రజాపక్షం/ మధిర రూరల్:** మండ లంలోని వంగవీడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఇద్దరిని మధిర రూ రల్ పోలీసులు అరెస్టు చేశారు. పే కాట ఆడుతున్నారని విశ్వసనీయ స మాచారం రావడంతో రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి తన సిబ్బంది ధర్మ, శం కర్, తిరుపతితో కలిసి శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పే కాట ఆడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక బైక్, రూ.1200 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. మరో ఇద్దరు తప్పిం చుకునిపోయారని, వారిని కూడా పట్టుకుంటామని, పేకాట ఆడుతున్న వా రిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్ప డే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## జెఎసి సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ మధిర :**మధిర డిపో జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ నుండి జరిగే సమ్మె సన్నాహక పోస్టర్లను ఖమ్మం రీజియన్ జెఎసి చైర్మన్ పిల్లి రమేష్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ట్రేడ్ యూని యన్‌లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిం చాలని, 2017 సంవత్సర వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, తదితర న్యాయమైన సమస్యల పరిష్కారంలో భాగంగా ఈ సమ్మెను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ సమ్మెకు జెఏసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి , ఉపాధ్యక్షురాలు , సహాయ కార్యదర్శి రామచంద్రరావు, రీజి యన్ నాయకులు , మధిర డిపో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఆరెంపుల వాసి మృతి




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:**ఖమ్మంరూరల్ మండ లంలోని ఆరెంపుల గ్రామానికి చెందిన దోరెపల్లి శ్రీను(55) వడదెబ్బతో శుక్రవారం మృతి చెందాడు. పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా ఇంటివద్దే అస్వస్థ తకు గురయ్యాడు.ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు గురువారం హాస్పిటల్‌కు తీసుకువెళ్లినప్పటికీ లాభం లేకుండా పోయింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## ప్రధాని మోదీచిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/తల్లాడ :**దేశ ప్రధా ని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర క్యాబి నెట్ తీసుకున్న జనగణన కుల గణన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమో దం తెలి పిన సందర్భంగా బి జెపి తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వ ర్యంలో శుక్రవారం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మా ట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రధాని నరేంద్రమోడీ పాలన కొనసాగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకా లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె కృష్ణారావు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పులి కనకదుర్గయ్యకు ఎంపి నివాళి



**ప్రజాపక్షం/ తల్లాడ :** ప్రజా పక్షం వైరా రిపోర్టర్ పులి కృష్ణార్జున్‌రావు తండ్రి పులి కనకదుర్గయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. శుక్ర వారం తన స్వగ్రామం తల్లాడ మండలం రామచంద్రపురంకు ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి వెళ్లి పులి కనకదుర్గయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదిత రులు ఉన్నారు.

## ఉపాధిహామీ ఉద్యోగుల నిరసన



**ప్రజాపక్షం/ మధిర:** పెండి ంగ్ వేతనాలను వెంట నే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉపాధిహామీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం మధిర మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉ పాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేత నాలు చెల్లించటం లేదన్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ పోషణ భారం కావ డంతో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో పెన్ డౌన్ చేయగా భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలి పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను మంజూరు చేయాలని, ఉద్యోగులకు పే స్కేల్ త్వరగా ప్రకటించా లని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ స భ్యులు బొల్లెద్దు విజయ్‌కుమార్, అనిల్‌కుమార్, వేల్పుల ముత్తయ్య, గుజ్జర్లపూడి శాంతయ్య, సుగ్గల గిరీష్, అదరం సుజాత తదితరులు పాల్గొన్నారు.

# టీమ్ వర్క్‌తోనే అభివృద్ధి సాధ్యం

సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక ✻ 20 ఎకరాలలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి ✻అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఒక సంస్థ అభివృద్ధిలో నడవాలంటే టీమ్ వర్క్ చాలా ముఖ్యమని ఒక్కరి వల్ల ఏది సాధ్యం కాదని టీమ్ వర్క్‌తోనే అభివృద్ధి సాధ్యమవు తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సి పల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి సర్దార్ పటేల్ మైదానంలో రూ. 8.50 కోట్లతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్ , రూ. 50 లక్షలతో చేపట్టినటెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ తెలంగాణ రాష్ట్రంలో ఐదు చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని ఖమ్మం నగరంలో ఆరవ సింథ టిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మించుకుంటున్నామన్నారు. ఈ సౌకర్యం కల్పించడం వల్ల భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్‌ను పూర్తి స్థాయిలో విని యోగించుకోవాలని రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు నిర్వహణ కూడా పక్కా ప్రణాళిక రూపొందించాల న్నారు. క్రికెట్ క్రీడాకారులకు మైదానాన్ని ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాల భూమిని గుర్తించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్డీవోకు సూచించారు. వైద్య కళాశాల సమీకృత గురుకులాలతో పాటు ఖమ్మంకు అందుబాటులో ఉండేలా పెద్ద మైదానాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానన్నారు. సర్దార్ పటేల్ మైదానం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్నా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని, క్రీడల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఎంపి రఘురాం రెడ్డి మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ఖమ్మంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. హాకీ క్రీడ కోసం ట్రాక్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని అధికారులకు తెలిపారు. కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం ఖమ్మం నగ రంలో సర్దార్ పటేల్ మైదానానికి మంత్రి తుమ్మల నాగే శ్వరరావు శంకుస్థాపన చేశారని నేడు అదే మైదానంలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. ఖమ్మం మైదానంలో ఉన్న వసతులు రాష్ట్రంలోని ఏ ఇతర జిల్లా ల్లోని మైదానాల్లో లేవన్నారు. క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చి అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రికి కలెక్టర్ కృత జ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఐటి హబ్ నుండి ఎన్‌టి ఆర్ సర్కిల్ వరకు రూ. 1.25 కోట్లతో నిర్మించనున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థా పన చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డివో టి. సునీల్ రెడ్డి, ఆర్డీవో జి.నర్సింహారావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతి నిధులు, క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకా రులు, అధికారులు పాల్గొన్నారు.

### పంట మార్పిడితో నష్టాలను తగ్గించొచ్చు

పంటమార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చునని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పాం వంటి లాభసాటి పంటలను రైతులు సాగు చేయాలని మంత్రి తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథ పాలెం మండలం సూర్యాతండాలో అకాల వర్షం తీవ్ర గాలులకు దెబ్బతిన్న బొప్పాయి తోటలను ఎంపి రామస హాయం రఘురాంరెడ్డి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో ఇప్పటికే 25వేల ఎకరాల్లో పంట నష్టం జరి గిందన్నారు. గత రెండు మూడురోజులుగా కురిసిన రాళ్ల వాన, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదిక పంపాలని మంత్రి తెలిపారు. పంట నష్ట పోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ ఏప్రిల్, మే నెలలో వచ్చే రాళ్ల వానలకు పంట నష్టపో కుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని తెలిపారు. బొప్పాయి, మిర్చి , మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నాయని ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవడం లేదన్నారు. పంటల మార్పిడి విధానం తప్పని సరిగా అమలు చేయాలన్నారు. నష్టం జరిగిన రైతులకు తాత్కాలికంగా ప్రభుత్వం తరుపున సాయం అందిస్తామని భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎంవి మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు పాల్గొన్నారు.

## విపత్తు నష్ట నివారణకు ముందస్తు ప్రణాళికలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విపత్తుతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచ రణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విపత్తు నిర్వహణపై రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు హెడ్ క్వార్టర్స్‌లో ఉంటూ సన్న ద్ధంగా ఉండాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటివనరుల పట్ల ముందస్తు మ్యాపింగ్ చేసుకుని తగు జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. మండల, మున్సిపాలిటీ స్థాయిలో వారి వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి వాటిని సరి దిద్దాలన్నారు.ఆపదమిత్ర క్రింద యువతీ, యువ కులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చి నట్లు జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను ఆపద మిత్ర క్రింద ఎంపిక చేసి 10 రోజులు క్లాస్‌రూము శిక్షణ, క్షేత్ర శిక్షణనిచ్చి వైద్య పరీక్షలు చేపట్టి వారికి ఫిట్‌నెస్ పరీక్షలు చేసి జీవిత బీమా చేయించినట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలో 1077 నెంబర్‌తో కంట్రోల్ రూము పని చేస్తుందని, మండల కేంద్రాల్లో ల్యాండ్ లైన్ ఫోన్లను క్రియా శీలం చేసి కంట్రోల్ రూము ఏర్పాటు చేయాల న్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లా డుతూ గత అనుభవం దృష్ట్యా ఏమి జరిగింది, ఏమి చేశాం, ఏమి చేయాలనే ఆలోచన చేయాల న్నారు. ప్రతి శాఖ నుండి విపత్తు నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ నుంచి విపత్తు ఎదుర్కొవడానికి బృందాలను సిద్ధం చేసి శిక్షణని చ్చినట్లు తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ డిఆర్ఎఫ్ బృందా లను డివిజన్ల వారీగా విభజించి సిద్ధంగా ఉంచి నట్లు తెలిపారు. నాలా, డ్రైన్ల క్లియర్‌కు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా॥పి.శ్రీజ,పి.శ్రీనివాసరెడ్డి,జెడ్ పిసిఇఒ దీక్షారైనా, డిఆర్‌డిఒ సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నా రు.

## వన మహోత్సవ లక్ష్యం:కలెక్టర్

### జిల్లాలో 70 లక్షల మొక్కలు

**ప్రజాపక్షం/భద్రాద్రి/కొత్తగూడెం :** ఈ ఏడాది వనమహోత్సవ లక్ష్య ంలో 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని జిల్లా కలెక్టర జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడి ఒసి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ఐటిడిఎ పిఒ రాహుల్, అటవీశాఖాధికారి కృష్ణగౌ డ్‌తో కలిసి కలెక్టర్ సమీక్షా సమా వేశం నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచాలని ఏటా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని, ఈ సారి రైతులకు ఇంటి ఆవరణ రహదా రుల వెంట కెనాల్ బండ్ ప్లాంటేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యధికంగా జిల్లా గ్రామీణ అభి వృద్ధి శాఖకు 30 లక్షల మొక్కలు, టిజి ఎఫ్‌డిసికి 12 లక్షలు, అటవి శాఖకు 10 లక్షలు, అద్యానవన శాఖకు 5.7 లక్షల మొక్కలు, వ్యవ సాయ శాఖకు 5 లక్షలు, ఇరిగేషన్ శాఖకు 2 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యాన్ని ఇచ్చినట్లు చెప్పారు. నాటిన ప్రతీ మొక్కకు జియోటా గింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ విద్యాచందన, జిల్లా పంచా యితీ అధికారి, ఉద్యాన అధికారి కిషోర్, ఇరిగేషన్ ఇఇ , పంచా యితీ రాజ్ ఇఇ , బిసి సంక్షేమాధి కారి ఇందిరా, పరిశ్రమల అధికారి తిరుపతయ్య, లీడ్‌బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికా రితో పాటు ఇతర శాఖల అధికా రులు పాల్గొన్నారు.

## అకాల వర్షం... రైతులకు తప్పని తిప్పలు...!



**ప్రజాపక్షం/ముదిగొండ;**ముదిగొండ మండలం లో కురు స్తున్న అకాల వర్షం కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తిప్పలు తప్పడం లేదు. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబె ట్టుకోవడం మరలా రాశులుగా పోగులు చేసుకోవడం తో పాటు కొనుగోలు దారులు కోసం ఎదురు చూడటం రైతు లకు పరిపాటిగా మారింది. మండలంలో రబీ సీజన్లో సుమారు 12984 ఎకరాల్లో వరి సాగు చేయగా సుమారు 3 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందనే అంచనా వేశారు. మండలంలో ఇప్పటి వరకు ఐకేపీ, సొసైటీ లో ఆధ్వ ర్యంలో 17 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 11834 క్వింటాళ్ల ధాన్యం ను కొనుగోలు చేసారు. దిగు బడి తగినట్లుగా అన్ని ఏర్పాట్లు చేసామని ప్రభుత్వం చెబు తున్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదు. మండ లంలో ఇప్పటి వరకు 80 శాతం పంట కోతలు పూర్తి కాగా కొనుగోలు కేంద్రాలు తెరిచి నెల రోజుల అవుతున్న 10 శాతం మాత్రమే ధాన్యం సేకరించారు. కొనుగోలు కేం ద్రాల్లో సుమారు 50 శాతం ధాన్యం కాంటాలు వేయక లా రీలు లోడ్ దిగుమతి కాక సెంటర్ లోనే 15 రోజులు ను ంచి నిల్వ ఉందంటే అధికారులు పనితీరు ఎలా ఉందో అ వగతమవుతుంది. ఇదే అదునుగా కొంతమంది మిల్లర్లు తే మ శాతం కు రైతులు అంగీకరిస్తే ధాన్యం దిగుబడి చేసుకు ంటామని చెప్పడం విశేషం. మిల్లర్లు 7 శాతం తరుగు కు అంగీకరిస్తే ధాన్యం బస్తాలు దిగుమతి చేసుకుంటామని చె పుతున్నారని, ఇటీవల మేడేపల్లి కొనుగోలు కేంద్రం వద్ద సాక్షాత్తూ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వివరించారు. స దరు విషయం పై ఆయన నిర్వాహకులను అడుగగా వాస్త వమేనని చెప్పడం గమనార్హం. కాగా గత రెండు రోజులు గా కురుస్తున్న కొద్ది పాటి వర్షానికి ధాన్యం తడిసిందని పె ద్ద వర్షం వస్తే పరిస్థితి ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇ ప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి కొను గోలు కేంద్రం లో ఉన్న ధాన్యం ను తక్షణమే కాంటాలు వేసి లోడ్ చేసి పంపాలని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

## భూగర్భ డ్రైనేజీ పనులు వేగవంతం :కలెక్టర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పను లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఖమ్మం మురుగునీటి పైపులైన్ భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులపై సంబంధిత అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఖమ్మం నగరంలో రూ. 249.5 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులను అమృత్ 2 పథకం క్రింద మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. వీటిలో రూ. 189.50 కోట్లు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రూ. 60 కోట్లు రాబోయే పదేళ్లు వాటి ని ర్వహణకు కేటాయించడం జరిగిందన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంలో డ్రైనేజీలైన్ 8.5 కిలో మీట ర్లకు గాను 1.54 కిలో మీటర్లు, 432 మ్యాన్‌హోల్స్ నిర్మాణానికి గాను 73 మ్యాన్‌హోల్స్ నిర్మాణం పూర్తి చేశారన్నారు. ధంసలాపురం చెరువు వద్ద 44 ఎంఎ ల్‌డి సామర్థ్యంతో, పుట్టకోట చెరువు వద్ద 9.5 ఎంఎ ల్‌డి సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మా ణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ జరుగుతుం దన్నారు. టౌన్‌ప్లానింగ్, నీటిపారుదల శాఖాధికా రులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అవస రమైన పరీక్షలు పూర్తి చేసి మురుగు నీటి కాలువల నిర్మాణం అడ్డుగా ఉన్న ఆక్రమ నిర్మాణాల తొలగిం పుకు కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు వేగవంతం కాకపోతే చర్యలు తప్పవన్నారు.సమావేశంలో పబ్లిక్ హెల్‌ఇఇ రంజిత్, డిఇ, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

## ఉనికి కోల్పోయిన‘తునికి’!

✻ తునికాకు సేకరణపై తగ్గిన ఆసక్తి✻ మేలైన ఆకు కొరత, ఉపాధి పనులే కారణం
✻ ఏజెన్సీ గ్రామాల్లో మూతపడ్డ కల్లాలు





**ప్రజాపక్షం/పినపాక:**ఏజెన్సీ ప్రాంతాల్లో ఒకప్పుడు ప్రధాన ఉపాధి వనరుగా ఉన్న తునికాకు నేడు అక్కరకు రాకుండా పోతోంది. మారిన పరిస్థితుల కనుగుణంగా తునికాకు సేకరణ వల్ల ఫలితం లభించకపోవ డంతో ఆదివాసీలు ఆకు సేకర ణకు ఆసక్తి చూపడం లేదు. ఒక ప్పుడు తునికాకు సేకరణ అంటే అటవీ గ్రామాల్లో పండుగ వాతా వరణం ఉండేది. ఆకు సేకరణ ఎప్పుడు ప్రారంభ మవుతుందా...అని గిరిజనులు ఎదురుచూసే వారు. ఆకు కోయాలంటూ కలేదార్లు గ్రామాల్లో టమకా వేయించకముందే గిరిజనులు అడవు ల్లోకి వెళ్లి ఆకు సేకరణ చేసే వారు. ప్రతి ఏడాది ఎండాకాలంలో ఆడ, మగ, పెద్ద, చిన్న తేడా లేకుండా ఆకు సేకరించి డబ్బు సంపాదించే వారు. బీడీ ఆకుల సేకరణకు గిరిజనులు తొలి కోడి కూతతో మేల్కొని వంటలు చేసుకుని, అంబలి, గంజి తీసుకుని అడవులకు పయనమవు తారు. అడవుల్లో చెట్టు చెట్టుకు తిరిగి బీడీ(తునికి) ఆకులను సేకరించి కట్టలు కట్టి ఇంటికి చేరుకుం టారు. ఆకులను కట్టలు కట్టేందుకు ముందస్తు గానే తాటిమట్టలను సేకరించి, నార తీసి అడవు లకు తీసుకెళతారు. అడవుల్లో చెట్ల కింద సేద తీరుతూ బీడీ ఆకులను కట్టలు కట్టి, నేరుగా కల్లాల వద్దకు తీసుకొస్తారు. చాలా మందికి తుని కాకు సేకరణ ఉపాధి మార్గంగా ఉండేది కానీ నేడు పరిస్థితులు మారాయి. ఏజెన్సీ మండలమైన పినపాకలో ఆకు సేకరణ అంటేనే గిరిజనులు ముందుకు రావడం లేదు. అటవీ శాఖ స్టాండర్డ్ బ్యాగుల లక్ష్యాన్ని పెట్టుకున్నా...ఆ లక్ష్యాన్ని చేరు కునే పరిస్థితి కనిపించడం లేదు. తునికాకు నగ దును గిరిజనుల అకౌంట్లలో జమ చేస్తుండడమే వారు ఆకు సేకరణకు దూరమవ్వడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అందులో ప్రధానంగా ఆకులు కోసిన తర్వాత అధికారులు నగదును గిరిజనుల అకౌంట్లో వేస్తుండం ఇందుకు కారణం. చాలా మంది నగదు తమ అకౌంట్లో పడటం లేదని దీనిపై అధికారులను అడిగితే స్పందన ఉండటం లేదని వాపోతున్నారు. అలాగే ఆకు కోసేవారిలో చాలా మంది నిర్లక్ష్యరాసులు, వయసుపైబడిన వారు ఉండటం గమనార్హం. అలాగే ఆదివాసి అడవుల్లో నాణ్యమైన ఆకు లభించకపోవడం మరో కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చాలా గ్రామాల్లో తునికాకు సేక రణ టార్గెట్‌ను చేరుకోవడం కష్టతరంగానే కనిని స్తోంది. ఆయా యూనిట్లలో తునికాకు కొమ్మ కొట్టె ప్రక్రియను ప్రారంభించలేదు. ఆకు సేకరణ ప్రక్రియను ప్రారంభించకపోవడంతో కూలీలు ఉపాధి కోసం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆశించిన స్థాయిలో తునికాకు యూనిట్లు అమ్ము డుపోకపోవడంతో తునికాకు సేకరణ ఇంకా మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నప్పటికీ, కూలీలు ఉదయం వేళల్లో ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారు. దీంతో ఆకు సేకరణపై ఆయా గ్రామాల్లో తునికాకు సేకరణ కోసం కూలీలు ఆసక్తి చూపడం లేదు.

## అన్నదానానికి ఏర్పాట్లు




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనా నికి వచ్చే భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వ హించుటకు తీర్మానించి నట్లు ఎబిఎపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా॥ టివి పుల్లంరాజు తెలిపారు. అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యవర్గ సమావేశం శుక్రవారం కేరళ రాష్ట్రం అలువ పట్టణంలో జాతీయ అధ్యక్షుడు కె. అయ్యప్పదాస్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈసమావేశంలో 2025 – 26 సంవత్సరానికి సంబంధించి సంస్థ చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించినట్లు డా॥ పుల్లంరాజు తెలిపారు. ప్రతి నెల శబరిమలలో అయ్యప్పస్వామి ఆలయం తెరి చిన రోజు నుంచి దేవాలయం మూసివేసే రోజు వరకు ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించుటకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ఆయన తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో ఎరుమేలి నుండి పంబ వెళ్లే మార్గ మధ్యలో నారాయణ తోడ్ వద్ద నిర్మించిన అన్నదాన మందిరంపై మొదటి అంతస్తులో డోనర్స్ రూములు, రెండవ అంత స్తులో భక్తులు సేద తీరుటకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయుటకు సభ్యులు ఆమోదించినట్లు తెలిపారు. శబరిమలలో మండల పూజలు ప్రారంభించే నాటికి అన్నదాన మందిర ప్రాంగణంలో 18 అడుగుల అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠను శబరిమల మేల్ శాంతి సమాజం అధ్యక్షులు తీరు ఎజికోడే శశి నంబూత్రి, కార్యదర్శి తిరు శ్రీ రెజీకుమార్ నంబూత్రి, కోశాధికారి తిరు శ్రీదామోదరన్ పొట్టిలతో శంకుస్థాపన చేయించుటకు తీర్మానించినట్లు ఆయన తెలిపారు.సమావేశంలో తెలంగాణ నుంచి ఎబిఎపి ట్రస్టు శాశ్వత సభ్యులు రాచర్ల రమేష్, రాష్ట్ర కోశాధికారి పోతురాజుల రమేష్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## సిసి కెమెరాలతో ప్రజలకు భద్రత

కాజీపేట ఏసిపి తిరుమల్

**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రధాన వీధుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకు ప్రత్యేక భద్రత ఏర్పడుతుందని కాజీపేట డివిజన్ ఏసిపి తిరుమల్ అన్నారు. కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో కమలాపూర్ సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను కాజీపేట ఏసిపి తిరుమల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు అవుతూ వారి జీవితాలతో పాటు కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గ్రామ ప్రజలు వారి జీవనాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** గురువారం రాత్రి గాలి బీభత్సానికి నర్సంపేట పట్టణంలోని పలు కాలనీలలో చెట్లు కూలిపోయాయి, విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. 22వ వార్డులో మూడు విద్యుత్ పోల్ విరిగి పోవడంతో కరెంటుకు తీవ్ర అంతరాయం కల్గింది. మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ విద్యుత్ ఏఈ భాస్కర్, లైన్‌మెన్ రాజులు పరిశీలించి విద్యుత్ కాంట్రాక్టర్ వల్లాల రాజేందర్ నూతన విద్యుత్ పోలను ఏర్పాటు చేసి మరమ్మత్తులు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండెం రతన్ కుమార్, వేముల సారంగం గౌడ్, ఉత్తమ్ కుమార్, జీజుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నర్సంపేట మండలంలోని మాధన్నపేట చెరువు కట్టపై ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం పక్కనే ఉన్న బొమ్మగాని నాగమణిరాజేష్ దంపతులు ఏర్పాటుచేసుకునే పూజాసామాగ్రి అమ్మేందుకు ఏర్పాటుచేసుకున్న డబ్బా గాలివాన బీభత్సానికి కొట్టుకపోయి పొలాల వద్ద పడిపోయింది. దీంతో ఆదంపతులకు ఉపాధి లేకుండా పోయింది.



## జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని రామరాజుపల్లి గ్రామంలోని ప్రదాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించడం జరిగింది. వారి వెంట టిపిసిసి సభ్యుడు లక్ష్మి నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఏఎంసి చైర్మన్ నల్ల అండాలు, మండల అద్యక్షుడు నల్ల శ్రీరామ్, నాయకులు తార, నాగరాజు, సజ్జన్, గణేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జీడికల్ దేవస్థానంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ శుక్రవారం జీడికల్ దేవస్థానంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వయించారు. గ్రామంలో నిర్వయిస్తున్న మల్లికార్జునస్వామి, రేణుకా ఎల్లమ్మ పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వయించి పండగ విసయవంతంగా జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు కొడబోయిన రాజు, కొండబోయిన సంపత్, కిరణ్, నాగరాజ్, కుమార్, యాదవ్,అరవింద్‌గౌడ్, శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



**ప్రజాపక్షం/వెంకటాపూర్ రామప్ప :** ఆరుగాలం కష్టపడి వరి పంట.. పండించామని. కానీ. దానిని విక్రయించేందుకు సైతం మరి అవస్థలు పడాల్సిన పరిస్థితి దాపరించిందని మా కష్టాలు అధికారులకు పట్టావా అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి బస్టాండ్ వద్ద ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో పాటు క్వింటాలుకు 10కిలోలు కటింగ్ పేరుతో తీసేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసి రైతులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చివరిగింజ వరకు బోనస్ ఇచ్చి మరీ కొనుగోలు చేస్తామని ఇచ్చిన హామీలు నీటి బుడగలపై రాతలుగా మారాయని అన్నారు. రోజురోజుకు ధాన్యం ఉట్టి పోతుందని అకాల వర్షాలు ఈదరదారుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన చేపడుతున్నామని అన్నారు. రైతుల ధర్నాతో బండారుపల్లి నర్సాపూర్ వరకు ట్రాఫిక్ జాం కావడంతో విషయం తెలుసుకున్న వెంకటాపూర్ ఎస్ఐ జక్కులసతీష్ వచ్చి రైతులతో మాట్లాడి మీ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు స్వచ్ఛందంగా ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపల్లి సింగరగుంట పల్లి రైతులు. మహిళా రైతులు పాల్గొన్నారు.

## సప్లమెంటరీ పరీక్షలో ప్రతీ ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలి


బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విద్య రాష్ట్ర పరిశీలకులు యాదగిరి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సింగిల్, డబుల్, త్రిపుల్ సబ్జెక్టుల్లో ఫేయిల్ అయిన విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రతీ ఒక్కరూ సప్లమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించే విధంగా చొరవ తీసుకోవాలని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విద్య రాష్ట్ర పరిశీలకులు టి.యాదగిరి కోరారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ సబ్జెక్టుల్లో ఫేయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం డిఐఒ మాధర్ గౌడ్‌తో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సింగిల్, డబుల్, త్రిపుల్ సబ్జెక్టుల్లో ఫేయిల్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి సప్లమెంటరీ పరీక్షలో పాస్ అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాలలో అధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్ తినిపించి శాలువాతో సన్మానించి అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.నారాయణ, అధ్యాపకులు సువర్ణ, ఉప్పలయ్య, అన్నపూర్ణ, నర్సయ్య, మల్లయ్య, శివరామకృష్ణ, అనిత, రాజేశ్, నాగరాజ్, కమల్‌దీప్, అలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి ఫలితాలలో ఎస్‌పిఆర్ స్కూల్ ప్రభంజనం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారులోని ఎస్‌పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల పదోతరగతి ఫలితాలలో ఉత్తమ శ్రేణి ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేసింది. కేవలం భోధ నం మాత్రమే కాకుండా నిర్దిష్ట నైపుణ్యం, పరిజ్ఞానా న్ని అందిస్తూ విలువలే ప్రధానంగా సాగుతున్న ఎస్‌పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెంట్ పాఠశాల గత 16సంవత్సరముల నుండి నూటికి నూరు శాతం ఫలితాలలో విజయ డంకా మోగిస్తూ వస్తున్నది. తెలంగాణప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించింది. 586 మార్కులతో యు. సాయి శ్రీ,585 మా ర్కులతో టి.ఆనంది,582మార్కులతో ఏం.సాయితక్ష,581మార్కులతో కె.రఘువీర్ విజయ కేతనం ఎగురవేశారు.




# పక్కా ప్రణాళికతో నీట్ పరీక్ష



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పక్కా ప్రణాళికతో సమర్ధవంతంగా నీట్ పరీక్ష నిర్వయించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 4న జరగనున్న నీట్ 2025పై సబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ జిల్లాలో రెండు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎబివి డిగ్రీ కళాశాల, పెంబర్తిలోని ఎంజెపిటిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎబివి డిగ్రీ కళాశాలలో 504 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా వీరి కోసం 42మంది ఇన్విజిలెటర్లు, ఎజెపి పెంబర్తిలో 78 మంది పరీక్షలు రాయనుండగా ఏడుగురు ఇన్విజిలెటర్లను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 582 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వీరి కోసం 49 మంది ఇన్విజిలెటర్లను నియమించడం జరిగిందన్నారు. ఇన్విజిలెటర్లకు అవగాహన నిర్వయించి ఐడి కార్డులు అందజేస్తామనానరు. విగతా పరీక్షలకు బిన్నంగా ఉండే ఈ పరీక్షను ప్రతిష్టాత్మకంగా నిర్వయించాల్సిన అవసరం ఉందన్నారు. సెంటర్‌లోకి ఏ విధమైన డిజిటల్, ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫక్షన్, వాచ్, అభరణాలు, కర్చీఫ్ కూడా అనుమతించబడన్నారు. పరీక్ష సమయం మధ్యాహ్నం 2 గంటల నుంనడి 5 గంటల వరకు కాగా మధ్యాహ్నం 1.30 గంటల వరకు సెంటర్ లోపలికి అనుమతిస్తారన్నారు. మధ్యాహ్నం 1.30 లోగా బయోమెట్రిక్, ప్రిస్కింగ్, వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం పూర్తి స్థాయిలో సిసి కెమెరాలతో ఉంటుందని, ఎన్‌టిఎ ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ 3 దశలుగా సెక్యూరిటీ ఉంటుందని, ఎన్‌టిఎ అబ్సర్వర్‌లతో పాటు జిల్లా అబ్సర్వర్స్, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండి పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తుందనాళ్లరు. ఈ కార్యక్రమంలో అబ్సర్వర్ గౌసియాబేగం, సిటీ కోఆర్డినేటర్ నర్సయ్య, రెండు సెంటర్ల చీఫ్ సూపరిండెంట్ రవీందర్‌నాయక్, ఇన్విజిలేటర్స్ అనిత తదితిరులు పాల్గొన్నారు.

ఈ నెల 5 నుండి 20 వరకు మండ సదస్సులు

ఈ నెల 5 నుండి 20 వరకు జిల్లాలోని ఏదైనా ఒక మండలంలో రెవెన్యూ, హౌసింగ్‌పై సదస్సులు నిర్వయించాలని పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వయించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, డిసిపి రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లో కలిసి వీడి యో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామ కృష్ణారావు చేసిన సూచనలపై కలెక్టర్ అధికారులతో సమీక్షంచారు. భూ భారతి చట్టం పైలట్ ప్రాజెక్టు కింద ఒక మండలాన్ని తీసుకోవాలని మంత్రి సూచించారు.

## తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/మమాదేవపూర్:** తడిసిన ధాన్యాన్ని వెటనే మిల్లులకు తరలించాలని, పంట వివారాలను నమోదు చేసి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎర్ర చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యన్ని కొనుగోలుచేస్తామని అన్నారు. తడిసిన ధాన్యాన్ని వెటనే మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎక్కువ మొత్తంలో హమాలీలను ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ శాక, సహాకార శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అకాల వర్షంతో నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేసి నివేదిక అందించాలని అన్నారు. తడిసిన ధాన్యం వివరాలు, పంట నష్టం వివరాలు,ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డిఎం రాములు,సహాకార శాఖ అధికారి వాలియా నాయక్,తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు

**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** దేశంలో జరగనున్న జనాభా లెక్కల సేకరణతో పాటే కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ఆమోదం తెలపడం పట్ల బిసి హక్కుల సాధ న సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అనేక సంవత్సరాలుగా బిసిలు జనగణనతో పాటు కులగణన జరపాలని అనేక రూ పాలలో నిర్వహిస్తున్న ఉద్యమాలకు ఇది విజయమన్నారు. ఇప్పటికే ఐదే ళ్ల ఆలస్యమైనందున జనాభా లెక్కల సేకరణ త్వరగా ప్రారంభించాలన్నా రు. త్వరలో బీహార్ లో జరగనున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని దేశ జనగణనతో పాటు కులగణన చేస్తామని కేవలం ప్రకటించి చేతులు దులుపుకుంటే మాత్రం సరిపోదని, వెంటనే ప్రారంభించి నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. బిసిల డిమాండ్స్ అయినా కేంద్ర ప్రభుత్వంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా, మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళల కోటా నిర్ణయించేందుకు, బిసిల అభివృద్ధికి సంక్షేమానికి నిధులు గణనీయంగా పెంచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. . న్యాయ సమ్మతమైన అన్ని డిమాండ్ల సాధన కోసం బిసిలందరు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

## పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి



**ప్రజాపక్షం/ హనుమకొండ :** ఈ నెల 4వ తేదీన(ఆదివారం)నీట్ పరీక్ష జరగనుందని, పరీక్ష కేంద్రం లోనికి అభ్యర్థులను ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నీట్ పరీక్ష నిర్వహణకు హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రా లు, వరంగల్ పరిధిలో 1పరీక్షా కేంద్రాన్ని కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులు ప్రవేశించేందుకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు అనుమతిస్తారని పేర్కొన్నారు. నియమిత సమయం దాటిన తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేనందున అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష గదికి వెళ్లే ముందు బయోమెట్రిక్ అటెండెన్స్, రిజిస్ట్రేషన్, తనిఖీ ప్రక్రియ ఉంటుంది కాబట్టి మధ్యాహ్నం1:30 లోగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డులో ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అడ్మిట్ కార్డుకు అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అప్డేటెడ్ ఆ ధార్ కార్డును తీసుకురావాలన్నారు. లేటెస్ట్ ఫో టోతో కూడిన ఐడి ప్రూఫ్ ను అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలన్నారు. దివ్యాంగులు ధ్రువీకరించిన సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు పెన్సిళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు పెన్నులను అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలైన మొబైల్ ఫో న్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య వెల్లడించారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** దేశ ప్రజలందరు భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు మండలంలోని రామవరం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ సన్నాహక సమావేశం పాదయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాదయాత్ర రామవరం గ్రామంలో కొనసాగగా ప్రజలు, మహిళలు కోలాట నృత్యాలతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యశస్వినిరెడ్డి హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఏఎంసి చైర్మన్ నల్ల అండాల్ శ్రీరామ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, నాయకులురాజేష్, యాకేష్, పాల్గొన్నారు.

## కాజీపేట్ మండల సిపిఐ కార్యదర్శిగా శంకర్ నాయక్

**ప్రజాపక్షం/కాజీపేట :** హనుమకొండ జిల్లాలోని కాజీపేట్ మండలంలోని మడికొండలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ రెండో మహాసభల్లో జరిగిన సందర్భంగా కాజీపేట్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కాజీపేట్ మండల కార్యదర్శిగా మాలోతు శంకర్ నాయక్, సహాయ కార్యదర్శులుగా వేల్పుల సారంగపాణి, బరిగెల కుడి స్వామి, కోశాధికారిగా సాలాకుల సరూప, కార్యవర్గ సభ్యులుగా మునిగాల ఐలయ్య, బొట్టు భిక్షపతి,మంద సుమన్, మునగాల స్వామి, రాస మల్ల దీన, మద్దెల శ్రీనివాస్, రాస మల్ల కుమార్, ఈసం పెళ్లి సాల్మన్, రీల్ పూర్ణచందర్, జాన పట్ల మంజుల, మిగతా 12 మంది నీసమితి సభ్యులుగా మొత్తం 26 మంది తోటి నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఈ మహాసభలలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లడుతూ కాజిపేట్ మండల కార్యదర్శిగా తన మీద విశ్వాసం తోటి ఎన్నుకున్నందుకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి కర్రే భిబిక్షపతి, సహాయ కార్యదర్శిలు మద్దెల ఎలేష్, తోట భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు మునిగాల భిక్షపతిలకు కృతజ్ఞతలు తెలిపినారు. తన మీద నమ్మకంఉంచినందుకు కాజీపేట మండలంలోని అన్ని గ్రామ శాఖలకు విస్తరింపచేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐని ముందుకు తీసుకపోవడానికి సహకారం అందించి తన వంతు సహకారం చేస్తానని అన్నారు.




## పటిష్ఠమైన బందోబస్తుతో నీట్ పరీక్ష

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ఈ నెల 4వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5 గంటలవరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు వున్నాయి. ఇందులో వరంగల్, హన్మకొండ కలుపుకొని 11, జనగాం 2 ఉన్నాయి. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 5,260 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు, ఇందులో వరంగల్, హన్మకొండ పరిధిలో 4680 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుందంగా, జనగామ జిల్లాలో 580 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు, ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరిగే కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్‌ఎస్ఎస్ అమలులో ఉంటుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఊరేగింపులు, ర్యాలీలు, ధర్నాలు, గుంపులు తిరగడం నిషేధిచబడ్డాయని, పరీక్ష పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు

## పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాప్రభుత్వ ప్రధాన లక్ష్యం

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/హనుమకొండ :** పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యేకెఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో హసన్‌పర్తి మండల, గ్రేటర్ వరంగల్ పరిధిలోని 1, 2, 55, 56, 65, 66 డివిజన్లకు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబాకర్ 37 మంది లబ్ధిదారులకు రూ. 37,03,712 విలువైన చెక్కులను 55వ డివిజన్‌కు సంబంధించిన ఆరుగురు లబ్ధిదారులకు రూ. 1,74,500 విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నాగరాజు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షస్త్రమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా నూతన వధూవరులకు ఆర్థికసాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, కిరణ్, 1, 2, 55, 56, 65, 66 డివిజన్ల ప్రజాప్రతినిధులు, తహసీల్దారు చల్ల ప్రసాద్, ఆర్ఐలు ఫజిల్, శ్రీధర్, రెవెన్యూ సిబ్బంది అనిల్‌కుమార్, దేవిక, సురేష్, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిఎను ప్రభుత్వం సకాలంలో అందించాలి

రాష్ట్ర టిజిఒ అధ్యక్షుడు శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఉద్యోగుల డిఎ రూ.10 కోట్లు పెండింగ్‌లో ఉందని, ప్రభుత్వం స్పందించి సకాలంలో అందించాలని రాష్ట్ర టిజిఒ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగులకు డిఎ ఐదు వేల కోట్లు పెండింగ్‌లో పెట్టడం జరిగిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంవస్తే తమ సమస్యలు తొలగిపోతాయని భావించామని, అందుకే ఉద్యోగ సంఘాలు సపోర్టుగా నిలిచాయని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేవని తెలియజేశారని, కానీ రోజురోజుకు పెండింగ్ డిఎలు ఎక్కువవుతున్నాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ సంఘాలన్నీ జెఏసిగా ఏర్పడి తొందరలోనే అంచెలంచెలుగా వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. ముందుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పెద్ద ఎత్తున సదస్సు నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించి, ముఖ్య కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత జిల్లా కేంద్రాల్లో నిరసనలు, ప్రదర్శనలు తదుపరి కార్యక్రమాలు అంచెలంచెలుగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

**జిల్లా టిజిఒ అధ్యక్షురాలుగా విజయలక్ష్మి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీజీవో అధ్యక్షురాలుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ని నియమించడం జరిగిందని రాష్ట్ర టిజిఒ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక టిజిఒ జిల్లా అధ్యక్షురాలుగా పనిచేసిన జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ ఉద్యోగ విరమణ పొందడంతో ఆమె స్థానంలో విజయలక్ష్మిని టిజిఒ అధ్యక్షురాలుగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర గెజిటెడ్ సంఘం డిప్యూటీ సెక్రటరీ జనరల్, స్టేట్ టీఎన్జీవోస్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ టిజిఒ స్టేట్ ట్రెజరర్ ఎం.ఉపేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, టిఎన్జీవోస్ భూపాలపల్లి ప్రెసిడెంట్ బూరుగు రవి, టిజిఒ హనుమకొండ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, టిజిఒ కల్చరల్ సెక్రటరీ కోల రాజేష్ కుమార్, టిజిఒస్ రంగారెడ్డి ప్రెసిడెంట్ కె రామారావు, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్‌డిఒ రవి, సామ్యూల్, జిల్లా వైద్యశాఖ అధికారి మధుసూదన్, ఆర్టీవో సమ్దాని, హార్టికల్చర్ ఆఫీసర్ సునీల్, ఎస్‌సి డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని పాలకుర్తి, అయ్యంగారిపల్లి గ్రామాలలో మృతిచెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన కామారపు ఉపేంద్ర మృతిచెందడంతో ఆమె మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు ర్పించారు. అదేవిధంగా అయ్యంగారిపల్లి గ్రామంలో మృతిచెందిన శేషమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట



మండల నాయకులు, కార్యకర్తలున్నారు.

ఫోకస్





## పక్షుల ముక్కుల పెరుగుదల వెనుక గణిత నియమం

హమ్మింగ్‌బర్డ్ గడ్డి లాంటి ముక్కు నుండి కత్తి లాంటి డేగ ముక్కు వరకు పక్షి ముక్కులు దాదాపు అన్ని ఆకారాలు, పరిమాణాలలో ఉంటాయి. అయితే, ఈ అద్భుతమైన వైవిధ్యం దాదాపు అన్ని జీవ పక్షులలో ముక్కుల పెరుగుదల, ఆకారాన్ని నియంత్రించేది కనిపించకుండా ఉన్న గణిత నియమం ఆధారమైందని కనుగొన్నారు. ఈ నియమం పక్షుల దీర్ఘకాల పూర్వీకులైన డైనోసార్లలో ముక్కు ఆకారాన్ని కూడా వివరిస్తుంది. ఈ మేరకు జర్నల్ ఐసైన్స్‌లో పుచురితమైంది. ఈ గణిత నియమం వెలుగులోకి రావడం వల్ల ముక్కులను అధ్యయనం చేయడం చేస్తే పక్షులు, ఇతర డైనోసార్ల ముఖాలు 200 మిలియన్ సంవత్సరాలలో ఎలా పరిణామం చెందాయో మనం అర్థం చేసుకోవచ్చు. అరుదైన సందర్భాల్లో, ఈ నియమాలను ఎందుకు ఉల్లంఘించవచ్చో కూడా మనం కనుగొనవచ్చు.

**ప్రకృతి నియమాలను పాటించినప్పుడు**

జీవశాస్త్రంలో సార్వత్రిక నియమాలను కనుగొనడం చాలా అరుదు, కష్టం. భౌతిక చట్టాలు అన్ని జీవులలో చాలా విస్తృతంగా ఉన్న సందర్భాలు చాలా తక్కువ. కానీ మనం ఒక నియమాన్ని కనుగొన్నప్పుడు, ప్రకృతిలో మనం చూసే నమూనాలను వివరించడానికి ఇది ఒక శక్తివంతమైన మార్గం. దంతాలు, కొమ్ములు, గిట్టలు, గుండ్లు, ముక్కులతో సహా అనేక కోణాల నిర్మాణాల ఆకారం, పెరుగుదలను వివరించే జీవశాస్త్రం యొక్క కొత్త నియమాన్ని మా బృందం గతంలో కనుగొంది. ఈ సరళమైన గణిత నియమం ముక్కు వంటి కోణాల నిర్మాణం వెడల్పు కొన నుండి బేస్ వరకు ఎలా విస్తరిస్తుందో సంగ్రహిస్తుంది. నియమాన్ని 'పవర్ క్యాస్కేడ అని పిలుస్తామని జర్నల్ ఐ సైన్స్ పేర్కొంది. ఈ ఆవిష్కరణ తర్వాత, పవర్ క్యాస్కేడ పక్షి, ఇతర డైనోసార్ ముక్కుల ఆకారాన్ని ఎలా వివరిస్తుందో తమకు చాలా ఆసక్తి ఉందని తెలిపింది. డైనోసార్‌లు ఒకటి కంటే ఎక్కువసార్లు వాటి ముక్కులను పొందాయి. చాలా డైనోసార్‌లు, టైరన్నోసారస్ రెక్స్ లాగా, కోణాల దంతాలతో బలమైన ముక్కును కలిగి ఉంటాయి. కానీ కొన్ని డైనోసార్‌లకు (ఎము లాంటి డైనోసార్ ఆర్నిథోమిమస్ ఎడ్మోంటోనికస్ లాగా) అస్సలు దంతాలు లేవు, బదులుగా ముక్కులు ఉన్నాయి. థెరోపాడ్‌లలో, టి. రెక్స్ చెందిన డైనోసార్ల సమూహం, ముక్కులు కనీసం ఆరు సార్లు పరిణామం చెందాయి. ప్రతిసారీ, దంతాలు పోయాయి. పెరుగుదల శక్తి క్యాస్కేడ నియమాన్ని పరిశోధించడానికి, 127 జాతుల థెరోపాడ్‌లను పరిశోధించారు. 95% థెరోపాడ్ ముక్కులు ఈ నియమాన్ని అనుసరిస్తాయని కనుగొన్నారు. సామూహిక విలుప్తత నుండి బయటపడిన తర్వాత, పక్షులు నమ్మశక్యం కాని మార్పుకు గురయ్యాయి. పక్షులు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్నాయి, వాటి ముక్కులు ప్రతి ప్రదేశానికి చాలా ప్రత్యేకమైన మార్గాల్లో అనుగుణంగా ఉంటాయి. పండ్లు తినడానికి, కీటకాలను వల వేయడానికి, మాంసాన్ని చీల్చడానికి, చింపివేయడానికి, తేనెను కూడా తాగడానికి ముక్కు ఆకారాలను మనం చూస్తాము. మెజారిటీ పవర్ క్యాస్కేడ గ్రోత్ రూల్‌ను అనుసరిస్తాయి.




ఇటీవల యాత్ర కోసం ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్ (ఐఎస్ఎస్)కు వెళ్లి, అనివార్య కారణాల వల్ల అక్కడే సుమారు తొమ్మిది నెలలు ఉండిపోయిన సునీతా విలియమ్స్ భూమికి తిరిగి రావడమేగాక, రిహాబిలేషన్‌ను పూర్తి చేసుకోవడం ఆనందించతగ్గ పరిణామం. ఆమె రోదశిలో ఉన్నప్పుడు, తిరిగి వచ్చిన తర్వాత కూడా ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. వీటిలో ఆమె ఆరోగ్యం గురించిన వార్తలుకొన్నికాగా, ఆమె గ్రహంతర నౌకలను, జీవులను చూసిందని, అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా'కు ఈ విషయం తెలిసినప్పటికీ గోప్యతను పాటిస్తున్నదని మరికొన్ని వార్తల సారాంశం. సునీత ఇప్పటి వరకూ అధికారికంగా ఇలాంటి విషయాలేవీ వెల్లడించలేదు. ఏదిఏమైనా అన్‌ఐడెంటిఫైడ్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్స్ (యుఎఫ్ఒ) లేదా ఎగిరే పళ్లాల గురించిన వార్తలు నిన్నమొన్నటివికావు. ఎంతో మంది తాము వాటిని ప్రత్యక్షంగా చూశామని ప్రకటించుకున్నారు. కానీ, వాటిని ఒకొక్కరూ ఒక్కో విధంగా వర్ణించదంతో అనుమానాలు తలెత్తుతున్నాయి. కొంత మంది అవి గుండ్రంగా ఉన్నాయంటే, మరికొందరు స్తంభం ఆకారంలో ఉన్నాయనిఅంటున్నారు. టీ కప్పు నుంచి గ్యాస్ సిలిండర్ వరకూ వివిధ ఆకారాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ వార్తల్లో నిజం ఎంత అనేదే ప్రశ్న. శాస్త్రవేత్తలు ఎవరూ ఇప్పటి వరకూ ఫ్లయింగ్ సాసర్స్‌ను అధికారికంగా గుర్తించలేదు. గ్యాస్ బెలూన్లను చూసి కొందరు ఫ్లయింగ్ సాసర్స్‌గా భ్రమపడి ఉంటారన్న అనుమానాలు ఉన్నాయి. ఉపగ్రహాలు లేదా ఉల్కలు లేదా మేఘాలను చూసి పొరబడి ఉంటారన్న వాదనలు కూడా లేకపోలేదు. ఎగిరే పళ్లాలు నిజామా లేక కేవలం కల్పనేనా అంటే, ఇంత వరకూ వాటి ఉనికిపై స్పష్టత లేనికారణంగా, భ్రమగానే భావించాల్సి ఉంటుంది.

టెక్ యుగంలో రోజు రోజుకు కొత్త కొత్త ఆవిష్కరణలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే మాట్లాడే, చూసే శక్తిని పునరుద్ధరించే టెక్నాలజీ వచ్చేస్తుంది. ఎలాన్ మస్క్ స్థాపించిన న్యూరాలింక్ అనే సంస్థ ఈ రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తోంది. ఈ సంస్థ రూపొందించిన బ్రెయిన్‌చిప్ టెక్నాలజీ, మాట్లాడే సామర్థ్యాన్ని కోల్పోయిన వారికి మళ్లీ కమ్యూనికేషన్ సామర్థ్యాన్ని అందించనుంది. దీంతోపాటు అంధత్వంతో బాధపడుతున్నవారికి చూపును అందించే లక్ష్యంతో పనిచేస్తోంది. అయితే న్యూరాలింక్ చిప్‌ల పనితీరు, భవిష్యత్తు సామర్థ్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


## న్యూరాలింక్ చిప్‌కు ఆమోదం





న్యూరాలింక్ అనేది మెదడు, కంప్యూటర్ మధ్య నేరుగా సంబంధాన్ని ఏర్పరిచే బ్రెయిన్‌కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బిసిఐ) సాంకేతికతను అభివృద్ధి చేసే సంస్థ. ఈ సాంకేతికత ద్వారా, మెదడులోని నాడీ సంకేతాలను చదవడం, వాటిని కంప్యూటర్ ద్వారా అర్థం చేసుకోవడం సాధ్యమవుతుంది. న్యూరాలింక్ ప్రధాన లక్ష్యం నాడీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తుల జీవన నాణ్యతను మరింత మెరుగుపరచడం.

న్యూరాలింక్ ఇటీవల యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డిఒ) నుంచి కీలక ఆమోదాన్ని పొందింది. ఎఫ్‌డిఒ ఈ సంస్థకు బ్రేక్‌త్రూ డివైస్ డిజిగ్నేషన్‌ను మంజూరు చేసింది. ఈ గుర్తింపు, ప్రాణాంతక వ్యాధులకు చికిత్స చేయడంలో లేదా నిర్ధారణలో సహాయపడే వైద్య పరికరాలకు ఇవ్వబడుతుంది. ఈ ఆమోదం ద్వారా న్యూరాలింక్ మానవ పరీక్షలకు మార్గాన్ని సుగమం చేస్తుంది. దీంతో ఇది త్వరలో అమల్లోకి రానుంది.

# హేతువే మూలం..



ఈ విశ్వంలో చోటు చేసుకుంటున్న ఎన్నో పరిణామాలను అర్థం చేసుకోవడానికి నిరంతర పరిశీలన, పరిశోధన జరుగుతునే ఉన్నాయి. ఇప్పటికే లక్షలాది ప్రశ్నలకు సమాధానాలు లభించాయి. మూఢ నమ్మకాలు పటాపంచలవుతున్నాయి. అయితే, స్వలాభం కోసం మతవాదాన్ని భుజన వేసుకొని తిరుగుతున్న వారు నేటికీ ప్రజలను, ప్రత్యేకించి అమాయకులను తప్పుతోవ పట్టిస్తునే ఉన్నారు. కానీ, ప్రతి ప్రశ్నకు సమాధానం హేతువు ద్వారానే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. బిగ్ బాంగ్ తో మనం చూస్తున్న విశ్వం ఆరంభమయ్యిందని స్పష్టం కావడంతో, అప్పటి వరకూ విశ్వ సృష్టిపై మతవాదులు చేసిన ప్రచారం బూటమని స్పష్టమైంది. ఖగోళశాస్త్రంలో బిగ్ బాంగ్ తరువాత పరిణామక్రమాన్ని మత మౌఢ్యులు తప్ప అందరూ అంగీకరిస్తున్నారు. బిగ్ బాంగ్‌ను కూడా మతానికి ఆపాదిస్తున్న వారు లేకపోలేదు. ఈ వాదనలు శాస్త్రవేత్తలు పట్టించుకోవడం లేదు. హవాయ్ దీవులలో మానాకీ కొండపై వంద మిలియన్ డాలర్ల వ్యయంతో 'కెక్ టెలిస్కోప్' విశ్వాన్వేషణ కొనసాగిస్తున్నారు. ఈ టెలిస్కోప్ పరిశీలించే తీరును బాక్ గ్రౌండ్ ఎక్స్ ప్లోరర్(కోబ్) అంటున్నారు. 15 బిలియన్ సంవత్సరాల క్రితం బిగ్ బాంగ్‌తో నేటి ప్రకృతికి ప్రారంభదశ ప్రారంభమైంది. అప్పుడు ఆకాశం, కాలం, శక్తి, పదార్థం అనే తేడాలు లేవు. స్టీఫెన్ హాకింగ్ ప్రభృతులు ఈ విషయాన్ని స్పష్టంగా రాశారు. అప్పటికీ జగత్తు ఆవిర్భావంపై అబద్ధాలు ప్రచారం కావడం దురదృష్టకరం. నిజానికి, ఏకత్వం నుండి భిన్నత్వం ఏర్పడడంలో ప్లాంక్ అనే సైంటిస్టు సూచించిన కాలమానాన్ని స్వీకరించి చూస్తే బిగ్ బాంగ్ జరిగి, ప్రకృతిసృష్టి 1043 సెకండ్లలో మొదలైంది. కాంతి సెకనుకు 186000 మైళ్ళ వేగంతో పయనిస్తుందని మనకు తెలుసు. మొట్టమొదట విశ్వశక్తులలో గురుత్వాకర్షణశక్తి వేరుపడింది. రెండోదశలో స్ట్రాంగ్ ఫోర్స్ వచ్చింది. అప్పటికి అణువులు యింకా ఏర్పడలేదు. అణుకేంద్రాలను కలిపివుంచే శక్తి ప్రకృతిలో సిద్ధమయింది. స్ట్రాంగ్ ఫోర్స్ వేరుకావడంలో విశ్వ విస్తరణ వేగం పెరిగింది. అప్పటినుండీ పరస్పరం విశ్వంలో ఈ విస్తరణ సాగుతూనే వుంది. తరువాత దశలో క్వార్క్ లు, వ్యతిరేక క్వార్క్ లు బయలుదేరి పరస్పరం తారసిల్లి హరించిపోయాయి. పదార్థానికి తొలిదశ ఈ క్వార్క్ మాత్రమే. అలా తారసిల్లగా అదనంగా వున్న క్వార్క్‌ల వల్ల విశ్వపదార్థం రూపొందింది. ఇందులోనే ఎలక్ట్రానులు, పార్టికల్స్ వున్నాయి. బిలియన్ క్వార్క్‌లు ఢీకొంటే అదనంగా ఒక్క క్వార్క్ మిగిలి అలాంటివన్నీ కలసి పదార్థంగా వచ్చాయి. తరువాత దశలో విద్యుదయస్కాంత శక్తి విడిపోయి బయటపడింది. ఈ లక్షణం ఫోటాన్లలో వుంది. చివరగా రేడియో యాక్టివ్ ఒకే చూపే వీక్ ఫోర్స్ (అణుధార్మికశక్తి) విడివడింది. దీనివల్లనే సూర్యరశ్మి మనకు వస్తున్నది.విశ్వం చల్లబడే కొద్దీ క్వార్క్‌ల నుండి ప్రోటానులు, న్యూట్రాన్లు వచ్చాయి. ఇంకా చల్లబడగా అణువులు రూపొందాయి. అలావున్న విశ్వ పరిణామంలో ఎక్కడబట్టినా శక్తి(ఎనర్జీ) ప్రాధాన్యతే వుండేది. పదార్థ విజృంభణ ఆ తరువాతే వచ్చింది. చల్లదనం ఎక్కువ అవుతుంటే గురుత్వాకర్షణ శక్తికి మూలంగా పదార్థం ఆసరా యిచ్చింది. పదార్థం ఘనీభవించి వివిధ రూపాలు దాల్చింది. పదార్థంలో 99 శాతం అంధకారమయం అని మరచిపోరాదు. విశ్వం విస్తరణ చల్లారుతుండడం సాగిపోగా పదార్థంకు విద్యుదయస్కాంతశక్తి భిన్నమార్గాలు అవలంబించాయి. హైడ్రోజన్, హీలియం, లిథియం అణువులు ఏర్పడేటందుకు వీలుగా ఎలక్ట్రాన్లను న్యూక్లి వశపరచుకుంది. అప్పటినుండే విశ్వం కనిపించసాగింది. వెలుగు(ప్రోటాన్లు) యధేచ్ఛగా విహరించింది. విశ్వంలో వుండే ఈ ప్రోటాన్లనే మైక్రోవేవ్ రేడియేషన్ అంటున్నాం.కోబ్ టెలిస్కోపు ద్వారా విశ్వంలో మైక్రోవేవ్ రేడియేషన్ అలల్ని పదార్థం తొలుత ఏర్పడిననాటి స్థితిని చూడగలుగుతున్నారు.పాలపుంతలు ఏర్పడడం, గురుత్వాకర్షణ వలన ఈ పరిస్థితి కొనసాగడం దీని వలన క్వాసార్లు, నక్షత్ర సముదాయాలు తలెత్తడం విశ్వపరిణామంగా పేర్కొన్నారు. విశ్వవిస్తరణ మాత్రం సాగిపోతూనే వుంది. హేతువాదం బలపడుతునే ఉంది.



# పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

### బిక్యనాయక్ స్మారక స్థూపావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/దేవరకొండ :** పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని, అధికారం ఉన్న లేకున్నా ప్రజల కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఐ పోరాటాలు అజేయం, అజరామరం అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంలు అన్నారు. డిండి మండలంలోని జాల్‌తండాకు చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త రమావత్ బిక్యనాయక్ స్మారక స్థూపావిష్కరన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పల్లా వెంకట్‌రెడ్డి, నెల్లికంటి సత్యంలు సిపిఐ జెండాను ఎగరవేశారు. అనంతరం బిక్యనాయక్ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు పేదల పక్షమేనన్నారు. ప్రజలు బుర్జువా పార్టీల మాయలో పడి కమ్యూనిస్టు పార్టీని వీడొద్దన్నారు. పదవులకు, ప్రలోబాలకు ఆశపడకుండా ఉండేది కేవలం కమ్యూనిస్టులేనన్నారు. గ్రామాల్లో ప్రజలు కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని, యువత, మహిళలు, రైతులు కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు. సమాజంలో కమ్యూనిస్టులకున్న గౌరవం ఎవరికి ఉండదని ప్రజలు ఆలోచించి సందర్భం ఏదైనా కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని సూచించారు. సిపిఐ సీనియర్ కార్యకర్త కామ్రేడ్ రమావత్ బీక్యనాయక్ సిపిఐలో చేరిన నాటి నుండి చనిపోయిన నాటి వరకు ఎర్రజెండాను వీడకుండా పోరాటాల్లో చురుకుగా పాల్గొనే వాడని, ఏనాడు తన కోసం పదవులను ఆశించలేదన్నారు. నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా బీక్యనాయక్ కడవరకు ఎర్రచొక్కానే ధరించాడని, అలాంటి కార్యకర్త ఆశయాలను కొనసాగించడం కోసం బీక్యనాయక్ కుటుంబ సభ్యులు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని వారు సూచించారు. అనంతరం బీక్యనాయక్ కుటుంబ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, నెల్లికంటి సత్యంలను శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు పల్లె నర్సింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు బుచ్చిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, కార్యవర్గ సభ్యులు రవీంద్రశర్మ, కేశవులు, హుస్సేన్, వెంకటేశ్వర్లు, వెంగలయ్య, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, శాఖ కార్యదర్శులు చక్రి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, రాములు, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

### ఎఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు యుగంధర్, మహేందర్


**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి యుగంధర్, రాష్ట్ర సమితి సభ్యుడు బోనగిరి మహేందర్‌లు ఆరోపించారు. శుక్రవారం ఏఐవైఎఫ్ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏపిలోని తిరుపతిలో మే 15 నుంచి 18 వరకు జరగనున్న ఎఐవైఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పోస్టర్ విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో నిరుద్యోగ సమస్య అధికమయ్యిందని, యువతకు ఉపాధి కల్పించడంలో కాలయాపన చేయడం మూలంగానే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని వారు విమర్శించారు. మే 15న తిరుపతిలో జరగనున్న మహాసభల ర్యాలీ, బహిరంగ సభకు వెయ్యి మంది పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. వెంకటేష్, చిన్న సదాశివ్, అవినాష్, రమేష్, దామోదర్, అఖిల్, మురళి, భాస్కర్, రవి, రమేష్, సురేష్ పాల్గొన్నారు.



# గీత కార్మిక మహిళలను బహిష్కరించిన వారిపై చర్యలు

### గీత పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం డిమాండ్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ తాళ్ళరాంపూర్ గ్రామంలో గీత కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలను శ్రీరామ నవమి రోజున దేవాలయంలోకి రాకుండా సాంఘిక బహిష్కరణ చేసిన గ్రామ అభివృద్ధి కమిటీపై చర్యలు తీసుకోవాలని గీత పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవన్‌లో జరిగిన గీత పనివారల సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 కుటుంబాలకు చెందిన మహిళల ఈత వనం చెట్లను గ్రామస్తులు తగులబెట్టారని, దీంతో ఆ కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయరన్నారు. బాధితులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని, గ్రామ అభివృద్ధి కమిటీపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ నేతృత్వంలో రాష్ట్ర మంత్రులను కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నాయకులు అనంతుల జానయ్య, మహిళ నాయకురాలు దేశగాని హేమలత పాల్గొన్నారు.




# 'కగార్' పేరుతో ఆదివాసీలపై దాడులు

### మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి భద్రతా బలగాలను వెనక్కి పిలిపించాలి

### అఖిలపక్షాలు, ప్రజాసంఘాల డిమాండ్ ఖమ్మంలో మానవహారం



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆపరేషన్‌ను కగార్ పేరుతో ఆదివాసీలపై దాడులు జరుగుతున్నాయని, జీవించే హక్కును హరించివేస్తున్న కేంద్రప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని ఆపరేషన్‌ను కగార్ వెంటనే నిలిపివేయాలని వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న నరమేధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఖమ్మం జెడ్పి సెంటర్‌లో మానవహారాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయపక్షాల నేతలు, ప్రజాసంఘాల బాధ్యులు మా ట్లాడుతూ అడవిలో ఉన్న ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ, కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారులు ముఖ్యం గా అదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్రప్రభు త్వం కగార్ ఆపరేషన్‌ను ప్రారంభించిందని ఆరోపించారు. పారామిలటరీ, గ్రేహౌండ్స్, సిఆర్‌పిఎఫ్, బస్తార్ ఫైటర్స్ ఇలాఅన్నిరకాల సైనిక బలగాలు మావోయిస్టుల మాటున ఆదివాసీలపై దాడులు చేస్తున్నారన్నారు. పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ సరిహద్దుల్లో మోహరించాల్సిన బలగాలను, దేశపౌరులపైన మోహరిస్తూ ప్రాణాలను హరించడం సరికాదన్నారు. మావోయిస్టులను తుదముట్టించడమే లక్ష్యమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మాట్లాడటం అప్రజాస్వామికమన్నారు. శాంతిచర్చలు జరపాలని ఇప్పటికే పలుమార్లు మావోయిస్టులు లేఖలు విడుదల చేశారన్నారు. తక్షణం శాంతిచర్చలకు కేంద్రం సుముఖత ప్రకటిస్తూ, కగార్‌ను నిలిపివేయాలని కోరారు. కగార్ పేరుతో పోలీసులు చేస్తున్న యుద్ధ వాతావరణాన్ని వెంటనే నిలిపివేయాలని, కేంద్ర బలగాలను ప్రభు త్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రజాస్వామ్యబద్ధంగా మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. కాకి భాస్కర్, రవి మారుత్ సమన్వయకర్తలుగా వ్యవహరించగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, కాంగ్రెస్ నాయకులు, మాజీఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, ఎన్డి కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పీపుల్స్ జేఏసి కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ యాలమంచిలి రవీంద్రనాథ్, గోపగాని శంకర్‌రావు, స్వర్ణ సుబ్బారావు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లాకార్యవర్గ సభ్య లు యర్రా బాబు, శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, పగడాల నాగరాజు, కిషన్‌నాయక్, యర్లముడి కృష్ణయ్య, విప్లవ్‌కుమార్ పాల్గొన్నారు.



# కార్మిక హక్కుల రక్షణకు పోరాటం

### ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పిలుపు

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడే వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గద్వాల ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ అడ్డాలో గద్వాల కోట ముందు మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికలతో కలసి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు కార్మిక అమరవీరులకు నివాళులు అర్పించి చికాగో చరిత్ర, కార్మిక వర్గ పోరాటాన్ని గుర్తు చేశారు. అలాగే నేడు మన దేశంలో 50 కోట్ల మంది అసంఘటిత రంగంలో కార్మికులు పనిచేస్తున్నారని వారికి ఎలాంటి భద్రత, ప్రభుత్వ వెల్ఫేర్ బోర్డులు, ఇన్సూరెన్సులు లేవని ఈ దేశానికి సంపదని సృషిస్తున్న కార్మికులను పట్టించుకోకపోవడం బాధాకరమని నేడు బీజేపీ ప్రభుత్వం ఉన్న చట్టాలను నిర్వీర్యం చేసి ఇంకా ఇబ్బందులు కల్పించడ దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా పాలకులు శ్రమజీవుల భవిష్యత్తు కై కృషి చేయాలని కోరారు. ప్రతి కార్మికుడు మేడే స్ఫూర్తితో తమ హక్కులకై నడంబిగించి పోరాడాలని పిలుపంచారు. ఈ కార్యక్రమంలో asif జిల్లా కార్యదర్శి బి ప్రవీణ్, ఏఐటీయూసీ నాయకులు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్ వలీ, వెంకట్రములు, దర్మన్న, ప్రభుదాస్ , రైల్వే, పాషా. ఆటో ముగ్బుల్, బడేశాబ్, పవన్, షాలి మియా, మల్కీ, శివ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## జిల్లా పరిశ్రమల కేంద్రంలో ఒప్పంద పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** రైజింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఆఫ్ ఎంఎస్ఎంఇ (ర్యాంప్) కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంస్థ అభివృద్ధి కేంద్రంలో ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ జరుగుతోందని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ర్యాంప్ పథకం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి, మార్కెట్ విస్తరణ, సాంకేతిక ఆధునికరణకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో జిల్లాలో ఏర్పాటు చేసిన సంస్థ అభివృద్ధి కేంద్రంలో మేనేజర్, సహాయ మేనేజర్ పోస్టులను ఒప్పంద పద్ధతిన భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం www.nimsme.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ చీఫ్ సెక్రటరీని కలిసిన టిఎన్‌జిఓస్ కార్యవర్గం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ చీఫ్ సెక్రటరీగా పదవీబాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రామకృష్ణారావును సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జెఎసి రాష్ట్ర చైర్మన్, టిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.హుస్సేన్(ముజీబ్) అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపామని జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు ఇతరత్రా సమస్యలపై చర్చించామని తెలిపారు. జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టిఎన్‌జీఓ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్‌రెడ్డి హాజరై పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు .ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

## బొగ్గు గనుల అమ్మకానికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి




**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను అమ్మకానికి పెట్టి బొగ్గు పరిశ్రమను నాశనం చేస్తోందని ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ ఆరోపించారు. దీనికి నిరసనగా కార్మికవర్గం ఉద్యమించాలని, మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీరాంపూర్‌లోని జిఎల్‌బికెఎస్ కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి చాంద్ పాషా అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కొత్త గనులు రాకుండా, బొగ్గు ధర పెరగకుండా అడ్డుకుంటోందని విమర్శించారు. అదానీల బొగ్గును అధిక ధరలకు కొనుగోలు చేస్తూ, ప్రధాని మోడీ తన మిత్రులైన అదాని, అంబానీలకు దేశ వ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలను అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని అన్నారు.సార్వత్రిక సమ్మె పిలుపులో ఏఐటియుసి, ఐఎన్‌టియుసిలు భాగస్వాములుగా ఉన్నందున, సింగరేణి గని కార్మికులను భాగస్వాములను చేసేందుకు అన్ని కార్మిక సంఘాలు ముందుకు రావాలని, సమ్మెను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ, ప్రధాన కార్యదర్శి జె. సీతారామయ్య, నాయకులు పోతుల కృష్ణయ్య, నరేష్, రామకృష్ణ, మేకల రామన్న, కాపు కృష్ణ, దేవయ్య, నరసింగం, మల్లేష్, టి.శ్రీనివాస్, మొండయ్య, అశోక్, రాయమల్లు, చంద్రన్న, బాబు, శేఖర్, సంతోష్ పాల్గొన్నారు.

## ఆధార్ కోసం తప్పని తిప్పలు..!

**ప్రజాపక్షం/ముధోల్ :** ప్రతి పౌరుని కిప నేటి యుగంలో ఆధార్ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వాలు వివిధ పథకాలు అమలు చేస్తున్నాయి. ఆధార్ లేనిది ఏ ప్రభుత్వ సేవలు పొందలేరు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆధార్ లేని పౌరుడు లేడు. ప్రభుత్వం ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు ఉండేలా గతంలో ఎన్నో కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఆధార్ సేవలందించారు. యూపీఏ హయంలో ప్రారంభమైన ఆధార్ సేవలు అప్పుడు ప్రభుత్వమే ఉచితంగా ప్రజలకు ఆధార్ కార్డులను జారీ చేసింది. తదనంతర కాలంలో ప్రజలకందించే సేవలను బట్టి ధరలను నిర్ణయించి ప్రభుత్వాలు లైసెన్స్ లు అందించి ఆధార్ సెంటర్ల ఏర్పాటుకు అనుమతినిచ్చారు. నూతనంగా ఆధార్ కేంద్రాలు ఏర్పడినప్పుడు కూడా ప్రజలకు సకాలంలో సంబంధిత అన్ని సేవలందాయి. గతంలో ఎన్నో కేంద్రాలున్న ఆధార్ కార్డు సేవలు సులభంగా అందాయి. ఇప్పుడు మునుపటి కంటే తక్కువ ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉన్న సేవలు మాత్రం అందడం లేవు, ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో గతంలో రెండు ఆధార్ కేంద్రాలు ఉండేవి ఇప్పుడు ప్రభుత్వం ఒక ఆధార్ కేంద్రానికి అనుమతివ్వడంతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఒక కేంద్రం నడుస్తోంది.గతంలో ఎన్నో రోజుల పాటు సర్వర్ రాక ఆధార్ కేంద్రంలో తాత్కాలిక సేవలు మాత్రమే అందుతున్నాయి. ముఖ్యంగా కొత్త ఆధార్ కార్డులకైతే మోక్షమే లేనట్లుంది. చదువు కోవడానికి బడికెళ్లడానికి,రేషన్ కార్డులో పేరు భర్తీ చేయాలన్న ఆధార్ అప్పనిసరి మారిన పరిస్థితుల్లో కొత్త ఆధార్ కార్డులు కాకపోవడం నిరాశపరిచే విషయమే. ఉన్నతాధికారులు ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలను గమనించి దీనికి సంబందించిన సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉన్నత లక్ష్యాలే విద్యార్థుల ధ్యేయం

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని, వాటిని సాధించేందుకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ ఎంఎల్‌ఏ కోవ లక్ష్మి తో కలిసి గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొలి బ్యాచ్ పదో తరగతి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. తొలి ప్రయత్నంలోనే పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాల వైపు విద్యార్థులు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పరీక్షల్లో మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థులను ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐవిఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లోని ఐవిఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఐవిఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఐవిఎంల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవర్, విజయేందర్ ఉన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెంటా కుర్దు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ దశలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల సర్వేని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ బాల గంగాధర్, ఎంపిఓ మధుకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## వడదెబ్బ నివారణపై విస్తృతస్థాయిలో అవగాహన

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వడ దెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు విస్తృతస్థాయిలో అవగహన కార్యక్రమాలు చేపట్టాలని ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించాలన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారివారి శాఖల ప్రణాళికకనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయాల్సినవి చేయకూడని వాటిపై క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రమాణాలు పెట్టుకోకూడదని, చల్లధనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించటం వంటివి చేయాలని త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పని చేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రతో వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురతే వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లే తక్షణ చికిత్స చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ప్రాణ నష్టం జరగకుండా ప్రజల్లో అవగాహన

కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతి-నిధి:** వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వడదెబ్బ భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండు టెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం వంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించాలన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు ఇతర శాఖల జిల్లా అదికారులు వడదెబ్బ నివారణపై వారి వారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి ,చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పని సరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాదారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదువుతూ తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పని సరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర హితువు పలికారు. మద్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోని ఉండాలని ఒక వేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపి ధరించడం ,తువ్వాలు, చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండి వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని చల్లధనాన్ని అందించే నీడ ప్రదేశాలో ఉండాలన్నారు. అన్ని ఆసుపత్రులు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సిహెచ్‌సీలలో వైద్యాధికారులు,సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ వడదెబ్బ, నివారణ ఔషదాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.

## విద్యార్థిని సత్కరించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని వాసవి పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో డివిజన్ స్థాయిలో 576 మార్కులు సాధించినందుకుగాను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సహస్రకు ఎమ్మెల్యే పోచారం రూ. 11 వేల ప్రోత్సాహకాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ స్తాయిలో వాసవి పాఠశాలకు చెందిన విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎంతో గర్వకారణమని, ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు మోటమర్రి నాగరాజు, తాటి రామకృష్ణ, పాఠశాల కరస్పాండెంట్ విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ లక్ష్మి, శ్వేత, ఉపాధ్యాయ బృందం, జలీల్, శ్రీనివాస్, నాగరాజు, నర్సింలు, రేఖ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాపక్షం/నస్పూర్:** జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో 75ప్లస్ కేటగిరీలో సింగిల్స్, డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన జిల్లా క్రీడాకారుడు పి.రాజలింగు అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ టోర్నమెంట్‌కు ఎంపికైన రాజలింగుకు బ్యాడ్మింటన్ సంఘం తరుపున 20వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల గోవాలో జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో కాంస్య పతకం సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం
# కానిస్టేబుల్ సస్పెన్షన్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రుద్రూర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సిద్ధిరాం చిన్నయ్య (2135) కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ సీపీ సాయిచైతన్య ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో 24 గంటల్లో మరో కానిస్టేబుల్‌పై వేటు పడటం కలకలం రేపింది. గురువారం 6వ టౌన్ పోలీస్‌స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ గజానంద్‌ను సస్పెండ్ చేసినా సీపీ సాయిచైతన్య మరోసారి సిద్ధిరాం చిన్నయ్య (2135) కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. నిర్మల్ జిల్లా నర్సాపూర్ మంలం తెంబుర్తి గ్రామానికి చెందిన రావుల నాగభూషణం అనే వ్యక్తికి ఆర్మీలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి అతని నుంచి కానిస్టేబుల్ చిన్నయ్య రూ. 2లక్షలు తీసుకున్నాడు. ఇప్పటికీ ఎలాంటి ఉద్యోగం ఇప్పించకపోవటంతో బాధితుడి ఫిర్యాదు మేరకు 1వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అదేవిధంగా నిర్మల్, ఖానాపూర్ ప్రాంతాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడ్డాడని ఆరోపణలున్నాయి. అప్పులు ఇచ్చి పది శాతం కన్నా ఎక్కువ వడ్డీని వసూలు చేసినట్లు ఆరోపణలు రావటంతో విచారణ జరిపించి చిన్నయ్యపై సస్పెన్షన్ వేటు వేశారు.

## గ్రామ చెరువు శిఖం భూమి కబ్జా కాకుండా చూడాలని ఫిర్యాదు



**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ మండలంలోని హన్మాజిపేట్ గ్రామ పెద్ద చెరువుకు సంబంధించిన గ్రామ శిఖం భూమిని కొంతమంది ప్రయివేటు వ్యక్తులు పెద్ద పెద్ద యంత్రాలతో మట్టిని నింపుతు కబ్జా చేస్తున్నారని గ్రామానికి చెందిన రైతులు నాయకులు శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోసువర్ణకు ఫిర్యాదు అందజేశారు. అనంతరం రెవెన్యూ, సాగునీటి శాఖల అధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకం ద్వారా చెరువులో పూడిక తీయడం ద్వారా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందేదని, కొందరు ప్రయివేటు వ్యక్తులు చెరువు శిఖానికి గండివేసి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని వారి నుంచి చెరువు భూమి కబ్జా కాకుండా చూసి రైతులకు సాగునీరు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, నాయకులు సంజీవులు, వెంకా గౌడ్, అక్బర్, సాయిబాబా, సాయిలు, సాయిరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాపల్లి శ్రీనివాస్‌కు ‘మేడే శ్రమశక్తి’ పురస్కారం




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రాపల్లి శ్రీనివాస్‌కు మేడే శ్రమశక్తి పురస్కారం అందుకున్నట్లు తెలిపారు. బీడీ కార్మికుల సంక్షేమ ఆర్థిక అభివృద్ధి కోసం గత రెండు దశాబ్ధాలుగా రాష్ట్ర వ్యాప్తంగా బీడీ కార్మికుల సంక్షేమం పెన్షన్ కోసం జీవన భృతి కోసం అహర్నిశలు కృషి చేసిన పోరాటాలు చేసినందుకు 2025 శ్రమశక్తి పురస్కారంను ప్రిన్సిపాల్ సెక్రటరీ కార్మిక ఉపాధిశిక్షణ కర్మాగారాల శాఖ కిషోర్ ఉన్నత కార్మికశాఖ అధికారులు హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో మేడే గురువారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కార్మిక సంక్షేమం కోసం విశేషంగా కృషి చేసినందుకు కార్మిక శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడే శ్రమశక్తి పురస్కారం అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ద్వారా బీడీ కార్మికులకు జీవనభృతిని ప్రకటనను సాధించటంతో పాటు 4 లక్షల బీడీ కార్మికులకు జీవనభృతి అందడం కోసం లేబర్ రైట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులుగా చేసిన కృషిన వినతులు పోరాటాల ఫలితంగానే బీడీ కార్మికులు జీవనభృతి పొందుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పురస్కారం అందుకున్నట్లు తెలిపారు.

## బాలికల భవిష్యత్‌కు బలమైన బాట ‘బాలశక్తి’

కలెక్టర్ అభిలాష అభినవ్




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ సంస్థలో రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు,రీజినల డైరెక్టర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల,విద్యాశాఖ సెక్రటరీ యోగితారాన అహ్వానం మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలలలో అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంలోని నాలుగు కీలక అంశాలైన హెల్త్ అండ్ వెల్నెస్,ఫైనాన్షియల్ లిటరసీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఎన్స్పోజర్ విజిట్స్ పై విస్తృతంగా వివరించారు. బాలశక్తి కార్యక్రమంలో ఆరోగ్యం, వెల్నెస్,ఆర్థిక అవగాహన, నైపుణ్య అభివృద్ధి, సామాజిక సంస్థల సందర్శనలపై కేంద్రంగా పని చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, బాలికలకు పోషకాహారం, కళ్లద్దాలు, అవసరమైన వైద్యసాయం అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ రమేష్,జాయింట్‌డైరెక్టర్ లక్ష్మీ నరసమ్మ,జిల్లాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS

కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## టీజీఎంఆర్ జెసి విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ముత్తారం:** ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధిం చిన తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష అభి నందించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలంలోని కేషనపల్లి గ్రామానికి చెందిన చొప్పరి మల్లేశ్వరిశంకర్ దంపతుల కుమార్తె సాహిత్య సీనియర్ ఇంటర్ ఎంపిసిలో 1000కి 947 మార్కులు సాధించిన విద్యార్థిని ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా ర్థులు అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లా ప్రగతిని రాష్ట్ర వ్యాప్తంగా ఇనుమడిం ప చేసిన విద్యా ర్థులను అ భినందించారు. అదే విధంగా కష్టపడి చదువుతై దేశ సమగ్రాభి వృద్ధికి దోహదపడాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయా లని కొనియాడుతూ మార్కులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక వర్గానికి, యాజమాన్యానికి శుభాభినందనలు తెలియజేశారు.

## జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహి స్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సీతారాంపూర్‌లోని ఐవివై పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలని, జిల్లా విద్యాశాఖ ఆధ్వ ర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐవివై పాఠ శాల సహకారంతో 40 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 30 రోజుల పాటు కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో థియరీ, ప్రాక్టికల్స్‌పై దృష్టి పెట్టి విజయవంతంగా కోచింగ్ పూర్తి చేయాలన్నారు.అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రడ్డి, ఐవివై స్కూల్ చైర్మన్ పసుల మహేస్, కో చైర్మన్ శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం కల్పించండి

హాజరు శాతం తక్కువ ఉండటంతో పరీక్షలకు నిరాకరణ

ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం



**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి :** వివిధ కారణాలవల్ల, ఆరోగ్య సమస్యల వల్ల తెలంగాణ రాష్ట్రం లోని పాలిటెక్నిక్ విద్యార్థులు హాజరు శాతం తక్కువ ఉండడంతో ఫైనల్ పరీక్షలకు అర్హత సాధిం చలేకపోయారని, మానవీయ కోణంలో ఆలోచించి విద్యార్థులకు రాబోవు జూన్‌లో పరీక్షలు రాయించి న్యాయం చేయాలని ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖనిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యల వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 1400 నుండి 1500 మంది విద్యార్థులు హాజరు శాతం తక్కువ ఉండడంతో వివిధ సెమిస్టర్లకు చెందిన పరీక్షలకు అనుమతి నిరాకరించడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచారంగా మారిందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫైనల్ పరీక్షలకు అనుమతినిచ్చి ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాలజిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్‌పి అశోక్ కు మార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధ ర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు,ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్‌పి అశోక్ కుమార్ సూచించారు.

## చిగురుమామిడి మండల సిపిఐ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చిగురుమామిడి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. శుక్రవారం సిపిఐ మండల 19వ మహాసభ జరిగింది. ఈ మహా సభలో చిగురుమామిడి మండల సిపిఐ కార్యదర్శిగా లంబాడిపల్లికి గ్రామానికి చెందిన నాగెల్లి లక్ష్మారెడ్డి, మండల సహాయ కార్యదర్శులుగా ఒగులాపూర్ గ్రామానికి చెందిన బూడిద సదాశివ, ముల్కనూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి వెంకటేష్, రేకొండ గ్రామానికి చెందిన చాడ శ్రీధర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ప్రకటించారు.

## 6న జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు వెల్లడి**

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జల్లాలోని నిరుద్యోగ యువకులకు కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ లో ఉద్యోగాల కల్పనకు మే 6న మంగళవారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సము దాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధి కారి వై. తిరుపతిరావు శుక్రవారం తెలిపారు. కెఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ సంస్థలో 50 వేర్ హౌసింగ్ అసోసియేట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 1835 లోపు, ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 6న ఉద యం 11గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో రూమ్‌నెం.225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో తమ పేరు నమోదుచేసుకోవాలని,మరిన్ని వివరాలకు 6309518695, 7093172221, 7093172221, 709317222 8985336947, నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయండి!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నూతన చీఫ్ సెక్రటరీ రామ కృష్ణరావును రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్ శుక్రవారం కలిశారు. సీఎస్‌కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలన్నారు. సీఎస్ అనుభవం, పరిపాలన నైపుణ్యంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తెలిపారు.

# ప్రజలకు మరింత చేరువగా ఉంటా

వారంలో మూడు రోజులు

'ఎమ్మెల్యే ఆన్ వీల్స్'

మానకొండూరు ఎమ్మెల్యే

కవ్వంపల్లి సత్యనారాయణ

హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:**ప్రతివారంలో మూడు రోజులు 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమా లతో ప్రజలకు మరింత చేరువగా ఉంటానని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణ తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రా మంలో 'ఎమ్మెల్యే ఆన్‌వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, కలెక్టర్ హాజరయ్యారు. గ్రామంలో నెలకొన్న క్షేత్ర స్థాయి సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా, వాటిని తక్షణమే శాసనసభ్యులు డా.కవ్వ ంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిష్కరించారు. అనంతరం మానకొం దూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రీచ్‌ది అన్‌రీచ్డ్ అనేథీమ్‌తో ఎమ్మెల్యే అన్ వీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభు త్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే యాప్‌ను తయారు చేయించి ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంచామని, ఈ యాప్‌ను నియోజకవర్గంలోని 2.28లక్షల మంది ఓటర్ల ఐడికి అనుసంధానం చేయించామని వెల్లడించారు. మండల స్థా యిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే సంబంధిత మం త్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరి ష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. రెవె న్యూ, పంచాయితీ రాజ్, పోలీస్, తదితర శాఖల పరిధిలో ప్రజలకు సమస్యలు ఉంటే తెలియ జేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతారంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంజూరు చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో మళ్లీ తిరిగి అసైన్‌మెంట్ కమిటీల ద్వారా నిరుపేద ప్రజలకు భూమిని పంపిణీ చేసే సౌకర్యం ఉంటుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకు గ్యా స్ సిలిండర్, పెన్షన్, 200 యూనిట్ల లోపు వి ద్యుత్ వినియోగానికి గ్యాస్ సబ్సిడీ, తదితర అం శాలపై ప్రజలు లేవనెత్తిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ సుదర్శన్‌రెడ్డి, తహశీల్దార్ ఫారుక్, ఎంపిడిఓ శశికళ, సిఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపిఓ శ్రీనివాస్, రెవెన్యూ, పం చాయతీరాజ్, సెస్ అధికారులు పాల్గొన్నారు.

## వానకు కొట్టుకుపోయిన ధాన్యం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో గురువారం రాత్రి కురిసిన అ కాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయా నికి ఒక్కసారిగా వర్షం పడటంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతుల ధాన్యం కొట్టుకుపోయాయి. మూడు ఎకరాల పంటపొలం సాగు చేసి కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకురాగా సుమారు రెండు ఎకరాల ధాన్యం కొట్టుకుపోయినట్లు వారు తమ ఆవేదనను వెల్లబుచ్చారు. కొనుగోలు కేం ద్రాల్లో ధాన్యం పోసి 20 రోజులు అవుతున్న కనీసం కాంటలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు కొనుగోలు కేంద్రా ల నిర్వాహకుల చుట్టూ తిరిగిన పట్టించుకో లేదని చివరకు తాము నష్టపోవాల్సి వచ్చిందని రైతులు బోరున విలపించారు. అదేవిధంగా ము త్తారం మండలంలోని ఓడేడు గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర పల్లి ప్రధాన రోడ్డుపై భారీ వృక్షం పడిపోవడంతో మూడు విద్యుత్ స్తంభాలు కూలిపడ్డాయని, దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిముద్దయినట్లు వారు బోరున విలపిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీ కృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డి.సి.పి కరుణా కర్‌తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణపైసమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధి కంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని, ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలన్నారు. పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచి ంచారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లై టింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పా టు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. లారీలు, ట్రాక్టర్‌లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్‌సింగ్, పెద్దపల్లిమున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసిపిలు రమేష్, కృష్ణ, కలెక్టరేట్ పర్య వేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ సిఐ, ఎస్ఐలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కార్మికులను విస్మరిస్తూ అనుకూలమైన నిర్ణయాలు

సిపిఐ పట్టణ కార్యదర్శి

పంతం రవి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం పవర్‌లూమ్ కార్మికులను ఆసా ము లను విస్మరిస్తూ యజమానులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటుందని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సుభాష్‌నగర్ కార్మిక భవనంలో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాలుగు సంవత్సరాల క్రితం బతుకమ్మ చీరలకు ఇచ్చినకూలినే మళ్లీ మహిళా శక్తి చీరలకు అదే కూలీని కార్మికులకు ఆసాములకు కలిపి 11 రూపాయలు ఇవ్వాలని చెప్పడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో సిరిసిల్లలో ఉత్పత్తి అవుతున్న బతుకమ్మ చీరల్లో యజమానులు చాలా లబ్ధి పొందారని, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నోసార్లు అసెంబ్లీ సాక్షిగా స్వయంగా ముఖ్య మంత్రే ప్రకటనలు చేశారని ఆ విషయాన్ని మరిచి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా యాజమా న్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ పవర్‌లూమ్ కార్మికుల ఆసామల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వము చేనేత జౌళి శాఖ అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని దీని ద్వారా ప్రస్తుతం మార్కెట్లో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుకూలంగా ధరలను పెంచి కార్మికుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు యారన్ సబ్సిడీని కార్మికుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల చంద్రబాబు, సంఘం అధ్యక్షులు అజ్జ వేణు, గాజుల లింగము, జంగం జనార్ధన్, సదానందం, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్‌తో యువతకు ఉపాధి

**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సింగరేణి కార్మిక కుటుం బాలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామని ఆర్జీ1 జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిఎం కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో అన్ని ప్రాంతాలకు నీటిని సరఫరా చేసేందుకు పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తున్నామన్నారు. లక్ష్యం మేరకు బొగ్గు ఉత్పత్తితోపాటు రవాణా చేపడుతున్నామని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబంధించిన వార్షిక వివరాలను ఆయా బొగ్గు గనులు, ఉపరితల గనుల వారీగా వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పి స్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజనీర్ డివి.రావు, ఎస్ఎంవో డాక్టర్ అంబిక, అధికారి అంజనేయులు, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, డీజీఎం సివిల్ వరప్రసాద్, డీజీఎం ఏరియా వర్క్‌షాపు జితేందర్‌సింగ్, డీజీఎం పర్చేస్ బీమా, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పీవో హనుమంతరావులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చోరీకి గురైన 102 మొబైల్ ఫోన్లు సుమారు 20 లక్షల విలువగల స్వాధీనం చేసుకొని బాధితులకు శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్‌పి అశోక్ కుమార్ మాట్లాడుతూ పోయిన సెల్‌ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామా జిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన,చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఇఐఆర్ వెబ్‌సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిఇఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ ఫోన్ దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో, ఆనెంబర్ వారికి ఫోన్‌చేసి వారికి అప్పగించాల్సిందిగా ఎస్‌పి సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయ దంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖాన్ సిఈఐఆర్ టీంల ను జిల్లా ఎస్‌పి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్‌ఖాన్ , ఆర్ ఎస్సై కృష్ణ, సిఇఐ ఆర్‌టీం హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్ అజర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో గాడితప్పిన పరిపాలన!

* గోదావరిఖనిలో మళ్లీ 'జాఫర్' జమానా కానవస్తోంది

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర విమర్శలు



**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గంలో పరిపాలన గాడి తప్పిందని, అధికార పార్టీ నేతలే ప్రభుత్వ అధికారులను బెదిరించడం విడ్డూరంగా ఉందని, రామగుండం పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో మళ్లీ 'జాఫర్' జమానా కానవస్తోందని రామగుండం మాజీ ఎమ్మె ల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తీవ్ర విమర్శలు చేశారు. శుక్ర వారం గోదావరిఖనిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రామ గుండంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ ఇక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేస్తున్నారని, మీడియాకు కూడ రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అంతర్గాం మండల తహసీల్దార్‌పై కాంగ్రెస్ నాయకుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టి పంపించడం జరిగిందన్నారు. గోదావరిఖనిలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తనిఖీకి వచ్చిన పెద్దపల్లి డిఎంహెచ్‌ఒను స్థానిక కాంగ్రెస్ నాయకుడు బెదిరించడం సరైందికాదన్నారు. ఇప్ప టికైన రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పాలనపై దృష్టి సారించాలన్నారు. అధికారులను బెది రిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో రామగుండం మాజీ డిప్యూటి మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, మాజీ కార్పొరేటర్లు కల్వ చర్ల కృష్ణవేణి, గాదం విజయ, నడిపెల్లి మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించాలి

-డిఆర్‌డిఎ పిడికి ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మాకు గత నాలుగు నెల లుగా జీతాలు చెల్లించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆవేదన వ్యక్తం చేశా రు. ఈ మేరకు జగిత్యాల పిడి రఘు వరణ్‌కు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడి స్పందిస్తూ సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి తొందరలోనే జీతాలు వచ్చేలా చూస్తానని తెలియజేశారని రమేష్ తెలిపారు. రమేష్ మాట్లాడుతూ ప్రతి రోజు జాబ్ కార్డు కలిగిన కూలీలను ఉపాధి పనులకు తీసుకెళ్లి పనులు చేస్తూ, రికార్డులు రాస్తూ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకుని పలు పనుల చేస్తున్నామని, కానీ మమ్మల్ని ప్రభు త్వం పట్టించుకోవపోవడం దారుణమన్నారు. ఇప్పటికైన ప్రభు త్వం స్పందించి వెంటనే వేతనాలు చెల్లించాలని సిఎంకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పో న్నం రాజా గౌడ్, గోనపల్లిమహేష్, లక్మన్, తిరుపతి, రేవ తి, జగిత్యాల జిల్లాఫీల్డ్‌అసిస్టెంట్ కార్యవర్గం పాల్గొన్నట్లు తెలిపారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టం రద్దయ్యే వరకూ పోరాడుదాం

* కాశ్మీర్‌పై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నాం

* సిద్దిపేటలో మానవహారం ఏర్పాటు చేసిన ముస్లిం జెఎసి




**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణచట్టం రద్దయ్యేవరకు తమ పోరా టం ఆగదని సిద్దిపేట ముస్లిం జాయింగ్ ఆక్షన్ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పి లుపు మేరకు శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబాద్ చౌరస్తా నుండి టిటిడి కల్యాణ మండపం వరకు మానవహారం ఏర్పాటు చేశారు. ఆనంతరం కమిటీ సభ్యులు అబ్దుల్ సమి, ఉబేదర్ రహామాన్‌లు మాట్లాడు తూ వక్ఫ్ చట్టంపై కేంద్రం సర్కార్ జోక్యం తగదన్నారు. ఈ చట్టం వల్ల ముస్లిం సమాజం అలజడి వచ్చిందన్నారు. రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులను కొత్త చట్టం కాలరాస్తుందన్నారు. ఈ దేశం రాజ్యాంగం కల్పించిన విధులు, హక్కులపై నడుస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ముస్లిం సమా జం అందరం కలసి పోరాడుతామన్నారు. మతపరమైన, సాంస్కృతిక, స్వాతంత్ర్య హక్కులను ఈచట్టం కాలరాస్తుందన్నారు. రాజ్యాంగం కల్పిస్తున్న మౌలిక నిర్మాణాన్ని ఈ చట్టం విబేధిస్తుందన్నారు. చట్టం రద్దయ్యే శాంతియుతంగా పోరాటం చేస్తామని తెలిపారు.

**ఉగ్రవాదుల దాడిపై ఖండన:** కాశ్మీర్ లోయల్లో ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముస్లీం జేఎసి నేతలు తెలిపారు. ఈ లాంటి దాడులు పునరావృతం కాకుండ కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. మృతుల ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఈనెల 4న సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే యూజిసెట్ 2025 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఏలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకరావద్దని కలెక్టర్ తెలిపారు. యూజి నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ 1, పాస్‌పోర్టు సైజ్‌ఫొటో, పోస్టుకార్డు సైజ్ పోటో, అధార్‌కార్డు ,పాన్‌కార్డు తదితర ఏదైన గుర్తింపు కార్డును వెంట తీసుకరావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గం టల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉద యం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు మాత్రమే అనుమతించటం జరుగుతుందన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఆర్టీసి బస్సులు సైతం విద్యార్థులను సమయానికి పరీక్ష కేంద్రాలకు చేర్చేలా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పరీక్ష అధికారుల నియామకం, శిక్షణ పూర్తయిందని, విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకొని పరీక్ష రాయాలని ఈ సందర్భంగా తెలిపారు.

# క్రీడ

## శ్రీశాంత్‌పై మూడేళ్ల నిషేధం..



భారత మాజీ క్రికెటర్ శ్రీశాంత్‌పై సస్పెన్షన్ వేటు పడింది. కేరళ క్రికెట్ అసోషియేషన్ ఆయనపై మూడేళ్ల నిషేధం విధించింది. అసోషియేషన్‌కు వ్యతిరేకంగా అసత్యపు ఆరోపణలు, కించపరిచే వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆయనను మూడేళ్ల పాటు సస్పెండ్ చేసింది. భారత జట్టులో సంజూ శాంసన్‌కు చోటుదక్కకపోవడంపై నెలకొన్న వివాదం నేపథ్యంలో కేరళ క్రికెట్ అసోసియేషన్‌కు వ్యతిరేకంగా శ్రీశాంత్ కామెంట్స్ చేయడం సస్పెన్షన్‌కు దారితీసింది. ఇదే అంశాన్ని శ్రీశాంత్ ముందు ప్రస్తావించగా.. సస్పెన్షన్‌కు సంబంధించి కేరళ క్రికెట్ అసోషియేషన్ నుంచి తనకు ఇంకా ఎలాంటి నోటీసులు అందలేదని చెప్పాడు. కేవలం మీడియా ద్వారానే తాను ఈ విషయం తెలుసుకున్నానని అన్నాడు. ఏ కారణం చేత తనను సస్పెండ్ చేశారో తనకు ఇంకా తెలియదని తెలిపాడు. తాను రాష్ట్రానికి చెందిన క్రికెటర్‌కు మద్దతుగా మాట్లాడటం తప్పుకాదని పేర్కొన్నాడు. నోటీసులు అందిన తర్వాత తాను ఏం చేయాలో నిర్ణయించుకుంటానని చెప్పాడు.

## బాదేసిన బట్లర్, గిల్

**6 వికెట్ల.. 224 పరుగులతో గుజరాత్ విధ్వంసం సృష్టించింది**



సొంత ఇలాకాలో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు విధ్వంసం సృష్టించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లను ఉతికేస్తూ బౌండరీల వర్షం కురిపించారు. తొలి వికెట్‌కు 87 పరుగులతో.. భారీ స్కోర్‌కు గట్టి పునాది వేసిన సాయి సుదర్శన్(48) అర్ధ శతకం చేజార్చుకున్నాడు. అయితే.. శుభ్‌మన్ గిల్(76) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా.. జోస్ బట్లర్(64) మరోసారి మెరుపు బ్యాటింగ్‌తో అలరించాడు. వీళ్లిద్దరి దూకుడుతో గుజరాత్ స్కోర్‌బోర్డు పరుగులు తీసింది. ఒకదశలో.. 230 ప్లస్ కొడుతుందనుకున్న గుజరాత్‌ను ఉనాద్కాట్ దెబ్బకొట్టాడు. ఆఖరి ఓవర్లో మూడు వికెట్లు తీయడంతో గిల్ సేన హైదరాబాద్‌కు 225 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. ప్లే ఆఫ్స్‌పై కన్నేసిన గుజరాత్ టైటాన్స్ కీలక పోరులో భారీ స్కోర్ చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ బ్యాటింగ్‌కు ఆహ్వానించగా పవర్ ప్లేలో ఓపెనర్లు సాయి సుదర్శన్(48), శుభ్‌మన్ గిల్(76 38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు)లు దంచికొట్టారు. ఈ కుర్రద్వయం నరేంద్ర మోడీ స్టేడియంలో బౌండరీల వర్షం కురిపించింది. ఎడాపెడా ఫోర్లు బాదేస్తూ స్కోర్ బోర్డును రాకెట్ వేగంతో పరుగులు పెట్టించారిద్దరూ. దాంతో, గుజరాత్ జట్టు పవర్ ప్లేలో వికెట్ కోల్పోకుండా 82 రన్స్ చేసింది.

ఐపీఎల్ చరిత్రలో గుజరాత్‌కు తొలి ఆరు ఓవర్లలో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఇంతకుముందు 780 అత్యుత్తమంగా ఉండేది. స్ట్రాటజిక్ బ్రేక్ తర్వాత జీషన్ బౌలింగ్‌లో సాయి.. క్లాసెన్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత జోస్ బట్లర్(64) అండగా గిల్ మరింత దూకుడుగా ఆడాడు. షమీ వేసిన 10వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన గిల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 10 ఓవర్లకు గుజరాత్ స్కోర్.. 1201. ఉనాద్కాట్ వేసిన 20వ ఓవర్లో సిక్సర్ బాదిన సుందర్ .. ఆ తర్వాత బంతికే వెనుదిరిగాడు. రాహుల్ తెవాటియా(6) గాల్లోకి లేపిన బంతిని అనికేత్ పరుగెడుతూ వెళ్లి అందుకున్నాడు. ఆఖరి బంతికి రషీద్ ఖాన్ సైతం ఔట్ కావడంతో గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 224 రన్స్ చేసింది.

## జింబాబ్వేతో ఏకైక టెస్టు..

**ఇంగ్లాండ్ జట్టులో అన్‌క్యాప్డ్ పేసర్..!**



దేశం తరఫున ఆడాలనుకున్న ఇంగ్లాండ్ యువ పేసర్ సామ్ కుక్ కల ఫలించింది. పసికూన జింబాబ్వేతో జరుగబోయే ఏకైక టెస్టుకు ఈ కుడి చేతివాటం బౌలర్ ఎంపికయ్యాడు. అతడితో పాటు మరో కుర్రాడు జోర్డాన్ కాక్స్ సైతం స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. కౌంటీల్లో ఐదేసి వికెట్లతో విజృంభించిన స్పీడ్‌స్టర్ జోష్ టంగ్‌ను కూడా సెలక్టర్లు 13మందితో కూడిన బృందానికి ఎంపిక చేశారు. శుక్రవారం ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు టెస్టు స్క్వాడ్‌ను ప్రకటించింది. 25 ఏళ్ల తర్వాత జింబాబ్వే జట్టు ఇంగ్లాండ్ గడ్డపై ఆడుతున్న తొలి టెస్టు ఇది. అందుకే.. ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. కౌంటీల్లో నిలకడగా రాణిస్తున్న సామ్ కుక్ జింబాబ్వే టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయనున్నాడు. బుల్లెట్ బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించే ఈ పేసర్.. కౌంటీల్లో ఇప్పటివరకూ 318 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా ఏతో ఇంగ్లాండ్ లయన్స్ డౌన్ అండర్ జట్టు ఆడిన మ్యాచుల్లో కుక్ 13 వికెట్లతో చెలరేగాడు.

వికెట్ కీపర్, బ్యాటర్ అయిన జోర్డాన్ కాక్స్ విషయానికొస్తే.. అతడు 2024 నవంబర్‌లోనే అంతర్జాతీయంగా అరంగేట్రం చేయాల్సింది. కానీ, కుడిచేతి బొటనవేలికి గాయం కావడంతో అతడి డెబ్యూట్ వాయిదా పడింది. విశ్రాంతి అనంతరం పూర్తిగా కోలుకున్న కాక్స్ ఈమధ్యే ఫిట్‌నెస్ సాధించాడు.

**ఇంగ్లాండ్ స్క్వాడ్ :** జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), జోర్డాన్ కాక్స్(వికెట్ కీపర్), సామ్ కుక్, గస్ అట్కిన్సన్, షోయబ్ బషీర్, మాథ్యూ పాట్స్, జోష్ టంగ్.

**కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో**

రెండేళ్ల క్రితం యాషెస్ సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆడిన జోష్ టంగ్.. ఆ తర్వాత గాయాలపాలయ్యాడు. దాంతో, ఆస్ట్రేలియాలో లార్డ్స్‌లో ఆడిన టెస్టు అతడికి ఆఖరిది అయింది. అయితే.. కోలుకున్న అనంతరం బంతితో బెంబేలెత్తించాడీ పేసర్. ఈమధ్యే కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో 14 వికెట్లతో అదరహో అనిపించాడు. జూన్‌లో టీమిండియా పర్యటనను దృష్టిలో ఉంచుకున్న సెలెక్టర్లు టంగ్‌ను జింబాబ్వే టెస్టుకు ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

ఇంగ్లాండ్ గడ్డపై దాదాపు 23 సొంతగడ్డపై జింబాబ్వే పని పట్టేందుకు బెన్ స్టోక్స్ కాచుకొని ఉంది. ఎందుకంటే.. బెన్ డకెట్, క్రాలే, హ్యారీ బ్రూక్, జో రూట్, జేమీ స్మిత్‌లు ఉండడంతో ఆ జట్టు బ్యాటింగ్ లైనప్ పటిష్ఠంగా కనిపిస్తోంది. మే 21న నాటింగ్‌హామ్‌లోని ట్రెంట్ బ్రిడ్జ్ మైదానంలో మ్యాచ్ నిర్వహించనున్నారు. చివరిసారిగా 2003లో ఇంగ్లాండ్ గడ్డపై టెస్టు ఆడిన జింబాబ్వే.. 25 ఏళ్ల తర్వాత మళ్లీ ఇక్కడ కాలు మోపనుంది.


## 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్




కొన్ని రోజులుగా కమెడియన్ ప్రవీణ్ రెస్టారెంట్‌ను ప్రారంభించనున్నారనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయంపై క్లారిటీ వచ్చేసింది. ఆయన ఏ బిజినెస్ ప్రారంభించడం లేదు. అది సినిమా పేరు మాత్రమే. ఈ విషయాన్ని తెలుపుతూ 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. కమెడియన్ ప్రవీణ్, వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. శుక్రవారం ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రం ఎస్‌జే మూవీస్ పతాకంపై రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ.. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రానుందన్నారు. ప్రవీణ్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందన్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందన్నారు.

# రీల్


## బలవంతంగా సినిమాను వీడాల్సి వస్తుందేమో – అజిత్




కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ తన రిటైర్మెంట్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడైనా బలవంతంగా సినిమాను వీడాల్సి రావచ్చని అన్నారు. తాజాగా పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న ఆయన ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనదన్నారు. 'నేను నటన నుంచి ఎప్పుడు వైదొలగుతానో ఎవరికీ తెలియదు. బలవంతంగానైనా సినిమాను వీడాల్సి రావొచ్చు. నేను ఏ విషయాన్ని తేలికగా తీసుకోకూడదనుకుంటున్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో తెలియదు కదా!. నన్ను వారంతా ఆదరిస్తున్నప్పుడే వైదొలుగుతానేమో. జీవితం చాలా విలువైనది. నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అలాగే నా స్నేహితులు, బంధువుల్లో చాలామంది జీవితంతో పోరాటాలు చేస్తున్నవారు ఉన్నారు. వారంతా క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటూ జీవిస్తున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ అర్థమవుతుంది. నేను నా లైఫ్‌లోని ప్రతి క్షణాన్ని ఆస్వాదించాలనుకుంటున్నా. జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నాను. సమయాన్ని వృథా చేయను'' అని చెప్పారు. అనుకోకుండా ఇండస్ట్రీకి వచ్చినట్లు అజిత్ ఇటీవల తెలిపారు. ''మనం ఒకటి అనుకుంటే విధి మనల్ని మరొకటి చేస్తుంది. నేను స్టార్‌గా ఎదగాలని ఇండస్ట్రీకి రాలేదు. నా అప్పులు తీర్చడానికి నటుడిని అయ్యాను. నా మొదటి సినిమా చూస్తే అందులో నా నటన భయంకరంగా ఉంటుంది. తమిళంలో కూడా నా సినిమాలకు మరొకరితో డబ్బింగ్ చెప్పించేవారు. నేను మాట్లాడే యాస బాగా లేదని ఎంతోమంది విమర్శించారు. ఇప్పటికీ కొందరు మిమిక్రీ చేసేటప్పుడు తొలినాళ్లలో నా మాటతీరును చేస్తారు. కానీ, నేను ఆ విమర్శలకు కుంగిపోలేదు. సవాలుగా తీసుకున్నాను. నిజాయతీగా పని చేశాను'' అని అన్నారు.

## 'హృదయం లోపల' సాంగ్ రిలీజ్

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న చిత్రాల్లో విజయ్ దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్డమ్ కూడా ఒకటి. ఈ సినిమాను దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తుండగా పూర్తి రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ మూవీ రానుంది. ఇక ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలు క్రియేట్ చేశాయి. అయితే, తాజాగా ఈ మూవీ నుంచి 'హృదయం లోపల' అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఆద్యంతం మెలోడి కంపోజిషన్‌తో అనిరుధ్ తనదైన బీట్స్ అందించి ఆసక్తికరంగా మలిచాడు. ఇక ఈ పాటను ఆయనతో పాటు అనుమిత నాదేశన్ ఆలపించారు. ఈ పాటలో విజయ్‌తో పాటు అందాల భామ భాగ్యశ్రీ బొర్సె కూడా సాలిడ్‌గా కనిపించింది. ఈ సినిమాను వేసవి కానుకగా మే 30న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.




## 'స్పిరిట్'పై ప్రొడ్యూసర్ అప్డేట్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్', ఫౌజీ చిత్రాలు ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నాయి. ఈ రెండు సినిమాలతో ప్రభాస్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తాడా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాల తర్వాత ప్రభాస్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ డైరెక్షన్‌లో 'స్పిరిట్' అనే సినిమాలో నటించనున్నాడు. అయితే, ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందనే విషయంపై నిర్మాత భూషణ్ కుమార్ స్పష్టత ఇచ్చారు. ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ముచ్చట వెల్లడైంది.

మరో 23 నెలల్లో స్పిరిట్ చిత్ర షూటింగ్ ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

## నాలుగు రోజులు వర్షాలు

**పగలు మండుతున్న ఎండలు.. సాయంత్రం వర్షాలు**

**తెలంగాణలో భిన్నమైన వాతావరణం**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో రానున్న నాలుగు రోజులు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయన్నారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, జనగాం, సూర్యాపేట, ములుగు, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో మరో రెండు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. శనివారం నుంచి మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. పగటిపూట ఎండలు, సాయంత్రం, రాత్రి వేళల్లో వర్షాలకు కురుస్తాయన్నారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని చెప్పారు. నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. ఈ ఏడాది వేసవిలో వాతావరణం గతంలో కంటే భిన్నంగా ఉంది. ఎండలు, వానలు ఒకేసారి సంభవిస్తున్నాయి. దీంతో తెలంగాణ రాష్ట్రంలో విభిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. పగటిపూట భగ్గుమంటున్న ఎండలు, సాయంత్రం నుంచి వానలతో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.

## బతుకమ్మ కుంట పనుల్లో వేగాన్ని పెంచండి



అధికారులను వివరణ కోరిన హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బతుకమ్మ కుంట అభివృద్ధి పనుల్లో వేగాన్ని పెంచాలని హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆదేశించారు. కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బతుకమ్మకుంటను సందర్శించనున్నారని, అప్పటి వరకూ చెరువు రూపాన్ని తీసుకురావాలన్నారు. బతుకమ్మకుంట అభివృద్ధి పనులను శుక్రవారం హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రూ.7 కోట్లతో ఈ చెరువును అభివృద్ధి చేస్తున్న విషయం తెల్సిందే. మోకాలు లోతు మట్టిని తీయగానే చెరువు ఆనవాళ్లు కనిపించిన బతుకమ్మ కుంటను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అభివృద్ధి చేస్తోందని కమిషనర్ చెప్పారు. వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి చెరువు పూర్తవ్వాలన్నారు. బతుకమ్మ ఆటలు ఇక్కడే ఆడేలా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులను చేపట్టిన కాంట్రాక్టర్లకు ఎలాంటి ఇబ్బంది, ఆటంకాలు కలగకుండా హైడ్రా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టిన నాటి నుంచి స్థానికులు ఎంతో సంబర పడుతున్నారని, వారి సహకారంతో పనుల్లో వేగాన్ని పెంచాలని సూచించారు. చెరువు ఇన్‌లెట్లు, ఔట్ లెట్లు ద్వరా వర్షపు నీరు చేరేలా, పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఆసుపత్రి నిర్మాణంలో ఇన్ని ఉల్లంఘనలా..?**

ఒక భవనం నిర్మాణంలో ఇన్ని ఉల్లంఘనలా?, ఆసుపత్రి అంటే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సింది పోయి, ఎక్కడికక్కడ నిబంధనలను ఉల్లంఘిస్తే ఎలా అంటూ హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌టిసి క్రాస్ రోడ్స్‌లోని డాక్టర్ శంకర్స్ ఆసుపత్రి నిర్మాణంలో నిబంధనల ఉల్లఘనలు జరిగాయని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారులను ఆక్రమించి, 4 అంతస్తుల భవన నిర్మాణానికి అనుమతులు తీసుకుని, సెల్లార్‌తో పాటు 6 అంతస్తులను ఎలా నిర్మిస్తారని ఆసుపత్రి భవన యజమాని డాక్టర్ శంకర్‌ను హైడ్రా కమిషనర్ ప్రశ్నించారు. అనుమతులన్నిటినీ పరిశీలించి, చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక వైపు 10 అడుగుల దారి, మరోవైపు 15 అడుగుల దారి ఉన్న చోట ఇన్ని అంతస్తులు ఎలా నిర్మిస్తారని, అందుకు అనుమతులు చూపించాలని భవన యజమానిని కోరారు. నివాస ప్రాంతాల మధ్య ఇరుకు రహదారుల్లో దీనిని నిర్మించారన్నారు. భవిష్యత్తులో ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా ఆస్పత్రికి ఎలా లైసెన్స్ మంజూరు చేశారని అధికారులను ఆయన నిలదీశారు. దీనిపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని జిహెచ్‌ఎంసి సికింద్రాబాద్ జోనల్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌ను కోరారు. ఈ తనిఖీలో హైడ్రా ఫైర్ విభాగం అదనపు డైరెక్టర్ పాపయ్య, డిఎఫ్ఓ యజ్ఞ నారాయణతో పాటు పలువురు హైడ్రా అధికారులు కమిషనర్ వెంట ఉన్నారు.

## ఢిల్లీలో భారీ వర్షం: నలుగురి మృతి

**200కి పైగా విమానాలు ఆలస్యం**

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం కారణంగా ఒక ఇల్లు కూలిపోయి మహిళ, ఆమె ముగ్గురు పిల్లలు మరణించారు. 200కి పైగా విమానాలు ఆలస్యమయ్యాయి. మింటో బ్రిడ్జి, ఐటీఓ సహా అనేక రద్దీ రోడ్లు నీటితో నిండిపోయాయి. దీనివలన భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉదయం 5 గంటల సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షం వచ్చింది. దీంతో కేవలం మూడు గంటల్లో 77 మిమీ వర్షపాతం నమోదయింది. చెట్లు కూలిపోవడంతో పాటు ప్రజలు నీటితో నిండిన రోడ్లలో చిక్కుకున్న దృశ్యాలు... సగం మునిగిపోయిన వాహనాలు మింటో రోడ్డు గుండా వెళుతున్నట్లు చూపించే వీడియోలు సోషల్ మీడియాలో కనిపించాయి. ఆర్‌కే పురం, మింటో రోడ్, కాన్పూర్‌లోని మేజర్ సోమనాథ్ మార్గ్ వర్షానికి ప్రభావితమయ్యాయి. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. బలమైన ఈదురు గాలుల కారణంగా చెట్టు ఇంటిపై కూలి ముగ్గురు పిల్లలు, మహిళ మరణించారు. 'నజాఫ్‌గఢ్‌లోని ఖర్కారి నహర్ గ్రామంలో ఉదయం 5.25 గంటలకు ఇల్లు కూలిపోయినట్లు మాకు ఫోన్ వచ్చింది. మేము అనేక బందాలను మోహరించాం. శిథిలాల నుంచి నలుగురిని రక్షించాం' అని ఢిల్లీ అగ్నిమాపక అధికారి ఒకరు తెలిపారు. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారు మరణించినట్లు ప్రకటించారు. మతులను జ్యోతి(26), ఆమె పిల్లలు ఆర్యన్(7), రిషబ్(5), ప్రియాంష్ (7 నెలలు)గా గుర్తించారు. ఆమె భర్త అజయ్(30)కి ఛాతీ, మణికట్టుపై స్వల్ప గాయాలయ్యాయి. ఉరుములు, ఈదురుగాలులు సహాయ కార్యకలాపాలకు అంతరాయం కలిగించడంతో ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మూడు విమానాలను దారి మళ్లించారు. 200కు పైగా విమానాలు ఆలస్యంగా నడిచాయి.

## 500 ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఏ రోజుకు ఆ రోజు లబ్ధిదారుల ఎంపిక జాబితాకు ఇన్‌ఛార్జ్ మంత్రుల ఆమోదం తీసుకోవాలని సూచించారు. అనర్హులని తేలితే ఇంటి నిర్మాణ పనులను రద్దు చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావుతో కలిసి 'భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల'పైన జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో మంత్రి పొంగులేటి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లిస్ట్1, లిస్ట్2,లిస్ట్3లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.

**5 నుంచి 20వ తేదీవరకు 28 మండలాల్లో రెవెన్యూ సదస్సు..**

ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించలేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని ఆయన కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించామని, ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని వివరించారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేని వారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని మంత్రి సూచించారు.

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ నెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని, ఇందుకు 24 జిల్లాల్లో ఏర్పాటు చేసిన 190 పరీక్షా కేంద్రాలలో తాగు నీటితో పాటు ఒఆర్‌ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్‌లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, సిసిఎల్‌ఎ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి, విపి.గౌతమ్ ,అదనపు డిజి(లాండ్, ఆర్డర్) మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

## దయనీయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. అనంతరం దానిని కుదిస్తూ 3.5 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మరో ప్రకటన చేశారు. ప్రస్తుతం ఇదే విషయమై అధికారులను ప్రశ్నిస్తే 2.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు చెప్పడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. మే 1నాటికి జిల్లా వ్యాప్తంగా 1లక్ష 25వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. ఇందులో 116.82 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేసినట్లు చెప్తున్నారు. ఇందులో సన్న ధాన్యం 32వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయగా మిగతా ధాన్యం అంతా దొడ్డు ధాన్యమే. అధికారులు ధాన్యం కొనుగోలులో పొంతన లేని ప్రకటనలు చేయడం మొదట అంచన వేసిన విధంగా ధాన్యం కొనుగోలు చేయకపోవడానికి ప్రధాన కారణం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో తీవ్ర జాప్యం చేయడమేనని స్పష్టమవుతుంది. దీనికి తోడు సిఎంఆర్ పెండింగ్‌లో ఉన్న మిల్లర్లకు ధాన్యం కేటాయించేందుకు నిరాకరించడంతో ఈ పరిస్థితితులు ఏర్పడ్డాయని అధికారులు చెప్పకనే చెబుతున్నారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు మార్చి చివరి వారంలో ఏర్పాటు చేసేవారు. కానీ ఈ సీజన్‌లో ఏప్రిల్ 8వ తేదీ వరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. అధికారులు వరుస సమావేశాలతోనే కాలాన్ని వెల్లదీయడంతో రైతులు నూర్పిడి చేసిన తమ పంటను మిల్లర్లకు 40శాతం మేరకు అమ్ముకున్నారు. కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా అధికారులు ప్రారంభించిన నిర్వహకులు ధాన్యంలో తేమ శాఖ ఎక్కువగా ఉందని, తాలు, పెల్ల ఉందంటూ కాంటాలు వేయకుండా రైతులను వారాల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులను పడిగాపులు ఉంచారు. ఇది ఇలా ఉంటే కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో కూడా అధికారులు తీవ్ర జాప్యం జరుగుతుంది. అధికారులు ధాన్యం తరలింపుకు 350నుండి 400 లారీలను లీజుకు తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించిన ఒక్కొక్క కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు నాలుగు నుండి ఐదు రోజుల వరకు లారీలు పంపించని పరిస్థితి. దీంతో ఆయా కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయింది. ఇది ఇలా ఉంటే కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు మిల్లర్లు తమ వద్ద హమాలీలు తక్కువగా ఉన్నారంటూ రోజుల తరబడి ధాన్యాన్ని దింపుకోకుండా కాలయాపన చేస్తున్నారు. అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం ప్రభుత్వం లీజుకు తీసుకున్న లారీల సంఖ్య ఎక్కువగా ఉందని చెప్పిన సదరు ట్రాన్స్‌ఫోర్ట్ కాంట్రాక్టర్, అధికారులు కుమ్మకై కేవలం 150 నుండి 200 లారీలను మాత్రమే ధాన్యం ఎగుమతులకు వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మోటార్ వెహికిల్ అధికారులు ఆయా లారీ అసోసియేషన్‌ల వద్ద, చౌరస్తాల వద్ద నిలిచి ఉన్నా లారీలను బలవంతంగా ధాన్యం ఎగుమతుల కోసం కొనుగోలు కేంద్రాలకు పంపించడమే దీనికి నిదర్శనం. ఎగుమతుల్లో జరుగుతున్న జాప్యంతో రైతులు తమ ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు తమ స్వంతంగా వాహనాలను కిరాయికి మాట్లాడుతూ మిల్లులకు తరలిస్తున్న పరిస్థితి. దీనికి సంబంధించన రవాణ చార్జీలు ప్రభుత్వమే ఇవ్వాల్సి ఉన్నా రైతులకు ఇవ్వకుండా ట్రాన్స్‌ఫోర్టు లీజుదారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులు పక్కకు వేసుకొని పంచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ధాన్యం ఎగుమతులు ఇలా ఉంటే గొనేసంచుల కొరత కూడా తీవ్రంగా ఉంది. కొనుగోలు చేసిన ధాన్యానికి 80లక్షల గన్నిబ్యాగులు అవసరం ఉన్నాయని అధికారులు ముందే అంచన వేసిన ఇప్పటి వరకు సగం బ్యాగులు కూడా కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అందించలేదు. దీంతో కాంటాలు వేయడంలో కూడా తీవ్ర ఆలస్యం అవుతుంది.

**అధికారుల తీరుపై మండిపడుతున్న అన్నదాతలు**

ధాన్యం కొనుగోళ్లు, దిగుమతులలో అధికారులు అలసత్వం ప్రదర్శించడంతో అధికారులపై రైతులు మండిపడుతున్నారు. జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గాల పరిధిలో ఏదో ఒక చోట రైతులు అధికారుల తీరును నిరసిస్తూ రోడ్లెక్కి ఆందోళనకు దిగుతున్నారు. దీనికి తోడు తమ ధాన్యాపు రాసులకు నిప్పుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సంబంధిత అధికారులు అక్కడికి చేరుకొని రైతులను బుజ్జగించి ఆందోళన విరమింప చేస్తున్నారే తప్పా కొనుగోళ్లు, ఎగుమతులు, దిగుమతుల్లో జరుగుతున్న జాప్యాన్ని మాత్రం పెదవి విప్పడం లేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోళ్లు చేయాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

**కొనుగోళ్ళను వేగవంతం చేస్తాం :**

**పౌర సరఫరాల శాఖ మేనేజర్ డిఎస్‌ఎస్ ప్రసాద్**

ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేస్తామని, కొనుగోలు చేసిన ధాన్యంను ఎగుమతి, దిగుమతులు సజావుగా జరిగేలా చూస్తామని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ డిఎస్‌ఎస్ ప్రసాద్‌చెప్పారు. కొనుగోళ్ళలో, ఎగుమతుల్లో జరుగుతున్న జాప్యంపై ప్రజాపక్షం వివరణ కోరగా కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని, ధాన్యం మిల్లుల కేటాయింపుల్లో ఆలస్యం జరగడంతో ఈ సమస్య ఏర్పడిందని చెప్పారు. గోనె సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంటాలు వేసిన ధాన్యాన్ని రైతులు ఇతర వాహనాల్లో మిల్లులకు తరలించిన సదరు లీజుదారుడు ట్రాన్స్ ఫోర్ట్‌కు సంబంధించిన డబ్బులు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. ఈ విషయం గతంలో తమ దృష్టికి వచ్చిందని, ఈ సీజన్‌లో ఏ రైతు కూడా తమ దృష్టికి తీసుకరాలేదని స్పష్టం చేశారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com